గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 81, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1 గురువారం - 18 - ఏప్రిల్ - 2024
PUBLISHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## "ఇంట్లోకి దూరి చంపేస్తాం".. పీఎం మోడీ వ్యాఖ్యలపై స్పందించిన అమెరికా..



ఢిల్లీ: పాకిస్తాన్ గడ్డపై నుంచే భారత వ్యతిరేక తీవ్రవాదం వ్యాప్తి చెందుతుందనే ఆరోపణలపై స్పందించేందుకు అమెరికా నిరాకరించింది. ఇరు దేశాలు కూడా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాని బుధవారం పేర్కొంది. అమెరికా అత్యున్నత అధికారి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ.. రెండు దేశాలు కూడా ఉద్రిక్తతలను పెరగకుండా చూసుకోవాలని సూచించారు. ఇటీవల ఏప్రిల్ 5న బ్రిటిష్ వార్త పత్రిక ది గార్డియన్ ఒక కథనంలో.. పాకిస్తాన్ వ్యాప్తంగా జరుగున్న టార్గెటెడ్

## రెండ్రోజుల పాటు కేరళలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చరిష్మాను తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఉపయోగించుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం సిద్ధమైంది. ఇందులో భాగంగా పొరుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన చోట ప్రచారానికి వెళ్లాలని ఆ పార్టీ హైకమాండ్ ఆదేశించింది. ఈ మేరకు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల

## హోరా హోరీ పోరు



ఏపీలో అధికారం దక్కేదెవరికి..?
హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల సమరం
గెలుపు పైన ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం
ఏపీ ఫలితంపై సర్వేలు తేల్చిందేంటి

# ఎన్నికల సంఘం కొరడా ఝుళిపిస్తోంది

- లోక్ సభ ఎన్నికల్లో ఇదే మొదటి కేసుగా
- కేసీఆర్ కు ఎన్నికల సంఘం నోటీసులు ఎందుకు ఇచ్చింది?
- నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు
- ఎన్నికల కోడ్ అమలులో ఉండగా విరుద్ధ చర్యలు తీసుకుంటే కచ్చితంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని ఎన్నికల సంఘం స్పష్టం




వివరాలు 2లో..

హైదరాబాద్: ఎన్నికల సంఘం కొరఢా ఝుళిపిస్తోంది. నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేస్తోంది. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత నిరంజన్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో కేసీఆర్ పై కేసు నమోదు చేశారు. దీనిపై సంజాయిషీ ఇవ్వాలని సూచించింది. గురువారం ఉదయం 11 గంటల లోపు వివరణ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. గడువులోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది. ఎన్నికల సంఘం ఆదేశాలతో కేసీఆర్ వివరణ ఇచ్చుకోవాలి. ఆయన ఇచ్చే వివరణపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ వారి మనోభావాలు దెబ్బతిన్నాయని చెబుతున్నారు.

## ఖాళీ బిందెలతో ధర్నాలు... ట్యాంకర్ల కోసం ఎదురు చూపులు

రాష్ట్రం గొంతెండిపోతోందని, నీళ్ల కోసం ప్రజలు రోడ్డెక్కుతున్నారని విమర్శ

కేసీఆర్ హయాంలో ఇలాంటి దృశ్యాలు ఎప్పుడూ... ఎక్కడా కనిపించలేదన్న హరీశ్

కాంగ్రెస్ పాలనలో నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని వ్యాఖ్య



హైదరాబాద్: కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు కనిపిస్తున్నాయని... ఖాళీ బిందెలతో ధర్నాలు, ట్యాంకర్ల కోసం ఎదురు చూపులు చూస్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రం గొంతెండిపోతోందని, నీళ్ల కోసం ప్రజలు రోడ్డెక్కుతున్నారన్నారు.

## వైసీపీ వచ్చాక 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ 160 ఘటనలు జరిగాయి

ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

2019లో వైసీపీ వచ్చాక ఆలయాలపై దాడులు జరిగాయన్న చంద్రబాబు

అధికారంలోకి వస్తే ఒంటిమిట్ట మాదిరి రామతీర్థంను అభివృద్ధి చేస్తామని వెల్లడి




అమరావతి: శ్రీరామనవమి సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నవమి అనగానే తనకు కడప జిల్లాలోని ఒంటిమిట్ట రామాలయంలో చేసిన అభివృద్ధి గుర్తుకు వచ్చిందని తెలిపారు. దాంతోపాటే, మూడేళ్ల కిందట

## జనసేన పార్టీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించి ప్రమాణం చేయించిన పవన్ కల్యాణ్




వివరాలు 2లో..


- ఏపీలో నేటి నుంచి నామినేషన్ల పర్వం
- మంగళగిరిలో పార్టీ కార్యాలయానికి వచ్చిన జనసేన అభ్యర్థులు
- బీ-ఫారాలు అందించి శుభాకాంక్షలు తెలిపిన పవన్
- పాలకొండ అభ్యర్థికి తప్ప మిగతా అందరికీ బీ-ఫారాలు



అమరావతి: ఏపీలో నేడు (ఏప్రిల్ 18) ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. రేపటి నుంచి నామినేషన్ల పర్వం షురూ కానుంది. ఈ నేపథ్యంలో, జనసేనాని పవన్ కల్యాణ్ శ్రీరామనవమి నాడు తమ పార్టీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించారు. టీడీపీ, బీజేపీ పార్టీలతో పొత్తు కారణంగా జనసేన పార్టీ ఈసారి 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ స్థానాల్లో మాత్రమే పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థికి మినహా మిగతా 20 అసెంబ్లీ అభ్యర్థులు, రెండు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థులకు పవన్ కల్యాణ్ బీ-ఫారాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాలకొండ అభ్యర్థి నిమ్మక జయకృష్ణ రావడం ఆలస్యం కావడంతో ఆయనకు తర్వాత బీ-ఫారం అందజేయనున్నారు.

**జనసేన అభ్యర్థులకు బీ ఫారం ఇచ్చి ప్రమాణం చేయించిన పవన్ కళ్యాణ్**

3 కాలాల ప్రకృతి ఆశీస్సులతో



## అమేథి నుంచి పోటీ చేసే అంశంపై రాహుల్ గాంధీ ఏమన్నారంటే...!

అమేథి నుంచి పోటీ చేస్తున్నారా? అని ప్రశ్నించిన మీడియా
పార్టీ సీఈసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని రాహుల్ గాంధీ స్పష్టీకరణ
సీఈసీ, పార్టీ అధ్యక్షుడి ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరిస్తానని వ్యాఖ్య



## అయోధ్యలో అత్యద్భుతం.. బాలరాముడికి సూర్య తిలకం..

అయోధ్య: అయోధ్యలోని రామమందిరంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న తొలి శ్రీరామ నవమి వేడుకలు ఇవే. అందుకే ఈ వేడుకలను అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా

## ఎవరు బలహీనం ? ఎవరు బలవంతులు ?





హైదరాబాద్ : తెలంగాణ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్న తీరు ప్రజలను గందరగోళ పరుస్తున్నది. బీజేపీ, బీఆర్ఎస్ మిలాఖత్ అని బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మిలాఖత్ బీజేపీ ప్రతి రోజూ ఆరోపణలు చేస్తున్నాయి. అయితే దేశం అంతా ఉప్పు, నిప్పులా వ్యవహరిస్తున్నా తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా బీజేపీకి సహకరిస్తుందని బీఆర్ఎస్ విమర్శలు చేస్తున్నది. గతంలో తెలంగాణలో జరిగిన **మిగతా 2లో..**

## వామ్మో.. వాయ్యో..

మాడుపగిలే ఎండలు ముందున్నాయంట..

ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్..



హైదరాబాద్/అమరావతి: వడగాడ్పులతో తెలుగు రాష్ట్రాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 నుంచి 6 డిగ్రీలు పెరిగాయి. ఏప్రిల్ నెలలోనే ఎండ తీవ్రత ఇలా ఉంటే.. మే, జూన్ నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని

## రొయ్యకు మీసం .. బాబుకు మోసం

- విజయవాడలో జగన్ మీద రాయి దాడితో ప్రచారంలో మాటల వేడి
- ఇదే వేదిక మీద నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద జగన్ ఘాటు విమర్శలు
- ఆంధ్రాలో శాసనసభ, లోక్ సభ ఎన్నికలు ఉన్నందున భారీ హడావిడి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ హీటెక్కుతున్నది. విజయవాడలో జగన్ మీద రాయి దాడితో ప్రచారంలో మాటల వేడి పెరిగింది. ఇప్పుడే ఇలా ఉంటే నామినేషన్ల పర్వం మొదలయ్యాక ప్రచార సరళి ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ పెరుగుతున్నది. ఎన్నికల నియమావళి దాటకుండా ప్రచారం నిర్వహించాలని పలువురు నేతలకు ఎన్నికల కమీషన్ నోటీసులు జారీచేసినా కూడా నేతల మాటల్లో వేడి తగ్గడం లేదు. బస్సు యాత్రలో భాగంగా భీమవరంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విపక్ష నేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద చేసిన వ్యాఖ్యలు **మిగతా 2లో..**

## అమేథి నుంచి పోటీ చేసే అంశంపై
# రాహుల్ గాంధీ ఏమన్నారంటే...!

ఢిల్లీ: అమేథి నుంచి పోటీ చేసే అంశంపై ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. 2004 నుంచి 2019 వరకు ఆయన అమేథి నుంచి పోటీ చేసి మూడుసార్లు గెలిచారు. కానీ 2019లో మాత్రం బీజేపీకి చెందిన స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. 2019లో ఆయన అమేథితో పాటు కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేశారు. అమేథి నుంచి ఓడిపోయిన రాహుల్ గాంధీ... వయనాడ్‌లో గెలిచారు. ఆయన ఇప్పటికే వయనాడ్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ఆయనను మీడియా ప్రశ్నించింది. అమేథి నుంచి రాహుల్ గాంధీ పోటీ పడుతున్నారా? అని ప్రశ్నించింది. 'వెరీ గుడ్... మంచి ప్రశ్న, ఇది బీజేపీ వేసిన ప్రశ్న. మా పార్టీకి చెందిన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆదేశాలకు అనుగుణంగా నేను వ్యవహరిస్తాను. ఆ నిర్ణయాలు సీఈసీలో తీసుకుంటారు' అని రాహుల్ గాంధీ తెలిపారు. రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ... పదిహేను ఇరవై రోజుల క్రితం వరకు బీజేపీ 180 సీట్లు గెలుస్తుందని తాను భావించానని... కానీ ఇప్పుడు చూస్తుంటే 150 రావొచ్చునని మాత్రమే భావిస్తున్నానన్నారు. తమకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి నివేదికలు వస్తున్నాయన్నారు. ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద దోపిడీ పథకమని విమర్శించారు.

## "ఇంట్లోకి దూరి చంపేస్తాం".. పీఎం మోడీ వ్యాఖ్యలపై స్పందించిన అమెరికా..

మొదటి పేజి తరువాయి

హత్యల్లో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. అయితే, గార్డియన్ కథనాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ.. ఉగ్రవాదుల్ని హతమార్చేందుకు సరిహద్దులను కూడా దాటేందుకు భారత్ వెనకడాడని వ్యాఖ్యానించారు. "ఇంట్లోకి దూరి ఉగ్రవాదుల్ని చంపేస్తాం" అని అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రశ్నించగా.. "అమెరికా ఈ సమస్య మధ్యకు రావాలనుకోవడం లేదు. అయతే, భారత్– పాకిస్తాన్ పరిస్థితి తీవ్రత పెంచకుండా చర్చల ద్వారా పరిష్కారాలు కనుగొనాలని ప్రోత్సహిస్తాం" అని యూఎస్ స్టేట్ డిపార్ట్మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ చెప్పారు. ఇటీవల గార్డియన్ కథనం వెలువడిన తర్వాత రిషికేష్‌లో ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ.. "ఈ రోజు, దేశంతలో బలమైన ప్రభుత్వం ఉంది. బలమైన మోడీ ప్రభుత్వంలో ఉగ్రవాదులను వారి ఇళ్లలోకి చొరబడి చంపుతాం" అని వ్యాఖ్యానించారు. దేశ శాంతికి విఘాగం కలిగించే ఉగ్రవాదుల్ని ప్రభుత్వం విడిచిపెట్టదని, వారు పాకిస్తాన్ తిరిగి వెళ్లినా వేటాడటం ఖామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ స్పందిస్తూ.. భారత్ రెచ్చగొట్టే వ్యాఖ్యల్ని చేస్తుందని ఆరోపించింది. ఇలాంటివి దీర్ఘకాలిక సంబంధాలకు విఘాతమని పేర్కొంది. పాకిస్తాన్ శాంతి కోసం ఎల్లప్పుడూ తన నిబద్ధతను ప్రదర్శిస్తుందని పేర్కొంది.

## ఖాళీ బిందెలతో ధర్నాలు... ట్యాంకర్ల కోసం ఎదురు చూపులు

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ హయాంలో ఇలాంటి దృశ్యాలు ఎప్పుడూ... ఎక్కడా కనిపించలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తండాల్లో కూడా మిషన్ భగీరథ జలధార వచ్చేదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు కూడా సాగునీరు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రజలకు కనీసం మంచినీళ్లయినా ఇవ్వాలని కోరుతున్నానన్నారు.

# రెండ్రోజుల పాటు కేరళలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన..

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి చరిష్మాను తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఉపయోగించు కునేందుకు కాంగ్రెస్ అధిష్టానం సిద్ధమైంది. ఇందులో భాగంగా పొరుగు రాష్ట్రాల్లో ఎంపిక చేసిన చోట ప్రచారానికి వెళ్లాలని ఆ పార్టీ హైకమాండ్ ఆదేశించింది. ఈ మేరకు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర పీసీసీ పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డికి పొరుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఇమేజ్ పెరిగిపోయింది. గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల టైంలోనూ తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. ఇటీవల వైజాగ్‌లో ఏపీసీసీ నిర్వహించిన బహిరంగ సభకు రేవంత్‌రెడ్డి హాజరుకావడంతో విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు కేరళకు బయలుదేరనున్నారు. అక్కడి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దుతుగా ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ నుంచి కేరళకు ఆయన బయల్దేరనున్నారు. రేపు రాత్రి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారని కాంగ్రెస్ పార్టీ పేర్కొనింది. ఈ నెల 19వ తేదీన మహబూబ్ నగర్, మహబూబాద్ ?లో జరిగే బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు.

## వైసీపీ వచ్చాక 'హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు' అనదగ్గ 160 ఘటనలు జరిగాయి


మొదటి పేజి తరువాయి

విజయనగరం రామతీర్థం ఆలయంలో శ్రీరాముని విగ్రహం తలను తొలగించిన దారుణ ఘటన కూడా గుర్తుకు వచ్చిందని చంద్రబాబు వివరించారు. "2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక దేవాలయాలపై దాడులు పెరిగాయి, రథాలు తగలబడ్డాయి, అర్చకులపై దాడులు జరిగాయి. కలియుగ వైకుంఠ దైవం తిరుమల ఏడుకొండల వాడి పుణ్యక్షేత్రం సహా అనేక హిందూ దేవాలయాల పవిత్రత దెబ్బతీసే అనేక చర్యలు జరిగాయి. కానీ ఏ ఒక్క ఘటనలోనూ నిందితులు అరెస్ట్ కాలేదు. భక్తుల మనోభావాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ప్రయత్నం కూడా చేయలేదు. హిందూ భక్తుల మనోభావాలపై గొడ్డలి పోట్లు అనదగ్గ సుమారు 160 ఘటనలు జరిగినా, ప్రభుత్వం అది సమస్య కాదన్నట్టుగా అలక్ష్యం చేయడం భక్తులను మరింత బాధించింది. ఈ క్రమంలోనే రామతీర్థం ఆలయంలో రాముల వారి విగ్రహం తలను విగ్రహం నుంచి తొలగించి అక్కడే ఉన్న కోనేరులో పడేసి వెళ్లిపోయారు. ఈ శ్రీరామనవమి రోజు చెబుతున్నా... టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒంటిమిట్ట మాదిరిగా రామతీర్థం దేవాలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో దేవాలయాల రక్షణకు, పవిత్రతను కాపాడేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తాం. ప్రజావాక్కును శిరసావహించే రామరాజ్యాన్ని ప్రజలకు అందిస్తాం" అని చంద్రబాబు వివరించారు.

## వామ్మో.. వాయ్యో..

మొదటి పేజి తరువాయి

వాతావరణ నిపునులు అంచనా వేస్తున్నారు. కాగా.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ముతుండటంతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోవైపు వేడిగాలుల తీవ్రత కూడా పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారులు సైతం వాహనాలు రాకపోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఈ తరుణంలో వాతావరణశాఖ ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం.. తెలంగాణలో రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. ఇప్పటికే 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుఅవుతుండగా.. ఈ మూడు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం బుధవారం ప్రకటించింది. బుధ, గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు.. వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఈ జిల్లాలకు వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొంది.



### ఏపీలో..

కాగా.. ఏపీలో కూడా ఎండలు మండుతున్నాయి. వడగాలులతో జనం అల్లాడుతున్నారు. దీంతో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. ఇవాళ 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 175 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు పేర్కొంది.

### మోస్తరు వర్షాలు..

ఇదిలాఉంటే.. ద్రోణి ప్రభావంతో కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి.. మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ ఎత్తులో కొనసాగుతోందని, దీని ప్రభావంతో బుధ, గురు, శుక్రవారాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# అయోధ్యలో అత్యద్భుతం.. బాలరాముడికి సూర్య తిలకం..



అయోధ్య: అయోధ్యలోని రామమందిరంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అయోధ్య రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న తొలి శ్రీరామ నవమి వేడుకలు ఇవే. అందుకే ఈ వేడుకలను అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా అయోధ్య రామమందిరం గర్భగుడిలోని రామ్ లల్లా విగ్రహం నుదుటిన సూర్య కిరణాలు ప్రసరించాయి. రామమందిరం మూడో అంతస్తు నుంచి సూర్య కిరణాలు రామ్‌లల్లా విగ్రహం నుదుటి తిలకం మాదిరిగా పడేలా ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి దాదాపు మూడున్నర నిమిషాల పాటు రామ్‌లల్లా విగ్రహం నుదుటిన సూర్యకిరణాలు తిలకం మాదిరిగా ప్రసరించాయి. ఇందుకు సంబంధించిన కార్యక్రమాన్ని దూరదర్శన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ దృశ్యాన్ని చూసిన భక్త జనసంద్రం జై శ్రీరామ్ అంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. శ్రీరాముని జన్మదినమైన శ్రీరామ నవమి రోజున ప్రతి ఏడాది.. అయోధ్యలోని రామ్‌లల్లా విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు ప్రసరించేలా ఆలయ నిర్మాణ సమయంలోనే డిజైన్ చేసిన సంగతి తెలిసిందే. సాధారణంగా, మత విశ్వాసాల ప్రకారం రాముడు చైత్ర మాసంలోని శుక్ల పక్షం తొమ్మిదవ తేదీన జన్మించాడు. అందువల్ల హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి సంవత్సరం ఈ రోజున రామ నవమి పండుగను జరుపుకుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రామ నవమి. రామనవమి రోజున దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతాయి. అయితే ఈ ఏడాది రామ నవమి పండుగ భక్తులకు చాలా ప్రత్యేకం కానుంది. ఎందుకంటే దాదాపు 500 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. శ్రీరాముడు తన జన్మస్థలంలో నిర్మించిన గొప్ప ఆలయంలో కొలువుదీరిన తర్వాత వస్తున్న తొలి రామ నవమి ఇదే. అందుకే ఈసారి రామనవమి రోజున అయోధ్య రామ మందిరంలో శ్రీరాముని దర్శనం ప్రత్యేకమనే చెప్పాలి. శ్రీరామ నవమి రోజున మధ్యాహ్నం 12 గంటలకు సూర్య కిరణాలు గర్భగుడిలోని రామ్‌లల్లా విగ్రహం నుదిటిపై ప్రసరించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు.

## జనసేన పార్టీ అభ్యర్థులకు బీ-ఫారాలు అందించి ప్రమాణం చేయించిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

3 కాలాల ప్రకృతి ఆశీస్సులతో, తరగని ప్రకృతి వనరులతో, సుదీర్ఘ సాగర తీరంతో సకల సంపదలకు నెలవైనది ఆంధ్రప్రదేశ్. అప్పుల ఆర్థిక విధానాలు, తప్పుడు పరిపాలన వల్ల మనకు తిప్పలు తప్పడం లేదు. 5 ఏళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. మనమంతా కలిసికట్టుగా నడుం బిగించి, అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ ను పునర్ నిర్మించుకోవలసి ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు, కనుక వారికి జవాబుదారీగా ఉంటూ, పారదర్శక పాలన అందించాల్సిన కర్తవ్యం రాజకీయ వ్యవస్థది. తెలుగువారి జీవన రేఖ పోలవరం నిర్మాణం పూర్తి, నదుల అనుసందానం, సామాజిక న్యాయం, యువతకు విద్యా, ఉద్యోగావకాశాలు, మహిళలకు సముచిత స్థానం, జనం మెచ్చే రాజధాని, ప్రజలకు నచ్చే ప్రభుత్వమే పాలనకు గీటురాయి కావాలి. మన లక్ష్యమైన ప్రతీ చేతికి పని, ప్రతీ చేనుకు నీరు అందించడం ద్వారా, వలసలు, పస్తులు లేని వికసిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు భూమిక సిద్ధం చెయ్యడమే మన అందరి ఉమ్మడి భాధ్యత. ఇందుకోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం – జనసేన – బీజేపి లతో కూడిన ఎన్‌డిఏ కూటమి గెలుపే కర్తవ్యంగా కృషిచేస్తానని, మన పార్టీ నియమనిబంధనలకు కట్టుబడుతూ, కూటమి అభ్యర్థిగా, పైన తెలిపిన ప్రతీ మాటలు కట్టుబడి ఉంటానని భారత రాజ్యాంగం సాక్షిగా ప్రతిజ్ఞ జేస్తున్నాము... జై జనసేన జైహింద్.

## ఎన్నికల సంఘం కొరఢా ఝుళిపిస్తోంది

మొదటి పేజి తరువాయి




మరో కేసులో బీజేపీ ఎంపీ హేమామాలిని విషయంలో కించపరిచే వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత రణ్ దీప్ సూర్జేవాలాపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేందుకు రెడీ అయింది. ఏప్రిల్ 16న సాయంత్రం 6 గంటల నుంచి 48 గంటల పాటు ప్రచారం చేయకుండా నిషేధం విధించింది. లోక్ సభ ఎన్నికల్లో ఇదే మొదటి కేసుగా గుర్తింపు పొందడం గమనార్హం. హేమామాలినిపై ఆరోపణలు చేసిన సూర్జేవాలాకు ఎన్నికల సంఘం నోటీసులు కూడా అందజేసింది. అతడు ఇచ్చే వివరణపై ఈసీ చర్యలు తీసుకోనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం సూర్జేవాలాపై 48 గంటల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించకుండా నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కాలంలో బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటర్వ్యూలు, మీడియా సమావేశాలు నిర్వహించకూడదని తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ సలహాదారులు కూడా ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించింది. ప్రభుత్వ సలహాదారులు ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడితే శిక్షార్హులే. ఎలాంటి సభలు, సమావేశాల్లో పాల్గొన కూడదు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా విరుద్ధ చర్యలు తీసుకుంటే కచ్చితంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనకాడమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.




# హెూరా హెూరీ పోరు

అమరావతి: ఏపీలో అధికారం దక్కేదెవరికి. ప్రస్తుత ఎన్నికల సమయంలో ఇదే అంశం బిగ్ డిబేట్ గా మారుతోంది. హెూరా హెూరీగా సాగుతున్న ఎన్నికల సమరంలో గెలుపు పైన ప్రధాన పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పలు సర్వే సంస్థలు ఇప్పటికే తమ అంచనాలను వెల్లడించాయి. కొన్ని జాతీయ మీడియా ఛానల్స్ ఏపీలో ఎన్డీఏ కూమటి మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుస్తుందని అంచనా వేస్తున్నాయి. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సర్వే నివేదికలు వైసీపీకి అనుకూలంగా వస్తున్నాయి.

హెూరా హెూరీ పోరు

ఏపీలో ఈ సారి గెలుపు అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. అధికారం నిలబెట్టకోవాలని జగన్ పట్టుదలగా ఉన్నారు. ఎలాగైనా అధికారం దక్కించుకొనే లక్ష్యంతో బీజేపీ, జనసేనతో చంద్రబాబు జత కట్టారు. ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ సమయంలో పలు సర్వే సంస్థలు ఏపీలో వైసీపీకి అధికారం ఖాయమని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇందులో పేరున్న సంస్థలతో పాటుగా కొత్త సర్వే సంస్థలు తమ అంచనాలను వెల్లడిస్తున్నాయి. కొన్ని జాతీయ మీడియా సంస్థలు ఎంపీ ఎన్నికల పైన సర్వేలు చేస్తున్నాయి. అందులో భాగంగా ఎక్స్ న్యూస్, ఇండియా టూడే వంటి సంస్థలు ఏపీలో ఎన్డీఏ కూటమి మెజార్టీ సీట్లు సాధిస్తాయని అంచనాగా వెల్లడించాయి.


సర్వే అంచనాలు

ఇక, ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పైన మాత్రం మెజార్టీ సంస్థలు వైసీపీకి అనుకూలంగా అంచనాలు వెల్లడించాయి. జీన్యూస్–మాట్రిజ్ గ్రూప్ 133 అసెంబ్లీ సీట్లు వైఎస్సార్‌సీపీకి వస్తాయని పేర్కొంది. భారత్ పొలిటికల్ సర్వే కూడా 150–156 సీట్లతో శాసనసభ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయపతాక ఎగురవేస్తుందని తేల్చింది. డెక్కన్ 24/7 సంస్థ అంచనా ప్రకారం 135–140 సీట్లు వైఎస్సార్‌సీపీకి వస్తాయి.న్యూస్ ఎరినా ఇండియా 127 సీట్లు వైఎస్సార్‌సీపీకి వస్తాయని చెబితే,చాణక్య సంస్థ వైఎస్సార్‌సీపీకి 102–107 సీట్లు కనిష్ఠంగా వస్తాయని పేర్కొంది. జన్ మత్ పోల్స్ అనే సంస్థ 120–123 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఆత్మ సాక్షి సంస్థ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 97–118 సీట్లు రావచ్చని ప్రకటించింది. నాగన్న సర్వే ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కనీసం 103 వరకు రావచ్చని, ఆ పైన మరో ఇరవైఐదు సీట్లకు అవకాశం ఉందని తెలిపింది.

ఎవరి ధీమా వారిదే

అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో సర్వే ఫలితాలు వైసీపీకి అనుకూలంగా వస్తున్నా టీడీపీ నేతలు మౌనంగా ఉంటున్నారు. సర్వేలు ఎలా ఉన్నా విజయం తమదేనని టీడీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు వస్తున్న సర్వే ఫలితాలతో వైసీపీలో మరింత జోష్ పెరుగుతోంది. టీడీపీకి అనుకూలంగా నివేదికలు రాకపోవటం పైనా అంతర్గతంగా చర్చ సాగుతోంది. టీడీపీకి అనుకూలంగా పని చేస్తున్న రాజకీయ వ్యూహకర్తలు ప్రస్తుతం పూర్తిగా ప్రచారం పైనే ఫోకస్ చేసారు. అటు జగన్..చంద్రబాబు ఇద్దరూ గెలుపు పైన ధీమాగా ఉన్నారు. దీంతో..సర్వల అంచనాలు...పబ్లిక్ మూడ్ ఇప్పుడు ప్రధాన పార్టీల అధినేతలకు కొత్త టెన్షన్ కు కారణమవుతోంది.


# "నా ఫోన్ కూడా ట్యాప్ అయ్యింది"...



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం రాజకీయ ప్రకంపణలు సృష్టిస్తోంది! ఇదే క్రమంలో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆరెస్స్ ల మధ్య మాటల యుద్ధాలు నెలకొంటున్నాయి! గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులతో పాటు సినిమా సెలబ్రెటీల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే విషయం వైరల్ గా మారింది. ఈ సమయంలో అనూహ్యంగా తమిళిసై తెరపైకి వచ్చారు.. ఈ సందర్భంగా తన ఫోన్ కూడా ట్యాప్ అయ్యిందని అన్నారు! అవును... తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ అంశం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారానికి సంబంధించిన కీలక విషయాలు బయటకు వస్తుండటంతో.. బాధితులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకు వస్తున్న పరిస్థితి! ఈ క్రమంలోనే తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. ఇందులో భాగంగా... తెలంగాణలో తాను గవర్నర్ గా పనిచేసే సమయంలో బీఆరెస్స్ ప్రభుత్వం హయాంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ కు గురైనట్లు ఆరోపించారు! ఇదే సమయంలో... దీనికి సంబంధించి తన దగ్గర బలమైన ఆధారాలున్నాయని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై తాను 2022లోనే స్పందించినట్లు చెప్పిన తమిళిసై... అప్పుడు తాను రాజకీయాలు చేస్తున్నట్లు ప్రభుత్వం తన ఆరోపణలను తోసిపుచ్చిందని అన్నారు! ఇలా.. గతంలో తాను చెప్పిందే ఇప్పుడు నిజమవుతుందని.. తమిళిసై ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు! దీంతో ఈమె వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. కాగా... తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఇటీవల తిరిగి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే! ఇటీవల ఆమె తెలంగాణ గవర్నర్ పదవితో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేసి.. భారతీయ జనతా పార్టీలో చేరారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకొన్నారు. గతంలోనూ ఆమె తమిళనాడు రాష్ట్ర అధ్యక్షురాలిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆమె సౌత్ చెన్నై నుంచి బీజేపీ తరుపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సమయంలో తన ఫోన్ కూడా ట్యాప్ అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి!!

## ఎవరు బలహీనం ? ఎవరు బలవంతులు ?


మొదటి పేజి తరువాయి




ఉప ఎన్నికలలో దుబ్బాకలో రఘునందన్ రావు గెలుపుకు, హుజూరాబాద్ లో ఈటెల గెలుపుకు, గత లోక్ సభ ఎన్నికలలో కరీంనగర్, నిజామాబాద్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలహీన అభ్యర్థులను నిలబెట్టి, ఓట్లు బదలాయించి బీజేపీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడిందన్నది బీఆర్ఎస్ నేతల వాదన. ప్రస్తుత లోక్ సభ ఎన్నికలలో బలహీన అభ్యర్థులను ఎంపిక చేసి, ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించకుండా కాంగ్రెస్ బీజేపీకి సహకరిస్తుందని బీఆర్ఎస్ వాదన. ఇప్పటి వరకు హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ స్థానాలకు కాంగ్రెస్ ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించలేదు. ముఖ్యంగా కరీంనగర్ లో ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించకపోవడం బండి సంజయ్ గెలుపు కోసమేనని బీఆర్ఎస్ వాదిస్తున్నది. అదే సమయంలో చేవెళ్లలో రంజిత్ రెడ్డి, సికింద్రాబాద్ లో దానం నాగేందర్, మల్కాజ్ గిరిలో సునీతా మహేందర్ రెడ్డిలను నిలబెట్టడం వ్యూహంలో భాగమేనని ఆరోపిస్తున్నారు. నిజ్షామాబాద్ లో ధర్మపురి అరవింద్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నిలిపిందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే అదే సమయంలో జహీరాబాద్ లో గాలి అనిల్ కుమార్ ను నిలబెట్టడం వెనక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఒప్పందంలో భాగమే అని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. అక్కడ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ గెలుపు కోసమే బీఆర్ఎస్ బలహీన అభ్యర్థిని నిలిపిందని అంటున్నారు. నాగర్ కర్నూలులో బీజేపీ సిట్టింగ్ ఎంపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్, పెద్దపల్లి నుండి గోమాస శ్రీనివాస్ ను నిలబెట్టడం కాంగ్రెస్, బీజేపీ ఒప్పందంలో భాగంగా బలహీన అభ్యర్థులను నిలబెట్టిందన్నది ఆరోపణ. ఎవరు బలహీనం ? ఎవరు బలవంతులు ? ఎవరు గెలుస్తారు ? ఎవరు ఓడతారు ? అన్నది లోక్ సభ ఎన్నికల ఫలితాలు వస్తేనే కానీ అర్ధం కాదు.

# రొయ్యకు మీసం .. బాబుకు మోసం

మొదటి పేజి తరువాయి



హాట్ టాపిక్ గా మారాయి. "రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతోనే వచ్చాయని, బాబు వస్తే జాబు రాదని, ఉన్న జాబులు ఊడిపోతాయని, 2014 ఎన్నికలలో చంద్రబాబు సెల్ఫ్ డబ్బా కొట్టుకున్నాడని, జగన్ కు అనుభవం లేదని, తనకు అపార అనుభవం ఉందని" ప్రచారం చేసుకున్నాడని జగన్ విమర్శించాడు. మరి చంద్రబాబు అధికారంలోకి వచ్చాక బుల్లెట్ ట్రైన్ వచ్చిందా ? సింగపూర్ కట్టి ఒలింపిక్స్ నిర్వహిస్తాం అన్నాడు జరిగిందా ? ఎయిర్ పోర్ట్ వచ్చిందా ? రైతు రుణమాఫీ చేశాడా ? ఆడపిల్లలకు మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు ఇచ్చాడా ? రంగుల మేనిఫెస్టోతో పేదలను మోసం చేశాడని జగన్ విమర్శించాడు. ఇక ఇదే వేదిక మీద నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద జగన్ ఘాటు విమర్శలు చేశాడు. ఒక దత్తపుత్రుడు నాలుగేళ్లకు ఒకసారి కార్లను మార్చినట్లు భార్యలను మారుస్తాడని, పెళ్లికి ముందు ప్రమాణాలు చేసి, పిల్లలు పుట్టాక వారిని వదిలేస్తాడని, భార్యలను మార్చినట్లే ఇప్పుడు నియోజకవర్గాలను కూడా మారుస్తున్నాడని విమర్శించాడు. ఎన్నికల తేది దగ్గర పడుతున్న కొద్దీ ఈ విమర్శలు మరింత పదునెక్కేలా కనిపిస్తున్నది. తెలంగాణలో లోక్ సభకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నందున క్షేత్రస్థాయిలో పెద్దగా హడావిడి లేదు. ఆంధ్రాలో శాసనసభ, లోక్ సభ ఎన్నికలు ఉన్నందున భారీ హడావిడి కనిపిస్తున్నది.

## ప్రజా సమస్యలపై మంత్రి జూపల్లి దృష్టి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు, ఒకపక్క పార్లమెంటు ఎన్నికలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యలు గాలికి వదిలి పెడుతున్నారని విమర్శలను తిప్పి కొట్టడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిరోజు తనకున్న కొంత సమయంలో నియోజక వర్గంలోని పెద్దకొత్తపల్లి కోడేరు, పాన్ గల్, వీపనగండ్ల మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు కొల్లాపూర్ లోని మంత్రి జూపల్లి క్యాంప్ కార్యాలయంలో మంత్రికి తమ సమస్యలను గోడును వివరించడానికి తరలివస్తున్నారు, ఈ నేపథ్యంలో ప్రజా ప్రభుత్వంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు చేదోడు వాదడుగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఎవరు వచ్చిన ఈ సమస్య చెప్పుకున్న పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సూచనల మేరకు ఈ రాష్ట్రంలోని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అంకితం చేయడం జరిగిందని అందుకే ప్రజా ప్రభుత్వంగా ముఖ్యమంత్రి స్వయంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న సంగతి కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, ముఖ్యంగా ప్రజా సమస్యల పట్ల మంత్రి జూపల్లి కృష్ణారావు ఓపికతో శ్రద్ధతో ప్రతి ఒక్కరి సమస్యను అడిగి తెలుసుకోవడం విశేషం



## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (**గౌతమ్ న్యూస్** ): నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లా లోని వివిధ గ్రామాలలో పట్టణ కేంద్రాలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలను భక్తులు అత్యంత భక్తి శక్తుల మధ్య ఘనంగా వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఎక్కడ చూసినా శ్రీ రామ మందిరాలు శ్రీరామ జపంతో శ్రీరామ నామంతో మారుమోగాయి, శ్రీరామ నవమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ లాగా జరుపుకున్నారు, వనపర్తి జిల్లాలోని గోపాల్పేట మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు మేఘ రెడ్డి ఆయన సతీమణి శ్రీరాముని కళ్యాణం ఉత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పితృహక్కు పాలకుడు ప్రజా హక్కు పాలకుడు శ్రీరాముడు రాజులు చరిత్ర వ్యవస్థలో ఉన్న కాలంలో సత్యం ధర్మం న్యాయం ప్రజల మాటకు విలువనిస్తూ ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయునిగా శ్రీరాముడికి ఎంతో పేరు ఉందని అన్నారు, శ్రీరాముని ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని జవాబుదారీతనంగా సీతారాముల అనుగ్రహంతో ఈ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అందిస్తోంది అని అన్నారు, ఈ రాష్ట్ర ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్యే శ్రీరాముని ఈ సందర్భంగా వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ధ్యారపోగు వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు సత్య శివారెడ్డి, గోపాల్పేట టౌన్ అధ్యక్షులు శివన్న, జడ్పిటిసి భార్గవి, మాజీ ఎంపీటీసీ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,



## ఘనంగా సీత రాముల లోక కళ్యాణం





ఏటూరునాగారం(**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: లోక కళ్యాణార్ధం పల్లె పల్లెన సీతారామ పెళ్లి వేడుకలు చూడముచ్చటగా శ్రీరామ నవమి ఘడియలు రామన్నగూడెం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిపారు.వేద మంత్రాల తో పచ్చటి పందిళ్ళతో మంగళ వాయిద్యాల నడుమ అమృత ఘడియాల్లో సీత రాముల కళ్యానం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం అంత శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది.శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున చేరుకొని కల్యాణ వేడుకలను కన్నుల పండుగగా తిలకించారు.ఆలయ కమిటీ వారు చేసిన ఏర్పాట్లు కళ్యాణ వేదిక అలంకరణ చూడముచ్చటగా ఉందని భక్తులు కొనియాడారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు,బెల్లం పానకం స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సాయంత్రం సీతారాముల స్వామి ఊరేగింపు శోభ యాత్ర జరిపారు.ఈ కల్యాణ వేడుకలో పురోహితులు పుల్లయ్య చార్యులు,ఆరెంద సాయి, ఆలయ కమిటీ చైర్మన్ కారం పోశాలు, కమిటీ సభ్యులు బొల్లే ఆదినారాయణ, దొడ్డ కృష్ణ, కోటయ్య, శంకర్, బుచ్చయ్య, నరసింహులు, కోడి కృష్ణ, గోపి, శ్రీనివాస్, గ్రామ పెద్దలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై కృష్ణ ప్రసాద్.



ఏటూరునాగారం (**గౌతమ్ న్యూస్** ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తలంబ్రాలు మేళ తాళాలతో తీసుకొచ్చారు. వేదమంత్రాల మధ్య మహంకాల్య ధారణ కార్యక్రమాన్ని 12 గంటల ఐదు నిమిషాలకు వేద పండితులు ముక్కామల వెంకట్ నారాయణ శర్మ మణికంఠ శర్మ నాగేశ్వరరావు శర్మలు కళ్యాణ్ జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదంతో నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. స్థానిక ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ దంపతులు వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటపాటలకు చిన్నారులు అలరించారు. ఆంజనేయ స్వాములు రామాలయం కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# సుర్రు మంటున్న ఎండలతో తల్లడిల్లుతున్న ట్రాఫిక్ పోలీసులు!!

## భగభగమంటున్న ఎండలు -ట్రాఫిక్ పోలీసుల గగ్గోలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (**గౌతమ్ న్యూస్** ): సూర్య ప్రతాపం తాండవిస్తున్న తరుణంలో ఉదయం 10 గంటలనుంచి భగభగ మండుతున్న ఎండలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరికి తట్టుకోలేక ఇండ్లలో మగ్గుతున్నారు, కానీ తప్పని పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఉద్యోగ ధర్మాన్ని కాపాడేందుకు రోడ్లపై ప్రజలు లేకపోయినా కొన్ని కొన్ని పట్టణ ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు తమ విధులు బాధ్యతలను మండుటెండల్లో నిర్వర్తిస్తూ అనారోగ్యాలకు గురవుతున్నారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ పోలీస్ విధులు నిర్వహించాల్సిన తప్పని పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీసులు రోడ్లపైన నిలువ నీడ లేకుండా తాగడానికి ఒక్కడు నీరు కూడా అందుబాటులో లేకపోవడం ఎండకు విధులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు, ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేకంగా అలవెన్స్ లు ఇస్తున్నప్పటికీ ముఖ్యంగా ట్రాఫిక్ డ్యూటీలు నిర్వహిస్తున్న పోలీసులకు ప్రత్యేకంగా షెల్టర్లు ఎండకు వర్షానికి ఇబ్బంది పడకుండా పట్టణాలలోని ప్రధాన రహదారుల దగ్గర ట్రాఫిక్ పోలీసులకు షెల్టర్లు



లేకపోవడం వల్ల తప్పని పరిస్థితుల్లో రోడ్డుపైన ట్రాఫిక్ పోలీసులు ప్రమాదాల పారిన పడుతూ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు, అతివేగంగా వస్తున్నా వాహనాల వల్ల నడిరోడ్డుపై ట్రాఫిక్ బాధ్యతలు చేపట్టిన పోలీసులు గాలిలో పానాల పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అందుకే తక్షణమే ఈ ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని వచ్చే వర్షాకాలం కూడా ట్రాఫిక్ పోలీసులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా పట్టణాలలోని ప్రధాన రహదారుల ట్రాఫిక్ ప్రదేశాలలో ప్రత్యేక షెడ్లు ట్రాఫిక్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు, అంతేకాక గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 జిల్లాలు ఏకంగా 33 జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఇప్పటివరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి, గద్వాల, నారాయణపేట, నాగర్ కర్నూల్, జిల్లాలలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను నిర్మించకపోవడం ట్రాఫిక్ పోలీసులకు ప్రత్యేకంగా వాహనాలను కేటాయించలేదని విమర్శలు వస్తున్నాయి, జిల్లాల ఏర్పాటు సంగతి పూర్తయినా కూడా ఇప్పటివరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లతోపాటు, మహిళా పోలీస్ స్టేషన్లు కూడా కొత్తగా ఏర్పడ జిల్లాలలో నేటికీ రూపుదిద్దుకోకపోవడం వల్ల ఒక పక్క మహిళా పోలీసులు మరోపక్క ట్రాఫిక్ పోలీసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుస్తుంది, గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం ఎండాకాలంలో ఎండలు అడ్డు అదుపు లేకుండా ఏకంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఏప్రిల్ నెలలో రికార్డ్ స్థాయిలో నమోదు కావడం ప్రజలు ఈ వేడికి తట్టుకోలేక శ్వాస పీల్చుకోలేని పరిస్థితి నెలకొన్నది కొంత గొప్ప ఆర్థికంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు వ్యాపారస్తులు ఎయిర్ కూలర్లు, ఏసీలు కొనుగోలు చేసుకుని ఎండ నుంచి ఉపశనం పొందుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లోని మారుమూల ప్రాంతాల్లో దీవిస్తున్న అక్కడ ఉన్న పేద ప్రజలు గిరిజన తండాలోని గిరిజనులు ఒక్క చెట్టు కూడా పూర్తిగా ఆకులతో ఎండిపోవడం వల్ల గాలి అంటే తెలవని పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్నది, రాత్రి వేళలో ఉక్కు పోతకు భరించలేక గ్రామాలలో ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో దొంగల బీభత్సం అంతా ఇంతా కాదు రాత్రి వేళలో బయట నిద్రిస్తున్న తరుణంలో దొంగల బెడద వల్ల ప్రజలు ఇండ్లలోనే ఉక్కుపోతకు గురై తల్లడిల్లుతున్నారని అంటున్నారు, అన్ని సౌపర్యాలు కలిగిన ధనవంతులకు మాత్రమే ఈ ఎండాకాలం ఉపశమనం కలిగిస్తుందని వేద ప్రజలకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు,

# పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (గౌతమ్ న్యూస్ ): శ్రీరామనవమి సందర్భంగా నాగర్ కర్నూల్ ,వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాలలో పట్టణాలలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఎక్కడ చూసినా శ్రీ రామాలయాలతో పాటు మిగతా ఆలయాలలో సీతారాముల కళ్యాణం ప్రజల చెంత భక్తిశ్రద్ధ మధ్య జరుపుకున్నారు, వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు మేఘ రెడ్డి ఆయన సతీమణి శ్రీరాముని కళ్యాణం ఉత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పితృహక్కు పాలకుడు ప్రజా హక్కు పాలకుడు శ్రీరాముడు రాజులు చరిత్ర వ్యవస్థలో ఉన్న కాలంలో సత్యం ధర్మం న్యాయం ప్రజల మాటకు విలువనిస్తూ ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయునిగా శ్రీరాముడికి ఎంతో పేరు ఉందని అన్నారు, శ్రీరాముని ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని జవాబుదారీతనంగా సీతారాముల అనుగ్రహంతో ఈ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అందిస్తోంది అని అన్నారు, ఈ రాష్ట్ర ప్రజలు శ్రీరామనవమి సందర్భంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఎమ్మెల్యే శ్రీరాముని ఈ సందర్భంగా వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ ధ్యారపోగు వెంకటేష్ కాంగ్రెస్ నాయకులు సత్య శివారెడ్డి, గోపాల్పేట టౌన్ అధ్యక్షులు శివన్న, జడ్పిటిసి భార్గవి, మాజీ



ఎంపీటీసీ బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారు మాట్లాడుతూ

వనపర్తి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు పితృ హక్కు పాలకుడు ప్రజా హక్కు పాలకుడు శ్రీరాముడు రాజులు చారిత్రక వ్యవస్థ ఉన్న కాలంలోనూ సత్యం న్యాయం ధర్మంతో ప్రజల మాటకు విలువనిస్తూ ప్రజాస్వామ్య పాలన చేసిన మహనీయ వ్యక్తి శ్రీరాముడు ఆయన పాలన అప్పటికి ఇప్పటికీ ఆదర్శ ప్రాయమే మనం ఉన్న ఈ ప్రజాస్వామ్య పాలన కాలంలో ప్రజలకు మరింత జవాబుదారీతనంతో పాలన అందించాలి ఇంద్రమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితమైన జవాబుదారి తనంతో ఉంది కావున ఆ సీతారాముల అనుగ్రహంతో వనపర్తి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను పాల్గొన్న నాయకులు గోపాల్ పేట్ ఇంచార్జ్ సత్య శీలా రెడ్డి గారు, గోపాల్పేట్ టౌన్ అధ్యక్షులు శివన్న, జెడ్పిటిసి భార్గవి, మాజీ ఎంపిటిసి బాలయ్య మేస్త్రి, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, పార్థు, వెంకటయ్య, అనుమండ్ల గడ్డ బాలయ్య, శివాలు ,వెంకట్ రెడ్డి, గాజుల కొండమ్మ, గోపాల్ పేట్ మండలం ప్రజలు భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఇట్లు ధ్యారపోగు వెంకటేష్ టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్


# మురుగుతో ప్రజల అవస్థలు

### ప్రజల ప్రాణంతో చెలగాటమాడుతున్న అధికారులు పాలకులు
### ఆందోళనలో స్థానికులు
### పట్టించుకోకపోవడం లేదని ఆవేదన
### నివాసాల మధ్య కుంటలా మురుగు నీరు
### తీవ్రమైన దోమల బెడద



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): టేకులపల్లి మండలంలో ఉన్న గ్రామ పంచాయతీ పరిధిలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజ్ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తు న్నారు. గ్రామంలో నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరా తలు ఇంతేనని గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి రోగాల భారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, మలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిండి దోమల వ్యాప్తికివృద్ధి చెందుతుంది. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతిరోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మండలంలో పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాల్వల్లోని మురుగునీరు ముందుకు కదలడం లేదు. అనేకచోట్ల మురుగునీరు నిల్వ చేరి కుంటలను తలపిస్తోంది. ఏర్పడిన కుంటలు దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. కాల్వల నిర్మాణ సమయంలో అధికారులు నిబంధనలు పాటించలేదు గ్రామ ప్రజలు





గుసగుసలాడుతున్నారు. నేల ఎత్తుపల్లాలను సరిగా అంచనా వేయకుండా అడ్డగోలుగా నిర్మించటం. వలన మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉంటోంది. కొన్నిచోట్ల కాల్వల నిర్మాణమే లేదు. బీసీ, ఎస్సీ కాలనీలు, శివారు ప్రాంతాల్లో కాల్వలు నిర్మించకపోవటంతో మురుగు నీరు అనేకచోట్ల కుంటల్లా నిల్వ ఉంటుంది. డ్రైనేజీల్లోకి నీరు చేరి మరింత దారుణంగా మారింది. మురుగు నీరు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలకు సైతం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు నిధులు లేవని చేతులెత్తేశారు. కనీసం ఫాగింగ్ కూడా చేయకపోవడంతో దోమల బెడద ఎక్కువ అవుతున్నాయి గ్రామస్తులు చెపుతున్నారు.

### రోగాలబారిన ప్రజలు:

మండలంలో అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ వల్ల దోమలు తీవ్రం కావడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. దోమలు కుట్టిన అనేకమందికి టైఫాయిడ్, మలేరియా జ్వరాలు సోకుతున్నాయి. అధికారులు డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించి దోమల బెడదను నివారించాలని ప్రజలు కోరుతున్నారు. పారిశుధ్య పనులు కానరావడం లేదు. కొద్దినెలలుగా కాలువల్లో పేరుకుపోయి పూడిక తీయించకపోవడంతో కంపు కొడుతున్నాయి. కాలువలో మురుగు నీరు నిల్వ ఉండిపోయింది. దీంతో దోమలు, కీటకాలు ఎక్కువ య్యాయని స్థానికులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపును భరించలేకపోతున్నామని గ్రామ ప్రజలు చెప్తున్నారు. దోమల దాడితో ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు అంటున్నారు. కాలువలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. మురుగు ముందుకు పోక ఎక్కడికక్కడే నిలిచి పోవడంతో దోమలకు ఆవాస కేంద్రంగా మారాయి. పంచాయతీ అధికారులు స్పందించి కాలువల్లో పేరుకున్న పూడికను తీయించి మురుగును వెళ్లబెట్టాలని గ్రామ స్థులు కోరుతున్నారు.

## అత్యంత వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

### స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** దేవరాపల్లి, ఏప్రిల్,17.మండలంలోని తారువ గ్రామం స్థానిక రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో (జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి) డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించి, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధనలో పాల్గొని గ్రామస్తులతో సహపంక్తి భోజనం చేశారు. మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ సీతారాములను దర్శించుకున్నారు.

## సీతారాములను దర్శించుకున్న మలసాల భరత్ కుమార్ దంపతులు




అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** శ్రీరామనవమి సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే మలసాల భరత్ కుమార్ సతీమణి నివేదిత దంపతులు జీవీఎంసీ, అనకాపల్లి మండలంలో సీతారాముల దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. దర్శించిన దేవాలయ ప్రాంతాలు :-వేల్పుల వీధి,మళ్ల విధి, పెద్దవీధి, కోట్ని విధి, చిన్న వీధి, చేపల బజార్,నర్సింగరావుపేట, పూడిమడక రోడ్డు రామాలయం వీధి, ప్రకాష్ రావు పేట, చిన్న బోయగూడెం, అంబేద్కర్ నగర్, పెదబోయిగూడెం, అగ్గి మర్రి చెట్టు బేతాళ స్వామి గుడి, అరుంధతి నగర్, తుమ్మపాల, మాటూరు గ్రామాలలో వివిధ శ్రీ సీతారాముల ఆలయాలను సందర్శించారు....

## కసింకోట టీడీపీ,జనసేన కూటమికి ఎదురు దెబ్బ



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కసింకోట, ఏప్రిల్ 17: అనకాపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమక్షంలో ఏ.ఎస్ పేట గ్రామంలో గల వారి నివాసం వద్ద నర్సింగబిల్లి గ్రామ టీడీపీ,జనసేన పార్టీకి చెందిన మొత్తుకూరి రాజు,శివరాత్రి లింగాలు,శివరాత్రి ఈశ్వరరావు,మోతి చంటయ్య,మోతి గుర్రప్ప,మోతి మాణిక్యం,శివరాత్రి నూకరాజు,శివరాత్రి రాజప్పారావు,శివరాత్రి కొండయ్య,మోతి శ్రీను, కళ్యాణి రాజు తదితరులు సుమారు 120 మంది సభ్యులు వైసీపీలో చేరారు, వీరికీ మలసాల భరత్ కుమార్ పార్టీ కండువా వేసి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భారత్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడుతున్నారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి చేయడానికి రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా వైసీపీకి ఓటు వేసి ఎమ్మెల్యేలను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు, నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కసింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్,గ్రామ సర్పంచ్ కోన నాగేశ్వరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు కోన సోము నాయుడు, ఉపసర్పంచ్ సేనాపతి నారాయణరావు,యూత్ ప్రెసిడెంట్ రాజన్న విజయ్ కుమార్, బూతు కమిటీ మెంబర్స్ కట్టుమూరు చంద్రశేఖర్, రాజన్న నాగేశ్వరరావు, గ్రామ పార్టీ నాయకులు శివరాత్రి నూకరాజు,ఊడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి సందర్భంగా ఎర్థండి గ్రామంలో శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవం



మెట్టుపల్లి **(గౌతమ్ న్యూస్ ):** శ్రీరామ నవమి సందర్భంగా ఎర్థండి గ్రామంలో శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవం లో పాల్గొన్నా టీపీసీసీ డేలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు.. ఈ కార్యక్రమం లో కూన గోవర్ధన్, వెంకట గిరి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియ కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి,టీపీసీసీ ఫిషర్మాన్ ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,రెబ్బస్ మల్లేష్, నీరేటి రాజు,ముత్యం రెడ్డి,కొడిమ్యాల దీపక్ రాజ్,కళ్లెడ గంగాధర్,ఇప్పపల్లి గణేష్ ఆలయ కమిటీ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు...



## వైభవంగా కళ్యాణ వేడుకలు..



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం మండలంలోని శ్రీ కోదండ రామాలయం తో పాటు పలు గ్రామాలలోని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం సాగింది. శ్రీ కోదండ రామాలయంలో జరిగిన కళ్యాణ వేడుకల్లో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు సీతారాముల కళ్యాణ వేడుకలను తిలకించడానికి భారీగా తరలివచ్చారు. శ్రీ కోదండ రామాలయం కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. రాములవారి కళ్యాణ వేడుకలకు ప్రత్యేకంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. రంగ రంగ వైభవంగా జరిగిన రాములోరి పెళ్లిని భక్తులు ఆసక్తిగా తిలకించారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పండుగలు దోహదం

### ఐక్యంగా ఉత్సవాలు జరుపుకొని మతసామరస్యాన్ని చాటుదాం.

### శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకుకొని వాటిని భావితరాలను అందించేందుకు ప్రతీఏటా జరుపుకునే పండుగలు, ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ



సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీరామనవమ పర్వదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణం, లక్ష్మి దేవిపల్లి, చుంచుపల్లి మండలాల పరిధిలోని రామాటాకీస్ ఏరియా, రుద్రంపూర్, గౌతంపూర్, రామాంజనేయకాలనీ, ఎంజిరోడ్, పంజాబ్ గడ్డ, రామవరం గాంధీకాలనీ, నాగయ్యగడ్డ, సర్వారం, చుంచుపల్లి తదితర బస్తీలు, గ్రామాల్లో బుధవారం జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా పండుగలన్ని కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కులమతాలు, ఆచార వ్యవహారాలు వేరైనా గమ్యం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామ్య, లౌకిక భారత దేశంలో ఒకరినొకరు గౌరవించుకుంటూ తద్వారా దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టే శక్తులు, సంస్థల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను కూనంనేని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వి.మల్లికార్జున్ రావు, జి.వీరస్వామి, కె.రాములు, కంచర్ల జములయ్య, పెయ్యాల రంగారావు,బరిగెల భూపేష్, పాటి మోహన్, కొయ్యడ వెంకన్న, వాకపల్లి హరినాథ్, ఆర్. దేవదాసు, బదుగు రమేష్, భాస్కర్, గద్దం ప్రసాద్, చింతల ధనరాజ్, చింతల రాకేష్,ఎర్రబల్లి శంకర్ , దాట్ల శ్రావణ్, మర్రి గోపి, అశోక్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ నవమి వేడుకలలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ , కుటుంబ సభ్యులు



అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** శ్రీ రామ నవమి సందర్భంగా అనకాపల్లి పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.పట్టణంలో స్థానిక చిన్న వీధి రామాలయం లో అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థి సీ.ఎం రమేష్ దంపతులు సీతారాముల కల్యాణోత్సవాలకు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ శ్రీరాముని వ్యక్తిత్వం ప్రతీ వ్యక్తికి ఆదర్శనీయం కావాలన్నారు.తెలుగువారి తొలి పండుగ ఉగాది తరువాత వచ్చే విశిష్టమైన పండుగ శ్రీరామ నవమి అని అన్నారు.ప్రధాని మోదీ జనవరి 22 న అయోధ్య లో బాల రాముని ప్రాణప్రతిష్ట చేసిన తరువాత వచ్చిన మ్మెట్ట మ్మెదటి పండుగ కావడంతో భక్తులలో ఉత్సాహం పొంగి పొర్లుతోందని అన్నారు. అయోధ్యకు రాజాయిన దశరథ మహారాజు ,రాణి కౌసల్య దంపతులకు శ్రీరాముడు జన్మించిన శుభ సందర్భమే శ్రీరామ నవమి గా పేర్కొన్నారు.అనంతరం యలమంచిలి తిమ్మరాజుపేట, కశింకోట,ఉపమాక, నర్సీపట్నం, ధర్మసాగరం టౌన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ కుటుంబ సభ్యులు , జనసేనపార్టీ నాయకులు ఉత్తరాంధ్ర ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ , యలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు, గ్రామ సర్పంచ్ శిరగడం భాగ్యలక్ష్మి, శివబాబు నాయుడు, రామాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ భావిరిశెట్టి రవికుమార్ ,హరిపాలెం కూటమి నాయకులు , గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మారిశెట్టి అప్పలనాయుడు మరియు పాలకవర్గం సభ్యులు, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీ సీతారాముల కల్యాణానికి భక్తులు భారీగా తరలివచ్చారు.దీంతో అనకాపల్లి పార్లమెంట్ లో ఉన్న రామాలయాలు అన్నీ భక్త జనసందోహంగా కనిపించాయి

## శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు..




టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం మండలంలోని మొక్కం పాడు తండా శ్రీ అభయా ఆంజనేయ స్వామి గుడి లో పూజరి శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ వేడుకల్లో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు సీతారాముల కల్యాణ వేడుకలను తిలకించడానికి భారీగా తరలివచ్చారు.ఆంజనేయ స్వామి గుడి లో కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. రాములవారి కల్యాణ వేడుకలకు ప్రత్యేకంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. రంగ రంగ వైభవంగా జరిగిన రాములోరి పెళ్లిని భక్తులు ఆసక్తిగా తిలకించారు. తండా ప్రజలు, భక్తులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## శ్రీ సీతా రాములు కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ....

### తూప్రాన్ రాములోరికి ఉదితభక్తి చాటిన దాత మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్....

మెదక్,**(గౌతమ్ న్యూస్ ):** తూప్రాన్ రాములగడ్డ పై వెలసిన శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణం కు ఉడుతా భక్తి ప్రపత్తులతో ఉదారత చాటారు. మామిళ్ళ జ్యోతి కృష్ణ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముత్యాల పందిరి గడప దేవేందర్, పల్లకి చావా దాత కొడిపాక నారాయణ కౌన్సిలర్, అన్న ప్రసాదం ఆర్య వైశ్య సంఘం, తూప్రాన్ రాములవారిదేవాలయం కు 25000. రూపాయల పర్మినెంట్గా సౌండ్ సిస్టం ను చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దాత చైర్మన్ కు అందజేశారు, బాజేవాసు టెంటు దాత. జమాల్పూర్ నర్సోజ్ ఆర్కెస్ట్రా దాత, ఉప్పల వినోద్ కుమార్ 25000 రూపాయలు గుడికి దాత, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలంమధు ముదిరాజ్. నందాల శ్రీనివాస్ వైస్ చైర్మన్. %ూ%.రవీందర్ గుప్తా కౌన్సిలర్, జిన్నా భగవాన్ రెడ్డి కౌన్సిలర్,రాజు కౌన్సిలర్ రావెల్లి, ఆర్ఎంపి పిఎంపి అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అప్సర్, బెస్త నరసింహులు, నాగరాజ్ గౌడ్, ఉమర్, నారాయణ సెట్,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## భద్రాచలం శ్రీరామనవమి మహోత్సవ వేడుకలకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి : శ్రీరామనవమి మహోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎస్ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం పట్ల దేవస్థానం కమిషనర్ హనుమంతరావు ను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను, ఎస్పి రోహిత్ రాజ్ ను అభినందించారు. వేసవి దృష్ట్యా సెక్టార్ లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాంతి భద్రతల పర్యవేక్షణ, చలువ పందిళ్లు, కూలర్లు, మంచినీరు, మజ్జిగతో పాటు అత్యవసర వైద్య సేవలకు అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు, అంబులెన్స్ లు, నిరంతరాయ విద్యుత్, పకడ్బందీ పారిశుధ్య కార్యక్రమాలు, సమాచార కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు, వాహనాల పార్కింగ్ దిగ్విజయంగా ఏర్పాటు చేశారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల నేతృత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారని, ఇది జిల్లా యంత్రాంగం సమిష్టి కృషికి భక్తుల నుండి లభించిన గౌరవమని అన్నారు. స్వామి వారి వేడుకలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారం చేశామని, తద్వారా భద్రాచలం రాలేకపోయిన భక్తులు దేశ, విదేశాల నుండి సీతారాముల కల్యాణ వేడుకలు కనులారా వీక్షించారని సిఎస్ పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నదని, దాదాపు నెల రోజుల ముందు నుండే అన్ని శాఖలను సమన్వయం చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల చక్కటి కార్యాచరణ ప్రణాళికతో విజయవంతం చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో 18వ తేదీన జరుగుతున్న మహా పట్టాభిషేకం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.



## రామవరంలోని 14 నెంబర్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన

### పంజాబ్ గడ్డ 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన రామవరం పట్టణంలోని పంజాబ్ గడ్డ 14 నెంబర్ సాకేతక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య మాజీ కౌన్సిలర్ పాటి మోహన్, బరిగెల భూపేష్, కాడి సత్యనారాయణ మరియు ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరు శ్రీనివాస్, రాములు ,గడ్డం రామచందర్, అంబాల శ్రీనివాస్ , గడ్డం రాజశేఖర్,రవి కిషోర్, శంకరయ్య, కొయ్యడ శ్రీనివాస్, మండలరాజు,నేంద్ర కృష్ణ ,కాటి రాజేష్, మరియు భక్తులు పాల్గొన్నారు

## నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులందరూ ముందుకు సాగాలి!



మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** బుధవారం రోజున మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక ద్వారా తర్వాత మన డోర్నకల్ ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి మన కుమ్మర్ల సమస్యల గురించి చెప్పి వినతిపత్రం అందజేసినాము మన సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల వెంకన్న మహబూబాద్ జిల్లా న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు అల్వాల శ్రీశైలం మరిపెడ మండల గౌరవ సలహాదారులు ఘనపారపు మల్లయ్య నీలి కుర్తిమరిపెడ మండల అధ్యక్షుడు అలవాల ఉపేందర్ ప్రజాపతి ప్రధాన కార్యదర్శి దుకుంట్ల వెంకన్న కోశాధికారి పాల బిందెల సోమయ్య ఉపాధ్యక్షుడు అలవాల సీతారాములు అబ్బాయి పాలెం మరియు బొమ్మనపల్లి నాగరాజు కార్తికేయ బట్టల షాపు అసోసియేట్ అధ్యక్షుడు బొమ్మనపల్లి రమేష్ ఉపాధ్యక్షుడుకొలిచెల్మా సతీష్ కార్యదర్శులు గుమ్మడిదల లింగమూర్తి మరియు అలవాల శ్రీనివాసరావు అల్వాల యుగేందర్ అలవాల కృష్ణ మండల నాయకులు రాచకొండ రామచంద్రయ్య సార్ మరియు అలవాల చంద్రయ్య,రాంపురం అలువాల సైదులు, రాంపురం అలవాల యాకన్న ,రాంపురం మలికంటి రాజు ,ఆనేపురం అలవాల కృష్ణ, అబ్బాయి పాలెం కుదురుపాక సురేందర్ ,అలవాల యాదగిరి, అబ్బాయి పాలెం ఇంకా మరికొందరు నాయకులు మన కుమ్మరి బాంధవులు ఈ కార్యక్రమానికి హాజరైనారు విజయవంతంగా చేసినారు. మన సంఘం ఇంకా ముందు పోవాలని అందరు సహకరించగలరని మరిపెడ మండల సంఘం కమిటీ సభ్యులు తదితరులు కోరుకుంటున్నారు.

## బయ్యారంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం...

శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన బయ్యారం..





బయ్యారం)(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులతో శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. బయ్యారం రామాలయ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయుకుడైన శ్రీరాముడు, సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది. మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య బుధవారం నవమి తిథి, పునర్వసు నక్షత్రం , మిధున లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలోస్వామివారు మాంగల్య ధారణ చేశారు. రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక



సంఖ్యలో భక్తుల తరలివచ్చారు. భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు. స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల కళ్యాణం కొత్తగా ఏర్పడిన ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే తరపున సంతాపం



మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** మరిపెడ బుధవారం రోజు తొండ గ్రామంలో మన మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు బావ నెమరు గుమ్మల అప్పారావు,పరమపదించినారు ఆయన భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన,డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ వారి వెంట గుడిపూడి గోపాల్ రావు రాంబాబు ప్రజాప్రతినిధులు మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## నేడు భద్రాచలం మహా పట్టాభిషేకానికి విచ్చేయనున్న రాష్ట్ర గవర్నర్

**జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** భద్రాద్రి : నేడు 18వ తేదీ గురువారం జరగనున్న భద్రాచలం సీతారామచంద్ర స్వామి మహా పట్టాభిషేకం కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ విచేయనున్నందున విధులు కేటాయించిన అధికారులు ఉదయం 6 గంటలకే కేటాయించిన విధులకు హాజరుకావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. గవర్నర్ పర్యటనపై బుధవారం ఐటీసీ విశ్రాంతి భవనంలో రెవెన్యూ, డిఆర్ డిఎ, జడ్పి, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ శ్రీరామ వేడుకలకు విధులు కేటాయించిన సెక్టార్ల అధికారులు సకాలంలో సెక్టార్లకు చేరుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారని, మహా పట్టాభిషేకం కార్యక్రమాలకు కూడా స్ఫూర్తితో ఉదయం 6 గంటలకు సెక్టార్లకు చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆమె పేర్కొన్నారు. గవర్నర్ టైం టు టైం షెడ్యూల్ ఫాలో కావాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిఆర్డిఓ విద్యాచందన, జడ్పి సీఈవో ప్రసూన రాణి, డీఆర్వో రవీంద్రనాథ్,డిపిఓ చంద్రమౌళి, ఆర్డిఓలు దామోదర్ రావు, మధు, ఎస్డీసి సుమ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాల్లో ఘనంగా రాములోరి కళ్యాణం మహోత్సవం





అన్నపురెడ్డిపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** లోక కళ్యాణార్థం పల్లె పల్లెన సీతారాముల పెళ్లి వేడుకలు చూడముచ్చటగా అన్నపురెడ్డిపల్లి మండల పరిధి అబ్బుగూడెం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు వేద మంత్రాల తో పచ్చటి పందిళ్ళతో మంగళ వాయిద్యాల నడుమ అమృత ఘడియాల్లో సీత రాముల కళ్యాణం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంత శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున చేరుకొని సీతారాముల కళ్యాణ వేడుకలను కన్నుల





పండుగగా తిలకించారు. ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన కళ్యాణ వేదిక అలంకరణ చూడముచ్చటగా ఉందని భక్తులు కొనియాడారు. స్వామి వారి కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదాలు,బెల్లం పానకం స్వీకరించి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సీతారాముల స్వామి ఊరేగింపు శోభ యాత్ర జరిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు , గ్రామ కమిటీ పెద్దలు ,ప్రజలు, ఆడపడుచులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పరిశీలన





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ నందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ను పరిశీలన చేయుటకు జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ , అడిషనల్ కలెక్టర్ విద్యా చందన , జిల్లా విద్యాశాఖాధికారి వేంకటేశ్వర చారి మరియు సెక్టోరియల్ అధికారులు నాగరాజశేఖర్ , సతీష్ కుమార్ , సైదులు వచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రెసిడెంట్ సుజాత గారు మరియు సభ్యులతో పాఠశాలలో చేపట్టలసిన అభివృద్ధి కార్యక్రమాల మీద చర్చించారు. పాఠశాల లో చేపడుతున్న కార్యక్రమాలను,10 వ తరగతి పరీక్షా ఫలితాలపై, విద్యార్థుల నమోదు గురించి ప్రధానోపాధ్యాయులు బాలాజీ ని అడిగి తెలుసుకున్నారు. తల్లితండ్రుల తో పాఠశాల గురించి మాట్లాడి,పాఠశాల హెచ్ . ఏం మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్.ఎం బాలాజీ ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు ,అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు మరియుగ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నందిగామ పట్టణంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** రామాలయంలో, గాంధీ సెంటర్ - కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సత్కరించి... వేద ఆశీర్వచనాలు అందజేసిన అర్చకులు ...శ్రీరాములవారి కరుణాకటాక్షలతో... ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని... నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు .. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు ...

## శ్రీ రామ నవమి మరియు

## సాయి బాబా జన్మదినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** బుధవారం , శ్రీ రామ నవమి మరియు బాబావారి జన్మదినోత్సవ సందర్భంగ, రామవరం , ప్రశాంతి నగర్ లో నీ శ్రీ పాంచజన్యం లో వేంచేసియున్న శ్రీ శిరిడి సాయి మందిరంలో ఉదయం 5 గం. కాగడ హారతి, 7:30 కు బాబా వారికి పంచామృతములతో అభిషేకం,9 గం. అలంకారం, అర్చన మరియు జండా పూజ. సాయంత్రం 5. 30 ని. సంధ్యా హారతి 6 గం. చందనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదములు స్వీకరించారు.,

## వైభవంగా శ్రీరామ నవమి వేడకలు

13వ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న

కూటమి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** శ్రీరామ నవవి సందర్భంగా చలువ పందిళ్లలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తంగిరా సౌమ్య శ్రీరాముని అనుగ్రహంతో అందరూ విజయం సాధించాలి - తంగిరాల శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల కల్యాణం నందిగామ పట్టణంలో వైభవంగా జరిగింది. ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి తంగిరాల సౌమ్య శ్రీరాముని జన్మదిన వేడుక 'శ్రీరామనవమి'ని బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలో ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలకు ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం చలువ పందిళ్లు నిర్మించారు. తీర్థ, ప్రసాదాల పంపిణీకి క్యూలైన్లు సిద్ధం చేశారు. వేసవిలో దాహార్తి తీర్చేందుకు మంచినీటి వసతి కల్పించారు. నందిగామ గాంధీసెంటర్ లో శ్రీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఆమె పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. చలువ పందిళ్ళు, మార్కెట్ సెంటర్లోని రామాలయం, 15, 18వ వార్డుల్లో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీరాముని అనుగ్రహంతో అందరూ విజయం సాధించాలన ఆమె ఆకాంక్షించారు.

## కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం





నల్లబెల్లి మండల **(గౌతమ్ న్యూస్ ):** శ్రీరామనవమి ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామఆలయం లో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుక జరిగింది స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు గ్రామంలోని గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు చేతుల మీదుగా కళ్యాణం నిర్వహించారు హనుమాన్ టెంపుల్ వద్ద రాములవారిని ఎదుర్కొని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ సన్నిధిలో కళ్యాణం నిర్వహించారు అనంతరం పప్పు బెల్లం ,పానకం ప్రసాదంగా భక్తులకు వితరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారుల యజమానులు పాల్గొన్నారు అనంతరం మహా అన్నదానం చేశారు సుమారు 500 మంది భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన డిఎంహెచ్ఓ

## డిసిహెచ్ఎస్ లపై చర్యలు తీసుకోవాలి : యెర్రా కామేష్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి కాంగ్రెస్ అనుభంద యూనియన్ ఐఎన్.టీయుసి 3194 డైరీని ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ జీవిఎల్ శిరీష, డిసిహెచ్ఎస్ రవిబాబులపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత నెల 16వ తేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఈనెల 15వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని జేవిఎల్ శిరీష, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డిసిహెచ్ఎస్) రవిబాబులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఉద్యోగుల ఎంప్లాయిస్ యూనియన్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐ.ఎన్.టీ.యు.సి జాతీయ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యుడు గొంగళ్ళ సంజీవ్ రెడ్డి ఫోటో ఉన్న 3194 యూనియన్ డైరీని కలెక్టర్ కార్యాలయంలోని డిఎంహెచ్ఓ ఛాంబర్ ఎదుట ఆవిష్కరించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది కాబట్టి కలెక్టర్ వెంటనే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదే విషయమై రాష్ట్ర ఎన్నికల చీఫ్ ఎలక్ట్రోరల్ అధికారికి ఫోటో, పేపర్ క్లిప్పింగ్స్ తో మెయిల్ ద్వారా పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, చెనిగరపు నిరంజన్ కుమార్, సందేల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం అంజనాపురం లో అన్నదానం



గార్ల **(గౌతమ్ న్యూస్ ):** గార్లమండల పరిధి అంజనపురంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణాన్ని భక్తులు కమనీయంగా నిర్వహించారు. బుధవారం అంజనాపురం గ్రామస్తులు, యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ బానోత్ రాంజీ ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆదర్శాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ప్రగతి పదములు పయనించాలన్నారు. యువత దేశభక్తిని అలవర్చుకుని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. సమాజానికి దోహదం చేసే కార్యక్రమాలను యువత కలిసికట్టుగా నిర్వహించాలన్నారు. తదుపరి సీతారాముల వారి తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జి లక్ష్మణ్ నాయక్ జి రవి వి శంకర్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ భీముడు, గుగులోత్ సాయి కుమార్, వాంకుడోత్ అనిల్, పవన్, అరుణ్, సంతోష్, సుదీర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో **(గౌతమ్ న్యూస్ ):** సింగరేణి కాలరీస్ సత్తుపల్లి కిష్టారం ఓసిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై కొత్తగూడెం రీజియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , ఫిట్ సెక్రటరీ బాలాజీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు , మేనేజర్ రామకృష్ణ తో చర్చించారు. సింగరేణి సంస్థ అభివృద్ధి తో పాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అన్నారు. కిష్టారం ఓసి ఉద్యోగులకు సరియైన వసతులు కల్పించాలని , క్వారీలో దుమ్ము ధూళి లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని , నూతన డంపర్లు , డోజర్లు , శవల్స్ , గ్రేడర్లు , డ్రిల్స్ కొనుగోలు చేయాలని ఉద్యోగులకు ప్లేడేలు , పీహెచ్డీలు పెంచి ఉద్యోగుల సంక్షేమం మరియు ఆర్థిక ప్రయోజనాల విషయంలో సహకరించాలని కోరారు. ఐ.ఎన్.టి.యు.సి నూతన కమిటీ సభ్యులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, మేనేజర్ రామకృష్ణ శుభాకాంక్షలు తెలుపుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి తీయడంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర నాయకులు ఆల్బర్ట్, శ్రీనివాస్ పోషప్, బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క , క్రాంతి కుమార్ , నాగ ప్రకాష్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు శుక్రు ,డి. శ్రీనివాస్, కే కోటేశ్వరరావు ,మురళీకృష్ణ, రవిశంకర్, హనుమంతు, బద్రు ,రూపేష్ ,అఫ్రోజ్ ,రమేష్ ,హరిబాబు భ్రమరాంబ , భవాని ,వెంకటేశ్వర్లు ,యాకూబ్ ,నజీర్, నవీన్ కుమార్ ,హేమంత్ ,సుధాకర్ ,రమేష్ బాబు , ఈశ్వర్ ,రెహమాన్ ఫిట్ కమిటీ , మైన్స్ కమిటీ , సేఫ్టీ కమిటీ , ఇతర కమిటీ నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంధంపల్లి కొత్తపేట లో

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం...

శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగిన గంధంపల్లి .కొత్తపేట..





బయ్యారం(గౌతమ్ న్యూస్ ): బయ్యారం మండలంలో గంధంపల్లి కొత్తపేటలో బుధవారం సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగ కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.భక్తులతో శ్రీరామ నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. గంధంపల్లి. కొత్తపేట రామాలయ నిర్వాహణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండ కోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు, సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగాజరిగింది. మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య బుధవారం నవమి తిథి, పునర్వసు నక్షత్రం , మిధున లగ్నంలో జానకీ మాత శిరస్సున శ్రీరామచంద్రమూర్తి జీలకర్ర బెల్లం ఉంచారు. అనంతరం మధ్యాహ్నం 12



గంటల 5 నిమిషాలకు అమ్మవారి మెడలోస్వామివారు మాంగల్య ధారణ చేశారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి ఆశీర్వాదాలు పొందారు.స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు.సీతారాముల కళ్యాణం కొత్తగా ఏర్పడిన ఆలయ ఉత్సవ కమిటీ కమిటీ ఘనంగా నిర్వహించడం జరిగింది.

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలి

ప్రభుత్వం అండగా ఉంటుంది. ఎస్సై కృష్ణ ప్రసాద్.





ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఏటూరు నాగారం మండలం గోగుపల్లి గ్రామానికి చెందిన ఇసం అర్జున్ అనే వ్యక్తి కొన్ని సంవత్సరాల నుండి మావోయిస్టు పార్టీలో చేరి అజ్ఞాతంలో ఉన్నందున ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏటూరునాగారం ఎస్సై కృష్ణ ప్రసాద్ ఈసం అర్జున్ ఇంటికి వెళ్లి జనజీవన స్రవంతిలోకి రావాలని అతని కుటుంబ సభ్యులకు తెలియజేసి అట్టి సమాచారాన్ని మాకు తెలియజేసినచో అతనికి ఎలాంటి ప్రాణహాని జరగకుండా ప్రభుత్వ నుండి వచ్చే అన్ని సహాయ సహకారాలు సమకూర్చగలమని ఇంకా ఎవరైనా మావోయిస్టుల సమాచారం తెలిపినచో వారికి ఎలాంటి ప్రాణ హాని జరగకుండా ప్రభుత్వ సదుపాయాలు కల్పిస్తామని ఎస్సై కృష్ణ ప్రసాద్ తెలిపారు అదేవిధంగా గోగుపల్లి గ్రామానికి వెళ్లి ఈసం అర్జున్ కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది.

# వైభవంగా శ్రీరామనవమి కళ్యాణ వేడుకలు..

టేకులపల్లి ౧(గౌతమ్ న్యూస్ ): సీతారాముల కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం టేకులపల్లి మండలంలో తులస్య తండా బొమ్మనపల్లి గ్రామం శ్రీ అభయా ఆంజనేయ స్వామి గుడిలో. ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు టీ ఎస్ టీ టీ ఎఫ్ రాష్ట్ర సహా అధ్యక్షులు వి .హథి రామ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాలుగోని కళ్యాణ వేడుకల్లో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు సీతారాముల కల్యాణ వేడుకలను తిలకించడానికి భారీగా తరలివచ్చారు.ఆంజనేయ స్వామి గుడి లో కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. రాములవారి కల్యాణ వేడుకలకు ప్రత్యేకంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. రంగ రంగ వైభవంగా జరిగిన రాములోరి పెళ్లిని భక్తులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద రత్నా నాయక్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ వస్య నాయక్ హేమచందర్ నాయక్ బాలు నాయక్, ఉద్యోగులు రమేష్ బాబు, శివ నాయక్, సంతూ చందు, ప్రభాకర్, యువకులు వీరన్న, నరేష్ ,సురేష్ ,వంశీ,బాలు ,రాజు పృథ్వీ, సందీప్, మహిళలు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు ఆయా దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# రామనామంతో మార్మోగిన అన్నపురెడ్డిపల్లి..

## జగత్ రాముని కల్యాణాన్ని చూసి పులకించిన భక్తజనం..



అన్నపురెడ్డిపల్లి(గౌతమ్ న్యూస్ ): అన్నపురెడ్డిపల్లి మండల లో జానకమ్మను మనువాడిన జగదభిరాముడు శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, మహా అలంకరణ, మహా మంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. అంతా రామనామంతో మార్మోగింది. ప్రధాన ఆలయాలు నవమిశోభతో అలరారాయి. ఉదయం నుంచే పెద్దఎత్తున ఆలయాలకు తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.రాములోరి కల్యాణానికి పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు.. కనులారా తిలకించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అన్నపురెడ్డి పల్లి లో శోభయాత్ర సందడి చేయనున్నది. శ్రీరామనవమిని పురస్కరించుకుని అలయకమిటి ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్రను ఘనంగా నిర్వహించా నున్నారు...ఆలయ కేంద్రమైన మందిరం నుంచి శోభాయాత్ర ను పురవీధుల గుండా జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ కొనసాగించానున్నారు... చిన్నారుల పౌరాణిక వేషధారణలను ఆకట్టుకోన్నాయి...



# అడ్డు అదుపు లేని వడ్డీ వ్యాపారం!!


## అక్రమ ఫైనాన్స్ , చిట్ ఫండ్స్ ను అరికట్టాలి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (గౌతమ్ న్యూస్ ): ఎలాంటి అనుమతి లేకుండా కమర్షియల్ బ్యాంకులు వాణిజ్య బ్యాంకుల కు దీటుగా అక్రమ ఫైనాన్స్, చిట్ ఫండ్స్, డైలీ ఫైనాన్స్ లు, రాజ్యమేలుతున్నాయి, ఎక్కడ చూసినా చిట్ ఫండ్స్ ఫైనాన్స్ బోర్డులు ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టారాజంగా అక్రమ వడ్డీలకు వినియోగదారులను ప్రజలను వ్యాపారస్తులను నాటేట ముంచుతున్నారని విమర్శలు వస్తున్నాయి, కొంతమంది పెద్ద పెద్ద వ్యాపారవేత్తలు పారిశ్రామికవేత్తలు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వడ్డీ ప్రధాన నగరాల కేంద్ర కార్యాలయాల పేరు చెప్పుకొని వనపర్తి గద్వాల నాగర్ కర్నూల్ తదితర ప్రాంతాలలో ఫైనాన్స్ కార్యాలయాలకు కోడులు పెట్టి దర్జాగా వ్యాపారం కొనసాగిస్తున్న కూడా ఇన్కమ్ టాక్స్ అధికారులు కానీ పోలీసులు కానీ పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు, కొంతమంది ఈ విధంగా చిట్ఫండ్ పేరుతోన ఫైనాన్స్ పేరుతోనా ముక్కు ముఖం తెలియకుండా మోసాలకు పాల్పడి ఆ తర్వాత బోర్డులు తిప్పి కంటికి కనిపించకుండా కనుమరుగై పోతున్నారని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు, ఇది ఇలా ఉన్నప్పటికీ మరికొంతమంది



వనపర్తి జిల్లా కేంద్రంలో పెబ్బేరు కొత్తకోట, నాగర్ కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ , పెద్ద కొత్తపల్లి, అచ్చంపేట కల్వకుర్తి ప్రాంతాలలో నూటికి పది రూపాయల చొప్పున అధిక వడ్డీకి డైలీ ఫైనాన్స్ పేరుతో నా చిన్న చిన్న వ్యాపారస్తులకు అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ దర్జాగా సాయంత్రం వేళలో ప్రతిరోజు డైలీ డైలీ కలెక్షన్ చేసుకుంటూ దర్జాగా తిరుగుతున్నప్పటికీ పోలీసులు తెలిసినా కూడా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ముఖ్యంగా చిన్నచిన్న వ్యాపారస్తులు కూరగాయలు ,పండ్లు, బట్టల షాపులు, టీ పాయింట్స్, తోపాటు ఇతర వ్యాపారస్తులకు వాళ్ల సామర్థ్యాన్ని బట్టి డైలీ ఫైనాన్స్ ఇస్తున్నారని 10 వేల రూపాయల ఫైనాన్స్ ఇస్తే ముందుగానే అడ్వాన్స్ గా 2000 రూపాయలు తీసుకొని కేవలం 8000 వేల రూపాయలు మాత్రమే అప్పు ఇస్తున్నారని ఆ తర్వాత రోజు రెండు వందల రూపాయలు చొప్పున తీసుకున్న ఆప్లో రోజు వారిగా వసూలు చేస్తున్నారని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు, ఇచ్చేది ఎనిమిది వేల రూపాయలు అప్పు మాత్రం 10000 రూపాయలు ఉంటుందని అది కూడా ప్రతిరోజు 200 రూపాయల చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారని వ్యాపారస్తులు లబోదిబోమంటున్నారు, డైలీ ఫైనాన్స్ పేరుతోన కొన్ని లక్షల రూపాయల టర్నోవర్ రోజు నడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు కానీ ప్రభుత్వం గాని ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని వ్యాపారస్తులకు రైతులకు బ్యాంకులు సకాలంలో రుణాలు అందించకపోవడమే ఇంతకు నిదర్శనం అని వ్యాపారస్తులు అంటున్నారు, ధనవంతుల కోసం మాత్రమే బ్యాంకులో పనిచేస్తున్నాయని కోట్ల రూపాయల డబ్బు కలిగిన ధనవంతులకు బ్యాంకులు లక్షల కొద్ది అప్పులు ఇస్తున్నారని కానీ నిత్యం వ్యాపారం చేసుకుని జీవిస్తున్న వ్యాపారస్తుల పట్ల బ్యాంకులు మొండి వైఖరి అవలంబిస్తున్నాయని ఇటీవల ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద రుణాలు ఇస్తున్నామని చెప్పినప్పటికీ అవి ఆచరణలో అమలు కావడం లేదని ఎక్కడ కూడా ముద్ర రుణాలు వ్యాపారస్తులకు ఇవ్వడం లేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు, పేరుకు మాత్రం ముద్ర రుణాల కింద ప్రతి ఒక్కరికి వ్యాపారం అభివృద్ధి చేయుటకు రుణాలు ప్రధానమంత్రి ఇస్తున్నాడని ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణలో ఎక్కడ అమలుకోవడం లేదని అంటున్నారు, ఈ విధంగా బ్యాంక్ అధికారులు పేద ప్రజలకు వ్యాపారస్తులకు రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వకపోవడమే డైలీ ఫైనాన్స్, తో పాటు అక్రమ చిట్ ఫండ్స్, ఎలాంటి అనుమతి లేకుండా చిట్టీలు వేయడం లక్షల్లో వసూలు అయిన తర్వాత ఉడయించి పారిపోతున్న సంఘటనలు జరుగుతున్నాయని ఈ విధంగా మోసాలకు పాల్పడి కష్టపడి కాయ కష్టం తీసుకొని దాచిపెట్టుకున్న డబ్బులు చిట్టి వ్యాపారస్తులు, చిట్ ఫండ్స్ ఫైనాన్స్, మోసాలు చేసి పారిపోతున్న సంఘటనలు పోలీస్ స్టేషన్లో కూడా పిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటికీ న్యాయం చేయడం లేదని పలువురు మహిళలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గత కొన్ని సంవత్సరాలు నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలో చిట్టీల పేరుతో డబ్బులు వసూలు చేసుకుని ఈ ప్రాంతాన్ని వదిలిపెట్టి కనిపించకుండా పరారైన ఎంతోమంది పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఉన్నాయి, నేటికీ అవి పరిష్కారం కాలేదని అయినప్పటికీ ఇప్పటివరకు కూడా అక్రమ వడ్డీ వ్యాపారం, చిట్టీల వ్యాపారం, డైలీ ఫైనాన్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా కొనసాగుతున్న కూడా అందరికీ విషయం తెలిసినా కూడా ఎవ్వరు కూడా పట్టించుకోవడంలేదని, కొంతమంది రాజకీయ నాయకులు, అండదండలతో ఈ వ్యాపారాలకు కొనసాగుతున్నాయని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా పోలీసులు గట్టినిగా పెట్టి ఇంతటి వారినైనా కూడా వదిలిపెట్టకుండా శిక్షించాలని చట్టం ప్రకారం కఠిన శిక్షలు వేయాలని ప్రజలు కోరుతున్నాను,



# శివంపేటలో అంగరంగ వైభవంగా కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవం!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): మండల కేంద్రం శివంపేటలో కొలువైన పురాతన కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం కోదండరామస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా వేదమంత్రాల మధ్య గ్రామ పురోహితులు శాస్తుల వామన శర్మ, పురుషోత్తమ శర్మ, రాఘవేంద్ర శర్మ, శ్యామ్ సుందర్ శర్మ, శ్రీ వాత్సవ శర్మ, హర్షశర్మ మరియు కోదండరామ స్వామి దేవాలయ పూజారి చందుఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య కళ్యాణ్ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట కోదండ రామస్వామి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# పి ఎం జి యువసేన ఆధ్వర్యంలో పులిహోర అన్నప్రసాద వితరణ!!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కోదండ రామస్వామి కళ్యాణ మహోత్సవమునకు విచ్చేసిన భక్తులకు శివంపేట మండల జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పులిహోర అన్న ప్రసాద్ విస్తరణ కార్యక్రమం మరియు మంచినీటి సౌకర్యం భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజీ పేట పద్మ వెంకటేశ్వర్ ముదిరాజ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, ముదగల రాజు, సాకలి నవీన్ కుమార్, సాయి డ్రైవర్, దేవన బోయిన వెంకటేశం, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీరాముడు ఆదర్శప్రాయుడు.!!

హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ జి ,శివకుమార్ గౌడ్.!



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్ ): శ్రీరామనవమి సందర్భంగా హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీరామచంద్రస్వామి జన్మించిన రోజు సీతారామ కళ్యాణము నిర్వహించడం మన ఆదర్శప్రాయం అని శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామ నామవరాననే. సాక్షాత్తు పరమేశ్వరుడు పార్వతి దేవికి వివరించిన ఈ శ్లోకార్థం మూడుసార్లు పటణం చేస్తే విష్ణు సహస్రనామ పటనంతో సమానం అని వివరించారు. రామ నామం అంత గొప్పది. ఒక్కసారి రామా రామా అని ఉచ్చరిస్తే సర్వ పాపాలు హరిస్తాయి. శ్రీరామచంద్రుడు ధర్మానికి ప్రతీక. ధర్మాధర్మ విచక్షణ లేకుండా ఏ విషయం పైన కూడా నిర్ణయం తీసుకురాదు అని సూచించిన ధర్మ ప్రభువు. శ్రీరాఘవం దశరతాత్మజ మప్రమేయం, సీతాపతిం రఘుకులాన్వయ రత్న దీపం, ఆజానుబాహుం అరవింద దళాయతాక్షం రామం నిశాచర వినాశకరం నమామిఅని సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. శ్రీరామనవమి హైకోర్టు సందర్భంగా గూడూరు గ్రామంలో శ్రీ గురు పీఠం బాలలయంలో సీతారామచంద్ర అభిషేకం అర్చన షిరిడి సాయిబాబా పురోహితులు శ్రీ వంశీధర్ కావుకూర్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు కు శాశ్వత న్యాయమూర్తులు



న్యూఢిల్లీ(గౌతమ్ న్యూస్ ): తెలంగాణ హైకోర్టులో అదనపు న్యాయమూ ర్తులైన జస్టిస్ జగ్గన్నగారి శ్రీనివాస్‌రావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావులను శాశ్వత న్యాయ మూర్తులుగా నియమించ డానికి సుప్రీంకోర్టు కొలీజి యం సిఫార్సు చేసింది. ఇద్దరు న్యాయ మూర్తులను శాశ్వత న్యాయ మూర్తు లుగా సిఫారసు చేస్తూ 2024, ఫిబ్రవరి 13న హైకోర్టు కొలీజియం నిర్ణయిం చిందని తెలిపింది. ముఖ్యమంత్రి, గవర్నర్‌లు దీనికి తమ సమ్మతి తెలియజేశారని పేర్కొంది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ నేతృత్వంలోని జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బీఆర్.గవాయిలతో కూడిన కొలీజియం సమావేశమై శాశ్వత న్యాయమూర్తు లుగా జస్టిస్ శ్రీనివాసరావు, జస్టిస్ రాజేశ్వర్‌రావులకు తగిన అర్హతలు కలిగి ఉన్నా రని నిర్ణయించినట్టు వెల్లడించింది. తెలంగాణ హైకోర్టుకు చెందిన ఈ ఇద్దరు న్యాయ మూర్తుల తీర్పులు పరిశీ లించాలని ఇద్దరు న్యాయ మూర్తులతో కూడిన సుప్రీం కోర్టు కమిటీని సీజేఐ ఆదే శించారని.. ఆ కమిటీ ఆయా తీర్పులపై సంతృప్తి వ్యక్తం చేసిందని వివరిం చింది.

# కొల్చారం మండలంలో ఊరు రా కన్నుల పండుగ గా సీతారాముల కళ్యాణం.....



మెదక్,(గౌతమ్ న్యూస్ ): కొల్చారం మండలంలో సీతారాముల కళ్యాణం మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఆయా గ్రామాల ప్రజలు కన్నుల పండుగ నిర్వహించారు. మండలంలోని పురాతన రామాలయం ఉన్న కిష్టాపూర్ గ్రామాలలోని రామాలయాల లో సీతారాముల కళ్యాణం నిర్వహించారు రంగంపేటలో హనుమాన్ మందిర్ వద్ద కొల్చారంలో శివాలయం వద్ద హనుమాన్ మందిర్ వద్ద అంశానిపల్లిలో వెంకటేశ్వర స్వామి



దేవాలయం లో, రాంపూర్ లో నూతనంగా నేర్పిస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో భక్తజనులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలోని ప్రధాన దేవాలయం నుండి సీతారాముల విగ్రహాలను పల్లకి సేవ నిర్వహించి సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ



కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించాలి

### 19 న మహబూబాబాద్ లో సీఎం సభకు తరలిరండి



నర్సంపేటటౌన్ **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాద్ పార్లమెంటు సభ్యుడిగా బలరాం నాయకులు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల, డివిజన్ నాయకులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దిశా నిర్ధేశం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో మతతత్వ పార్టీల ఎన్డీఏ కూటమి భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగాన్ని మార్చి ప్రజల హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశంలో, రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛ వాయువును పీలుస్తారని అందుకోసం మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పోరిక బలరాం నాయక్ ను బరిలోకి దించిందని వారి గెలుపు కోసం నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈనెల 19న బలరాం నాయక్ నామినేషన్ సందర్భంగా మహబూబాబాద్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## భద్రాచలం సీతమ్మ తల్లికి రంగులు మార్చే బంగారు చీర



సిరిసిల్ల ,**(గౌతమ్ న్యూస్ ):** తన తండ్రి నల్ల పరందా ములు నెలకొల్పిన వారస త్వాన్ని పుణికిపుచ్చుకొని, అదే దిశలో చేనేత మగ్గంపై పలు ప్రయోగాలు చేస్తూ, తండ్రికి దగ్గర తనయుడు అనిపించుకున్నారు. నల్ల పరందాములు.. సిరిసిల్లలో అగ్గిపెటెల్లో చీరను నేసి ఘనతను సాధించిన చేనేత కాళా కారుడిగా గుర్తింపు తెచ్చు కున్నారు. అతని కుమా రుడు నల్ల విజయ్ ఇప్పుడు భద్రాద్రి రాములోరికి.. బంగారు చీరను నేసి.. మరింత ఖ్యాతి సంపాదిం చారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న నల్ల విజయ్ అగ్గిపెట్టెల్లో, దబ్బనంలో పట్టే చీరలను నేసి.. సిరిసిల్ల ఖ్యాతిని మరింత పెంచారు. కుట్టు లేని కుర్తా, పైజామా ను, అరటి నారతో విభిన్న మైన వస్త్రాలను నేసి చేనేత కళా రత్న అవార్డును సైతం అందుకున్నారు. రాజన్నసిరిసిల్ల పట్టణానికి చెందిన నేత కార్మికుడు నల్ల విజయ్ భద్రాచల రామ య్యకు వినూత్నముగా నేసిన చీరను బహుకరిం చేందుకు సిద్ధమయ్యాడు. నల్ల విజయ్ చేనేత మగ్గం పై భద్రాచల రామయ్యకు రంగులు మార్చే బంగారు చీరను నేసి పలువురితో అభినందనలు అందుకు న్నారు.

## వేణుగోపాల స్వామి టెంపుల్ లో ఘనంగా

## శ్రీ సీతారామ కళ్యాణం మహోత్సవం నిర్వహించారు

### వేణుగోపాల స్వామి టెంపుల్ పూజారి, గుగులోతు లక్ష్మణ్ స్వామి



నర్సంపేట **(గౌతమ్ న్యూస్ ):** చెన్నారావుపేట మండలంలోని సూరిపల్లి గ్రామంలోని, గుడి తండా గ్రామపంచాయతీ పరిధిలో, శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని, గుగులోతు లక్ష్మణ్ స్వామి ఆధ్వర్యంలో ,శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని నెక్కొండ మండలం గౌతమ్ న్యూస్ రిపోర్టర్ దంపతులు భూక్య లక్ష్మి, ప్రతప్ నాయక్ ఘనంగా నిర్వహించారు. భక్తులు సుమారు రెండు వందల మంది జనాభా పాల్గొనడం జరిగింది అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవ దేవాలయాల ధర్మకర్త గుగులోతు లక్ష్మణ్ స్వామి గత 20 సంవత్సరాల నుండి ఆలయంలో నిత్య పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. వచ్చే పోయే భక్తులకు నిత్యం సేవలు చేస్తున్నారు. ఇక్కడకు వచ్చే భక్తులు వారి కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. ఇక్కడ నవదేవతలు, పరమశివుడు మహాగణపతి, సుబ్రహ్మణ్యేశ్వరుడు, రామలింగేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి,నాగేంద్ర స్వామి, లక్ష్మీనారాయణ, రామాంజనేయ స్వామి,అమ్మవార్లు బద్ది పోచమ్మ, దేవతలు కొలువుదీరి ఉన్నారు. భక్తులు కోరుకున్న కోరికలు తీరిపోతాయని విశ్వాసం.

## ఇరాన్ అదుపులో 17 మంది భారతీయులు..

## ఆయన ఫోన్ కాల్ తో సమసిన వివాదం




ఇరాన్ బలగాలు ఒమన్ గల్ఫ్‌లోని హోర్ముజ్ జలసంధి దగ్గర ఏప్రిల్ 13న ఓడను స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఇరాన్ ఆధీనంలో ఉన్న ఇజ్రాయెల్‌కు చెందిన ఈ కార్గో షిప్ 'ఎంఎస్‌సి ఏరీస్'లో 17 మంది భారతీయ నావికులు కూడా ఉన్నారు. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం జోక్యం చేసుకున్న తరువాత, సైన్యం ఈ నావికులలో ఒకరిని అతని సోదరుడితో మాట్లాడటానికి అనుమతించింది. నావికులలో ఒకరి సోదరుడు మాట్లాడుతూ, "భారత అధికారులు ఓడకు కాపలాగా ఉన్న ఇరాన్ అధికారులను కలిశారని నివేదించారు. దీని తర్వాత నా సోదరుడు నిన్న (సోమవారం) సాయంత్రం సుమారు 30 నిమిషాలు మాట్లాడాడు. సిబ్బందిని ప్రతిరోజూ ఒక గంట పాటు ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లను ఉపయోగించడానికి అనుమతించాలని (భారత అధికారులు) అభ్యర్థించినట్లు మేము భావిస్తున్నాము. భారతీయ నావికులు నిర్బంధంలో ఉన్నారు. ఈ సమయంలో ఎటువంటి కమ్యూనికేషన్ పరికరాన్ని ఉపయోగించడానికి అనుమతి లేదు. ఇరాన్ అధికారులు తనకు ఎటువంటి హాని చేయలేదని అతని సోదరుడు ఫోన్‌లో చెప్పాడు. వారికి తగినంత ఆహారం ఉన్నాయని మైఖేల్ చెప్పాడు. బందర్ అబ్బాస్ ఓడరేవు తీరంలో ఓడ లంగరు వేయబడింది. తాను ఎప్పటిలాగే బోర్డులో కార్యాచరణ విధులను అనుసరిస్తున్నానని చెప్పాడు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నట్లు కనిపిస్తున్నందున వారి భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం. భారత అధికారులు వారిని రక్షించి భారతదేశానికి తిరిగి రావడానికి తక్షణమే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధి సమీపంలో శనివారం స్వాధీనం చేసుకున్న ఓడలోని 17 మంది భారతీయ సిబ్బందిని కలవడానికి తమ దేశం త్వరలో భారత అధికారులను అనుమతిస్తుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్దుల్లాహియాన్.. ఇండియా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు తెలియజేశారు. జైశంకర్ పోర్చుగీస్ జెండాతో కూడిన కార్గో షిప్ ఎంఎస్‌ఈ ఏరీస్‌లోని 17 మంది భారతీయ సిబ్బందిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటన ప్రకారం, జైశంకర్ 17 మంది భారతీయ సిబ్బంది పరిస్థితి గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇరాన్ నుండి సహాయం అభ్యర్థించారు. ఇజ్రాయెల్ వ్యాపారవేత్తకు చెందిన పోర్చుగీస్ జెండాతో కూడిన ఓడలో 25 మంది సిబ్బంది ఉన్నారు. దీనిని స్విస్ కంపెనీ ఆపరేషన్ కోసం లీజుకు తీసుకున్నట్లు సమాచారం. 17 మంది భారతీయుల్లో నలుగురు తమిళనాడుకు చెందిన వారు. ఓడలో ఉన్న ఇద్దరు తమిళులు తూత్తుకుడి, ఒకరు కడలూరు ఒకరు మన్నార్గుడి నుండి వచ్చినట్లు తమిళ కమిషనరేట్ అధికారి తెలిపారు. ఓడలో ఉన్న సిబ్బందికి సమాచారం, సహాయం కోరుతూ తమిళనాడు ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖ రాసింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతల మధ్య ఓడ పట్టుబడింది.

# అయోధ్యలో అద్భుత దృశ్యం చూసేందుకు ఆలయ ట్రస్ట్ చేసిన ఏర్పాట్లు ఇవే



అయోధ్యలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ తర్వాత తొలి శ్రీరామ నవమి కావడంతో వేడుకలను ఆలయ అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అక్కడ అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయింది. రాముడి నుదుటన సూర్య కిరణాలు ప్రసరించాయి. సరిగ్గా మధ్యాహ్నం 12:16 గంటల సమయంలో సూర్య కిరణాలు బాలరాముడి నుదుటన తిలకంగా మూడున్నర నిమిషాల పాటు కనిపించాయి. అయోధ్యలో రామ నవమి సందర్భంగా సూర్యకిరణాలు రామ్ లల్లాకు తిలకం పట్టాయి. ఈ సందర్భంగా రాంలలాకు ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ రోజు అయోధ్యతో సహా దేశం మొత్తానికి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే ఇది రామ మందిరాన్ని ప్రతిష్ఠించిన తర్వాత మొదటి రామ నవమి. చాలా ఏళ్ల తర్వాత ఈ అద్భుతమైన అవకాశం వచ్చింది. ఈ సందర్భంగా రాంలాలకు ప్రత్యేక పూజలు చేశారు. 500 సంవత్సరాల తర్వాత దేశ ప్రజలకు ఈ ప్రత్యేక సందర్భం వచ్చింది. దీనిని మరింత అతీంద్రియంగా చేయడానికి, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ శ్రీరామునికి ప్రత్యేకంగా సూర్యాభిషేకం నిర్వహించింది. ఈ సూర్యాభిషేకంలో బంగారు కిరణంతో స్వామివారి నుదుటిపై తిలకం పూశారు. రామ నవమి సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు అయోధ్యలో శ్రీరామ పట్టాభిషేకం జరిగింది. ఈ ప్రత్యేక పండుగ సందర్భంగా తెల్లవారుజామున 3.30 గంటలకు రాంలాల దర్శనం ప్రారంభమైంది. ఈ రోజు మనం ఆధ్యాత్మికత, సైన్స్ సంగమంతో ఈ విశాల దృశ్యాన్ని చూడగలిగాం. 500 సంవత్సరాల తర్వాత అభిజీత్ ముహూర్తంలో రాంలాలా విగ్రహానికి సూర్యాభిషేకం జరిగింది. దీంతో పెద్ద సంఖ్యలో భక్తులు రామాలయానికి చేరుకున్నారు. ఈ అద్భుతమైన దృశ్యానికి సంబంధించిన అనేక పరీక్షలు కూడా జరిగాయి. దీనిని మంగళవారం కూడా ట్రయల్ చేశారు. ఈ సూర్యాభిషేక సమయంలో రాంలాలా విగ్రహం తలపై సుమారు 4 నుంచి 6 నిమిషాల పాటు సూర్య తిలకం పూశారు. రాముడికి సూర్య తిలకం పూసినట్లు సూర్యకాంతి రాంలాలాపై పడింది. ఈ దృశ్యం అందరి మనసులను ఆకట్టుకుంది. ఈరోజు దాదాపు 25 లక్షల మంది భక్తులు అయోధ్యకు చేరుకుంటారని అంచనా. ఇది ఒక అంచనా అయినప్పటికీ దానికి తగ్గట్టుగానే సన్నాహాలు జరిగాయి. మీరు లోపల మొబైల్ ఫోన్ లేదా మరే ఇతర విలువైన వస్తువును తీసుకెళ్లడం నిషేధించబడింది. అలాగే వీఐపీ దర్శనం, పాస్‌లు ప్రస్తుతం పనిచేయవు. రామనవమి నాడు ఆలయానికి విఐపిలు రావద్దని ట్రస్ట్ అధికారులు స్వయంగా అభ్యర్థించారు. కాబట్టి అన్ని భద్రతా ఏర్పాట్లు అలాగే ఉంటాయి. ఇది కాకుండా. రామ నవమి సందర్భంగా ఆలయం రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంటుంది. అయోధ్యలోని భక్తులకు గర్భగుడి లోపల చిత్రాలను ప్రసారం చేయడానికి 100 ఎల్‌ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు గాను 15 లక్షల ప్రత్యేక ప్రసాదం ప్యాకెట్లను కూడా పంపిణీ చేయనున్నారు. ఎండకు కాళ్లు కాలిపోకుండా చాపలు వేస్తున్నారు. దర్శన్ మార్గ్‌లో తాగునీరు, మరుగుదొడ్లకు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు సూర్యాభిషేకం ప్రత్యక్ష ప్రసారాన్ని దూరదర్శన్‌లో, వారి మొబైల్‌లో మాత్రమే చూడగలరు. రాంలాలా ఆలయ సముదాయం మొత్తం పింక్ ఎల్‌ఈడీ లైట్లతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. శయన హారతితో పాటు రాత్రి 12 గంటలకు రామాలయం తలుపులు మూసివేయబడతాయి. ఈ ఏర్పాటు ఏప్రిల్ 18 వరకు అమల్లో ఉంటుంది.

# థాయిలాండ్‌లో ఉన్న మరో "అయోధ్య" గురించి తెలుసా..!

థాయిలాండ్‌లో నేటికి రామ రాజ్యమే జాతీయ గ్రంథం రామాయణం

థాయి అధికారిక రాజధాని పేరు మహేంద్ర అయోధ్య

పార్లమెంటు ఎదురుగా గరుడు బొమ్మ

థాయిలాండ్లో ఒక రామరాజ్యం ఉంది అనేది మనలో చాలామందికి తెలియదు.





మన దేశంలో ఉన్నట్లే అక్కడ ఒక అయోధ్య ఉంది. అక్కడ అడుగడుగున రామరాజ్యమే కనిపిస్తుంది. వారి జాతీయగ్రంథం కూడా రామాయణమే. ఇవన్నీ వింటుంటే అది థాయిలాండ్ దేశమేనా..? అని ఆశ్యర్యంగా ఉంటుంది. అస్సలు మన రాముడితో వారికి సంబంధం ఎలా ఏర్పడింది?. మన రాముడి గొప్పతనం అక్కడ వరకు ఎలా వెళ్లింది..? వంటి వాటి గురించి సవివరంగా తెలుసుకుందాం!. శ్రీరాముని పుత్రుడైన కుశుని వంశంవాడైన "భూమిబల్ అతుల్య తేజ్" అనే రాజు అక్కడ రాజ్యపాలన చేస్తున్నాడు. వాల్మీకిమహర్షి రచించిన రామాయణం మనకు మతగ్రంథమే కాదు, చారిత్రక గ్రంథం కూడా. వాల్మీకి మహర్షి బాలకాండలోని 70, 71 %డ% 73 సర్గలలో రాముని వివాహాన్ని, తమ్ముల వివాహాలను కూడా వర్ణించడం జరిగింది. దాని సారాంశం ఏమిటంటే. మిథిలకు రాజు సీరధ్వజుడు. ఆయనకు విదేహరాజు అన్న పేరు కూడా ఉంది. ఆయన భార్య సునేత్ర లేక సునయన.



ఆయన పుత్రిక అయిన జానకికి రామునితో వివాహం జరిగింది.జనకుడికి కుశధ్వజుడు అనే తమ్ముడు కూడా ఉన్నాడు. అతని రాజధాని సాంకశ్యనగరం. అది ఇక్షుమతీ నది ఒడ్డున ఉంది. ఈ కుశధ్వజుడు తన పుత్రికలైన ఊర్మిళ, మాండవి, శ్రుతకీర్తులను లక్ష్మణ, భరత, శతృఘ్నులకు ఇచ్చి వివాహం జరిపించాడు. కేశవదాసు రచించిన రామచంద్రిక అనే గ్రంథం ఆధారంగా సీతారాములకు లవ కుశులు, ఊర్మిళా లక్ష్మణులకు అంగద చంద్రకేతులు, మాండవీభరతులకు పుష్కరుడు, తక్షుడనే వాళ్ళు, శృతకీర్తి శతృఘ్నులకు సుబాహువు, శతృఘాతకుడనే వాళ్ళు జన్మించారు.

### శ్రీరామునిసమయంలోనే రాజ్యవిభజన జరిగింది..

పశ్చిమంలో లవునకు లవపురం (లాహెూర్), తూర్పున కుశునకు కుశావతి, తక్షునకు తక్షశిల, అంగదునకు అంగదనగరం, చంద్రకేతునకు చంద్రావతిలను ఇవ్వడం జరిగింది. కుశుడు తన రాజ్యాన్ని తూర్పు దిక్కుగా విస్తరింపజేసాడు. ఒక నాగ వంశపు కన్యను వివాహం చేసుకున్నాడు. థాయిలాండ్లోని రాజులంతా ఆ కుశుని వంశంలోని వారే. ఈ వంశాన్ని చక్రీ వంశము అంటారు. చక్రి అంటే విష్ణువనే అర్థం కదా! రాముడు విష్ణు భగవానుని అవతారం. అదీగాక, రాజు విష్ణుస్వరూపమే కదా! అందువలన వీళు ృ తమ పేర్లచివర రామ్ అన్న పేరు తగిలించుకుని, వారికి ఒక సంఖ్య ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం 9వ రాముడు రాజ్యం చేస్తున్నాడు. అతని పేరే భూమిబల్‌అతుల్యతేజ్.

### థాయిలాండ్‌లోని మరో అయోధ్య..

థాయిలాండ్ రాజధానిని ఆంగ్లంలో బ్యాంకాక్ అని అంటున్నాము కదా! అయితే ప్రభుత్వ రికార్డులలో అధికారిక రాజధాని పేరు వింటే మీరు ఆశ్చర్యపోతారు. ప్రపంచంలో ని అన్నిదేశాల రాజధానులలో ఇదే పొడుగైన పేరుగల రాజధాని. అంతేకాదండోయ్, ఆ పేరు సంస్కృతంలో ఉంది. ఏమిటో మీరే . "క్రుంగదేవ మహానగర అమరరత్న కోసింద్ర మహింద్రాయుధ్యా మహా తిలక భవ నవరత్న రజధానీపురీ రమ్య ఉత్తమ రాజ నివేశన అమర విమాన అవతార స్థిత శక్రదత్తియ విష్ణుకర్మ ప్రసిద్ధి" థాయి భాషలో పై పేరుని రాయడానికి 163 అక్షరాలు వాడారు. ఇంకో విశేషమేమిటంటే వాళ్ళు రాజధాని పేరుని చెప్పమంటే పలకరు, పాటలా పాడుతారు. కొంతమంది సంక్షిప్తంగా "మహింద్ర అయోధ్య" అని అంటారు. అంటే అర్థం..ఇంద్రుడు నిర్మించిన అయోధ్య అని అర్థం. థాయిలాండ్ రాజులందరూ ఈ అయోధ్యలోనే నివసిస్తారు.

### థాయిలాండ్‌లో నేటికి రామరాజ్యం ..

థాయిలాండ్‌లో 192 లో ప్రజాస్వామ్యం వచ్చింది. ప్రజలు బౌద్ధమతస్తులైనా, రామరాజ్యాన్నే అనుసరిస్తున్నారు. అక్కడి రాజవంశం వాళ్లనెవరినీ విమర్శించడం గానీ, వివాదాలలోకి లాగడంగానీ చేయరు. వారంతా పూజనీయులుగా భవించి గౌరవప్రదంగా చూస్తారు . రాజవంశం వారి దగ్గర నిటారుగా నిలబడి మాట్లాడరు, వంగి మాట్లాడతారు. ప్రస్తుత రాజుకి ముగ్గురు కూతుళ్ళు. అందులో చివరి కూతురికి హిందూ ధర్మశాస్త్ర పరిజ్ఞానముంది.

### థాయిలాండ్ జాతీయగ్రంథం రామాయణం


థాయిలాండ్ వారు అధికశాతం బౌద్ధులైనా, వారి జాతీయగ్రంథం రామాయణము అని తెలుసుకుంటే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. థాయిభాషలో దానిని "రామ్ కియేన్ " అని పిలుస్తారు. మన వాల్మీకి రామాయణానికి దగ్గరగా విషయాలన్నీ ఉంటాయి. ఒకసారి 1767లో రామ్ కియేన్ పాడైపోయినదట. అపుడు రాజైన రామ-1 (1736 -1809) తన స్మరణ శక్తితో తిరిగి రామాయణమంతా రచించినాడట. రామాయణం జాతీయగ్రంథంగా వారు ప్రకటించుకున్నారు. మన దేశంలో లాగా దిక్కుమాలిన సెక్యులరిజం లేకపోవటం వారి అదృష్టం. అంతేగదు రామాయణంలోని సన్నివేశాలతో నాటకాలు, తోలుబొమ్మలాటలు ఉన్నాయి. ఇక ఇక్కడ బౌద్ధులు అధిక సంఖ్యాకులు, హిందువులు అల్పసంఖ్యల్లో ఉన్నారు. అయితే బౌద్ధులు హిందూ దేవీ దేవితలను ఆరాధించటం విశేషం.

### థాయిలాండ్ జాతీయపక్షి గరుత్మంతుడు

గరుడపక్షి చాలా పెద్ద ఆకారంతో ఉంటుంది. ప్రస్తుతం ఈ జాతి లుప్తమై పోయిందని భావిస్తున్నారు. ఇంగ్లీషులో ఆశ్చర్యంగా దీనిని బ్రాహ్మణపక్షి అని పిలుస్తారు. దీని సైంటిఫిక్ నామధేయం "Haliastur Indus". . ఫ్రెంచ్ పక్షి శాస్త్రజ్ఞుడు మాథురిన్ జాక్స్ బ్రిసన్ 1760 లో దీనిని చూసి Falco Indus అన్న పేరు పెట్టాడు. ఈయన దక్షిణభారత్ లోని పాండిచెరీ పట్టణం వద్ద కొండలలో దీనిని చూసానని తెలిపాడు. అందువల్ల ఈ పక్షి కల్పన కాదు అని అవగతమౌతోంది. మన పురాణాలలో ఈపక్షిని విష్ణు భగవానుని వాహనంగా పేర్కొన్నారు. థాయిలాండ్ ప్రజలు ఎంతో గౌరవంతో తమ రాజు రాముని అవతారం కనుక, ఆ రాముడు విష్ణువు అవతారమనీ, ఆ విష్ణువు వాహనం కనుక గరుడపక్షిని తమ జాతీయపక్షిగా చేసుకున్నారు. అంతే కాదు థాయిలాండ్ పార్లమెంటు ఎదురుగా గరుడుని బొమ్మ కూడా పెట్టుకున్నారు.

### థాయిలాండ్ ఎయిర్ పోర్ట్ పేరు సువర్ణభూమి..

మన దౌర్భాగ్యం స్వాతంత్రానంతరం పాలకులు సెక్యులరిజం పేరుతో హిందువులతోనూ, హిందూసంస్కృతితోనూ ఆటలాడుకున్నారు. కానీ, థాయిలాండ్ రారాజధానిలోని ఎయిర్



పోర్ట్‌కు చక్కని సంస్కృతంలోని పేరు "సువర్ణ భూమి" అని పెట్టుకున్నారు. వైశాల్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ ఎయిర్ పోర్టు ఇదే. దీని వైశాల్యం 5,63,000 స్క్వేర్ మీటర్. ఎయిర్ పోర్టు ముందు "సముద్ర మథనం" ని ప్రతిబింబిస్తూ పెద్ద బొమ్మ దేవతలు, రాక్షసులు చేసే క్షీరసాగర మథనాన్ని చూపిస్తుంది. మన పిల్లలకు, రాబోయేతరాలకు మనసంస్కృతిని వారసత్వ సంపదగా మనమే అందించాలి.

## భారత జనాభా 144 కోట్లు.. 24 శాతం మంది 0-14 ఏళ్ల వయసువారే




ఢిల్లీ : భారతదేశంలో జనాభా విపరీతమైన రేటుతో వృద్ధి చెందుతోంది. ఇప్పటికే దేశంలో జనాభా 144 కోట్లకు చేరుకుందని యూఎన్ఎఫ్‌పీఏ తాజా నివేదిక అంచనా వేసింది. ఇందులో 24 శాతం మంది 0-14 ఏళ్ల వయసువారు ఉన్నారు. యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్(యూఎన్ఎఫ్‌పీఏ) 2024 నివేదిక ప్రకారం, దేశ జనాభా 77 ఏళ్లలో రెట్టింపు అవుతుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభాతో భారత్ అగ్రస్థానంలో ఉండగా, 142.5 కోట్లతో చైనా రెండో స్థానంలో ఉంది. 2011లో నిర్వహించిన చివరి జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లుగా నమోదైంది. మొత్తం జనాభాలో 24 శాతం మంది 0-14 ఏళ్ల వయస్సువారు, 17 శాతం మంది 10-19 ఏళ్లలోపు వారు ఉన్నారు. 10-24 ఏళ్ల వయసు కలిగిన జనాభా 26 శాతంగా నివేదిక అంచనా వేసింది. 15-64 ఏళ్ల వయసువారు 68 శాతం, 7 శాతం మంది 65 ఏళ్లు, అంతకంటే ఎక్కువ ఉన్నారు. పురుషుల ఆయుర్దాయం 71 సంవత్సరాలు ఉండగా, స్త్రీలు 74 ఏళ్లని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం, దేశంలో 2006-2023 మధ్య 23 శాతం బాల్య వివాహాలు జరిగాయి. దేశంలో ప్రసూతి మరణాలు గణనీయంగా తగ్గాయని, ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి మరణాలలో 8 శాతం ఉన్నాయని నివేదిక పేర్కొంది. దేశంలో సరసమైన, నాణ్యమైన ప్రసూతి ఆరోగ్య సేవలు జనాభా పెరుగుదలకు కారణమని నివేదిక అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా పని ప్రదేశాల్లో, విద్యలో కుల ఆధారిత వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు చట్టపరమైన రక్షణ కోసం దళిత కార్యకర్తలు గట్టిగా పోరాడుతున్నారని నివేదిక అభిప్రాయపడింది. లేకుంటే చాలామంది వారి కుటుంబాలను పోషించుకోలేక, పిల్లలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించలేక పేదలుగానే మిగిలిపోతారని నివేదిక వెల్లడించింది.

## పాకిస్తాన్‌లో పర్యటించనున్న ఇరాన్ అధ్యక్షుడు



ఢిల్లీ : : ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల వేళ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బుధవారం కీలక ప్రకటన చేశారు. త్వరలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పాకిస్తాన్‌ను సందర్శిస్తారని చెప్పారు. ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి, రెండు దేశాల మధ్య సంబంధాలు పెంచుకోవడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఇజ్రాయెల్ సిరియాలోని రాయబార కార్యాలయంపై దాడి చేసిన తరువాత ప్రతీకార చర్యగా ఇరాన్ ఇటీవల 300కు పైగా డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రయెల్‌పై దాడి చేసింది. అయితే ఈ ఘటనలో ఎలాంటి పెద్ద నష్టం సంభవించలేదు. ఇరాన్ కూడా యుద్ధం ముగిసిందని ప్రకటించింది. కానీ ఇజ్రాయెల్ తిరిగి ఇరాన్‌పై దాడికి సిద్ధమవుతుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం పాకిస్తాన్‌కు వెళ్లనుండటం గమనార్హం. బుధవారం పాక్ కేబినెట్ సమావేశం అనంతరం షరీఫ్ కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేసింది. ఈ వారం వచ్చిన సమాచారం ప్రకారం, బ్రాడ్‌కాస్టర్ జియో న్యూస్ మూలాలను ఉటంకిస్తూ ఇరాన్ అధ్యక్షుడు ఏప్రిల్ 22న పాకిస్తాన్‌కు వస్తారని చెప్పారు. అయితే దీనిపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయాన్ని వివరణ కోరగా అది స్పందించలేదు. కానీ ఇరాన్ అధ్యక్షుడి రాకని ప్రధాని కార్యాలయం తాజాగా ప్రకటించింది. అలాగే, సౌదీ అరేబియా బిలియన్ల డాలర్లను పెట్టుబడి పెట్టనుందని సమావేశం అనంతరం అధికారులు తెలిపారు.

## ఆంగ్ సాన్ సూకీని జైలు నుంచి గృహ నిర్బంధానికి తరలించిన అధికారులు



ఢిల్లీ : మయన్మార్ కీలక నేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్ సాన్ సూకీని తీవ్రమైన వేడి గాలుల కారణంగా ఆమె ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం ఉన్నటువంటి జైలు నుంచి గృహ నిర్బంధానికి తరలించినట్లు సైన్యం తెలిపింది. ఆమెతో పాటు ప్రెసిడెంట్ యు విన్ మైంట్ (72) ఇద్దరినీ జైలు నుండి తరలించారు. అయితే, వారిని ఎక్కడికి తీసుకెళ్లారనే దానిపై స్పష్టత లేదు. విన్ మైంట్ మయన్మార్‌లోని బాగో ప్రాంతంలోని టౌంగూలో ఎనిమిదేళ్ల జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో వేడిగాలులు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. దీంతో జైల్లో ఉన్నటువంటి ఖైదీల ఆరోగ్యం ప్రభావితమయ్యే అవకాశం ఉంది. జాగ్రత్తలు తీసుకుని అవసరమైన వారందరికీ, ముఖ్యంగా వృద్ధ ఖైదీలకు వేడిగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు. మయన్మార్‌లో 2021లో సైన్యం, ఎన్నికైన ఆంగ్ సాన్ సూకీ ప్రభుత్వాన్ని పడగొట్టి ఆమెకు జైలు శిక్ష విధించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమెను విడుదల చేయాలని గతంలో పిలుపునిచ్చింది. ఆమె మీద తప్పుడు కేసులు పెట్టారని మానవ హక్కుల నిపుణులు విమర్శించారు. గతేడాది సెప్టెంబరులో, ఆంగ్ సాన్ సూకీ కుమారుడు కిమ్ అరిస్ ఆమెకు చాలా తీవ్రమైన చిగుళ్ల వ్యాధి ఉందని, ఆమె తినడానికి ఇబ్బంది పడుతున్నదని చెప్పారు.

## ఇండోనేషియాలో అగ్ని పర్వతం విస్ఫోటనం..ఎగిసి పడుతున్న లావా

ఢిల్లీ : ఇండోనేషియాలో మరోసారి ఓ అగ్ని పర్వతం బద్దలైంది. ఉత్తర సలవేసి ప్రావిన్సులోని స్టాటోవోల్కానో మౌంట్ రువాంగ్ అగ్ని పర్వతం మంగళవారం అర్ధరాత్రి ఒకసారి, బుధవారం తెల్లవారుజామున రెండు సార్లు విస్ఫోటనం చెందింది. దీంతో సుమారు ఒక కిలోమీటర్ ఎత్తుకు లావా ఎగిసిపడినట్టు ఆ దేశ జియోలాజికల్ ఏజెన్సీలు తెలిపారు. ఈ క్రమంలో స్థానికంగా ఉండే వందల మందిని అధికారులు ఖాళీ చేయించారు. అయితే దీనికి సంబంధించిన ఘటనలో జరిగిన నష్టాన్ని వెల్లడించలేదు. రువాంగ్ ద్వీపంలోని రెండు గ్రామాల నుండి 800 మందికి పైగా ప్రజలను సమీపంలోని తగులాండాంగ్ ద్వీపానికి తరలించినట్టు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. అగ్నిపర్వతం నుంచి విరజిమ్ముతున్న పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేశాయని వెల్లడించాయి. మొదటి విస్ఫోటనం సమయంలో బూడిద రెండు కిలోమీటర్లు ఎగిసిపడగా.. రెండో విస్ఫోటనంలో 2.5 కిలోమీటర్ల మేర ఎగిసినట్టు జియోలాజికల్ ఏజెన్సీ అధిపతి ముహమ్మద్ వాఫిద్ తెలిపారు. ఇటీవలి రెండు భూకంపాల తర్వాత రుయాంగ్ వద్ద అగ్నిపర్వత కార్యకలాపాలు పెరిగాయని చెప్పారు. ఈ క్రమంలో సముద్ర మట్టానికి 725 మీటర్ల ఎత్తులో ఉన్న అగ్నిపర్వతానికి హెచ్చరిక స్థాయిని రెండు నుంచి మూడుకి పెంచారు. ఇది విస్ఫోటనం కంటే ముందు రెండో అత్యధిక సాధ్యమైన స్థాయి కావడం గమనార్హం. కాగా, ఇండోనేషియాలో అత్యధిక సంఖ్యలో అగ్నిపర్వతాలు విస్ఫోటనం చెందుతుంటాయి. గతంలో జరిగిన విస్ఫోటనాల్లో అనేక మంది ప్రజలు మరణించారు.

# 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు?



ఢల్లి : 2024 లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటించగానే ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎవరు ఓడిపోతారు అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇంతలో, %ఖుఅశ్రీఎష్ట్రబత్% ఒక సర్వే నిర్వహించింది. ఓ వైపు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంటే, మరోవైపు ఏ పార్టీ అధికారంలోకి రావాలి, తాము ఎన్నికునే అభ్యర్థి ఎవరు అన్న దానిపై జనం కూడా లెక్కలేసుకుంటున్నారు. ఇంతలో, %ఖుఅశ్రీఎష్ట్రబత్% ప్రజల నాడిని తెలుసుకునేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం 11 భాషా ప్రాతిపదికన దాదాపు 77 లక్షల మందిని ఇంటర్వ్యూ చేశారు. వీరందరినీ వివిధ రకాల ప్రశ్నలు అడిగారు. దాని ఆధారంగా ఒక నివేదికను రూపొందించారు. దేశంలో మళ్లీ నరేంద్ర మోదీ ప్రభుత్వమే ఏర్పడుతుందని సర్వేలో 64 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సర్వే ప్రకారం దేశ తదుపరి ప్రధానమంత్రి పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. 64 శాతం మంది ప్రజలు ప్రధాని పదవికి ప్రధాని మోదీని ఇష్టపడగా, 21.8 శాతం మంది కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీకి ప్రాధాన్యత ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు 4.3 శాతం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మమతా బెనర్జీకి 1.3 శాతం, ఇతరులకు 8 శాతం ఓట్లు వచ్చాయి. 64 శాతం మంది ప్రజలు దేశంలో మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని నమ్మకంగా ఉన్నారని, బీజేపీ గెలుస్తుందని చెప్పారు . ఈసారి కూడా దేశంలోని చాలా ప్రాంతాల్లో బీజేపీ వ్యతిరేకతను తుడిచిపెట్టేస్తుంది. కర్ణాటకలో 72 శాతం మంది ప్రజలు 2024లో ఎన్డీయే గెలుస్తుందని సర్వేలో తేలింది. కేవలం 20 శాతం మంది మాత్రమే భారత కూటమిని విజయపథంలో నడిపించారు. అలాగే మహారాష్ట్రలో 58 శాతం మంది బీజేపీకి అనుకూలంగా, 33 శాతం మంది భారత కూటమికి అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

దేశానికి తదుపరి ప్రధాని ఎవరు?

తమిళనాడులో ఈ సంఖ్య 50-50గా ఉంది. రెండు కూటములకు 45 శాతం ఓట్లు వస్తాయి. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో 65 శాతానికి పైగా ఎన్డీఏకు అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 25 శాతానికి పైగా భారత కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఒడిశాలో బీజేపీ గెలుస్తుందని అన్నారు. సర్వేలో, ఒడిశాలో అత్యధికంగా 74 శాతం మంది ఎన్డీఏ కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో భారత కూటమి విజయం సాధిస్తుందని రాష్ట్రంలో కేవలం 10 శాతం మంది మాత్రమే విశ్వసిస్తున్నారు. ఈ సర్వేలో బీజేపీకి ఢిల్లీ ప్రజల స్పందన అంతగా లేదు. ఢిల్లీలో మొత్తం 7 సీట్లు గెలుస్తామని చెబుతున్న బీజేపీకి 68 శాతం మంది మాత్రమే సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 23 శాతం మంది బీజేపీకి వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

యువత మొదటి ఛాయిస్ ప్రధాని మోదీ

యూత్ ఫస్ట్ చాయిస్ పీఎం మోదీ సర్వే ప్రకారం 45 ఏళ్లు పైబడిన వారిలో 73 శాతం మంది నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కుర్చీలో కూర్చోవాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో 18 ఏళ్ల లోపు వారిలో 70 శాతం మంది మోదీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. మనం ఉద్యోగుల గురించి మాట్లాడితే, 71 శాతం మంది నరేంద్ర మోదీని కోరుకుంటున్నారు. అయితే 72 శాతం మంది రిటైర్డ్ వ్యక్తులు మోదీని మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. రాష్ట్రాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, బీహార్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, హర్యానా వంటి చాలా రాష్ట్రాలు నరేంద్ర మోదీని ప్రధానిగా కోరుకుంటున్నాయి. అదే సమయంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తమిళనాడు ప్రజలు కోరుకుంటున్నారు. ఆయనను 44.1 శాతం మంది ప్రజలు ఎన్నుకున్నారు. 43.2 శాతం మంది ప్రజలు నరేంద్ర మోదీతో ఏకీభవిస్తున్నారు.

ఆర్థిక ప్రగతిలో మోదీ ప్రభుత్వం ఎంత సమర్థంగా ఉంది?

ఆర్థికాభివృద్ధిలో మోదీ ప్రభుత్వం ఎంత ప్రభావవంతంగా ఉంది? అన్న విషయంలో.. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతి మెరుగ్గా ఉందని డెయిలీహంట్ సర్వేలో 60 శాతం మంది అంగీకరించారు. మోదీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చక్కగా నిర్వహించిందని 53 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే, 21 శాతం మంది తాము మరింత మెరుగ్గా చేయగలిగామని చెప్పారు. ఇందులో కొత్తేమీ లేదని కొందరు అంటున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతిపై 60 శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. అదే సమయంలో 22 శాతం మంది ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ ప్రాంతాల వారీగా సర్వే కూడా నిర్వహించింది. ఇందులో మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశంలోని ఏ ప్రాంతం ప్రభావితమైందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిస్పందనగా, 64 శాతం ఉత్తర భారతీయులు సంతోషంగా ఉన్నారు. తూర్పు, పశ్చిమ భారతదేశంలో కూడా దాదాపు 63 శాతం మంది సంతోషం వ్యక్తం చేశారు. అయితే, దక్షిణ భారతీయులు తక్కువ సంతృప్తితో ఉన్నారు కేవలం 55 శాతం మంది మాత్రమే అనుకూలత వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రధాని మోదీ ఆర్థిక విధానాలపై 64 శాతం మంది విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు. రిటైరైన వారిలో 63 శాతం, ఉద్యోగులు 61 శాతం, వ్యాపారులు 55 శాతం, గృహిణుల్లో 54 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ నిర్వహించిన వయసుల వారీగా నిర్వహించిన సర్వేలో 18 ఏళ్లలోపు వారిలో 67 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని చెప్పారు. అదేవిధంగా 45 ఏళ్లు పైబడిన వారిలో 65 శాతం మంది కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 57 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని వివరించారు.

విదేశాంగ విధానంలో మోదీ ప్రభుత్వం ఎలా ఉంది?

విదేశాంగ విధాన విషయాల్లో మోదీ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది? గత కొన్ని సంవత్సరాలుగా గ్లోబల్ సవాళ్లు పెరిగాయి. కరోనా మహమ్మారి కాకుండా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో సహా అనేక ప్రధాన ప్రపంచ సవాళ్లు ఉద్భవించాయి. వీటన్నింటి నడుమ నరేంద్ర మోదీ ప్రభుత్వ గ్లోబల్ పాలసీపై జరిపిన సర్వే ద్వారా విదేశాంగ విధానంలో ప్రభుత్వం ఎంతవరకు విజయం సాధించిందో తెలుసుకునే ప్రయత్నం జరిగింది. మోదీ ప్రభుత్వం చాలా బాగుందని 64 శాతం మంది అభివర్ణించగా, 14.5 శాతం మంది విదేశాంగ విధానం బాగుండేదని అభిప్రాయపడ్డారు. దాదాపు 11 శాతం మంది ఈ అంశంపై తటస్థంగా ఉన్నారు. వృత్తి ప్రాతిపదికన మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో ఏ తరగతికి కోపం ఎక్కువ, ఏ తరగతి సంతోషంగా ఉంది ? అన్న విషయానికి వస్తే, 60 శాతానికి పైగా ఉద్యోగుల, వ్యాపారులు, విద్యార్థులు, పదవీ విరమణ పొందిన వర్గాలు మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం పట్ల సంతృప్తి చెందారు. అయినప్పటికీ గృహిణులు ఈ విషయంలో కొంచెం అసంతృప్తి చెందారు. ఈ వర్గంలో దాదాపు 58 శాతం మంది మాత్రమే ప్రభుత్వ విదేశాంగ విధానం మంచిదని భావిస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజల విశ్వాసం..

సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం కూడా చేశారు. సర్వేలో దాదాపు 54 శాతం మంది ప్రజలు మోదీ ప్రభుత్వం పట్ల చాలా సంతోషంగా ఉండగా, దాదాపు 25 శాతం మంది ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరు. ఈ అంశంపై 15 మందికి పైగా తటస్థంగా ఉన్నారు.

## వామ్మో.. వాయ్యో.. మాడుపగిలే ఎండలు ముందున్నాయంట.. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్..




వడగాడ్పులతో తెలుగు రాష్ట్రాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరాయి. సాధారణం కంటే 4 నుంచి 6 డిగ్రీలు పెరిగాయి. ఏప్రిల్ నెలలోనే ఎండ తీవ్రత ఇలా ఉంటే.. మే, జూన్ నెలల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపునులు అంచనా వేస్తున్నారు. కాగా.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలకే సూరీడు నిప్పులు చిమ్ముతుండటంతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోవైపు వేడిగాలుల తీవ్రత కూడా పెరగడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో బయటకు వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే ప్రధాన రహదారులు, కూడళ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జాతీయ రహదారులు సైతం వాహనాలు రాకపోకలు లేక ఖాళీగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉక్కపోతతో వృద్ధులు, చిన్నారులు అవస్థలు పడుతున్నారు. ఈ తరుణంలో వాతావరణశాఖ ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. వాతావరణ శాఖ ప్రకటన ప్రకారం.. తెలంగాణలో రాగల 3 రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. ఇప్పటికే 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుఅవుతుండగా.. ఈ మూడు రోజుల్లో 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం బుధవారం ప్రకటించింది. బుధ, గురు, శుక్రవారాల్లో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం%శొ% కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరగడంతోపాటు.. వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ మేరకు ఈ జిల్లాలకు వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని పేర్కొంది.

ఏపీలో..

కాగా.. ఏపీలో కూడా ఎండలు మండుతున్నాయి. వడగాలులతో జనం అల్లాడుతున్నారు. దీంతో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. ఇవాళ 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 175 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు పేర్కొంది.

మోస్తరు వర్షాలు..

ఇదిలాఉంటే.. ద్రోణి ప్రభావంతో కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి.. మన్నార్ గల్ఫ్ నుంచి అంతర్గత తమిళనాడు, రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి. మీ ఎత్తులో కొనసాగుతోందని, దీని ప్రభావంతో బుధ, గురు, శుక్రవారాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# బీఆర్ఎస్ బీ ఫారాలు 18న

### అభ్యర్థులకు రూ.95 లక్షల చెక్కులు కూడా
### అదే రోజు పార్టీ నేతలతో కేసీఆర్ సమీక్ష
### ఎన్నికల ప్రచారం, బస్సు యాత్రపై నిర్ణయం



హైదరాబాద్, : రాష్ట్రంలోని పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థులతో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈనెల 18న తెలంగాణ భవన్‌లో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పరిస్థితులు, పార్టీపరంగా తీసుకోవాల్సిన చర్యలు, ఇతర అంశాలపై అభ్యర్థులతోపాటు పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష జరపనున్నారు. అదేరోజు అభ్యర్థులకు కేసీఆర్ బీ ఫారాలు అందజేస్తారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం.. ఖర్చులకు రూ.95 లక్షల చొప్పున ప్రతి అభ్యర్థికి చెక్కులను అందజేయనున్నారు. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ అనుసరించాల్సిన విధానాలు, ఎన్నికల ప్రచారం, ప్రత్యర్థులను తిప్పికొట్టే విధంగా ప్రజలకు ఏం చెప్పాలన్న దానిపై కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ప్రచార కార్యక్రమాలతోపాటు రాష్ట్రంలో పంటలు నష్టపోయి అవస్థలు పడుతున్న రైతాంగానికి భరోసా కల్పించేందుకు చేపట్టనున్న బస్సు యాత్ర రూట్ మ్యాప్‌పై సమావేశంలో చర్చించనున్నారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థులతోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొననున్నారు.

రెండు వారాలపాటు కేసీఆర్ బస్సు యాత్ర

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రజల్లో బీఆర్ఎస్ గ్రాఫ్ పడిపోయిందని, జనంలో ఏమాత్రం సానుభూతి లేదంటూ రాజకీయ వర్గాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు కేసీఆర్ వ్యూహ రచన చేస్తున్నట్లు సమాచారం. ఓవైపు లోక్‌సభ ఎన్నికల ప్రచారం కొనసాగిస్తూనే.. మరోవైపు, జనంలో మమేకమయ్యేవిధంగా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించే విధంగా బస్సు యాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో బహిరంగ సభలు నిర్వహించడంతోపాటు ప్రధానంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని అధిక సంఖ్యలో మండలాలను కలుపుకొని బస్సు యాత్ర చేపట్టే విధంగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని కేసీఆర్ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అలాగే, అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా కార్నర్ మీటింగ్‌లు కూడా నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కార్యాచరణను కేసీఆర్ ఈనెల 18న వెల్లడించే అవకాశం ఉంది.

# ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలపర్ 'డెవిన్'! దీంతో ఉద్యోగాలకు ముప్పు ఉందా



రోజురోజుకీ అప్‌డేట్ అవుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీలో ప్రస్తుతం ఓ కీలక డెవలప్‌మెంట్ వచ్చింది. అదే 'డెవిన్'. ఇది ప్రపంచంలోని మొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. దీని ప్రత్యేకతలేంటంటే. ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్' ఇప్పుడు తెగ ట్రెండ్ అవుతుంది. ఎలాంటి ప్రోగ్రామ్‌నైనా చిటికెలో రాసి ఇవ్వగల ఈ టూల్.. సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు ధీటుగా నిలువనుంది. దీన్ని కాగ్నిషన్ అనే కంపెనీ రూపొందించింది. అయితే ఈ టూల్ రాబోయే రోజుల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు ఆల్టర్నేటివ్ కానుందా అన్న భయాలు కూడా కొందరిలో మొదలయ్యాయి. దీనిపై టూల్ డెవలపర్లు ఏమంటున్నారంటే. డెవిన్ టూల్.. ప్రాంప్ట్ సాయంతో కోడింగ్, ప్రోగ్రామింగ్ వంటి పనులు చేసేయగలదు. ప్రాంప్ట్ ఇస్తే.. వెబ్‌సైట్ క్రియేట్ చేస్తుంది. సాఫ్ట్‌వేర్, యాప్స్ వంటివి కూడా డెవలప్ చేస్తుంది. అంతేకాదు, ప్రోగ్రామింగ్‌లో వచ్చే ఎర్రర్స్ కనిపెట్టడం, వాటిని సరిచేయడం వంటి పనులు కూడా సునాయాసంగా చేసేస్తుంది. అయితే దీన్ని మనుషులకు ప్రత్యామ్నాయంగా తయారుచేయలేదని కంపెనీ అంటోంది. కేవలం డెవలరపర్లకు కోడింగ్ సపోర్ట్ ఇచ్చేందుకే ఈ టూల్ క్రియేట్ చేసినట్టు కాగ్నిషన్ కంపెనీ పేర్కొంది. డెవిన్ టూల్.. సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు చాలా సమయాన్ని సేవ్ చేస్తుంది. వారికి తగిన సపోర్ట్ ఇస్తూ, ప్రోగ్రామ్స్ పై రియల్ టైమ్ అప్‌డేట్స్ అందిస్తుంది. అలాగే ఇది కొత్త టెక్నాలజీలను నేర్చుకోగలదు, యాప్‌లను క్రియేట్ చేయగలదు, పెద్ద పెద్ద ప్రోగ్రామ్స్‌లో వచ్చే బగ్స్ ను చిటికెలో గుర్తించి వాటిని సరిచేయగలదు. ఎంతో సంక్లిష్టమైన కోడ్స్‌ను కూడా ఇది సెకన్లలో పూర్తి చేస్తుంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు కావాల్సిన టూల్స్, ఎడిటర్స్ వంటివాటిని కూడా క్రియేట్ చేయగలదు. ఇదిలాఉంటే రాబోయే రోజుల్లో డెవిన్ లాంటి పలు ఏఐ సాఫ్ట్ వేర్ డెవలపింగ్ టూల్స్ అందుబాటులోకి రావొచ్చని.. దాంతో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో కొత్త శకం మొదలవుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరికొందరు మాత్రం ఇలాంటి టూల్స్ సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో సపోర్ట్ టీం అవసరాన్ని తగ్గిస్తాయని అంటున్నారు.

# డిజిటల్ సర్వీసుల విస్తరణే ముద్దు.. భారత్ ఐటీ రంగంపై నాస్కామ్ కీలక నివేదిక..!




డిజిటల్ సర్వీసుల విస్తరణకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకే భారత్ లో ప్రధాన ప్రాధాన్యం ఉంటుందని ఐటీ ఇండస్ట్రీ బాడీ నాస్కామ్ తెలిపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ రంగాలపై ఐటీ కంపెనీలు పెట్టుబడులు పెంచుతాయని భావిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. – డిజిటల్ ఎంటర్‌ప్రైజెస్ మెచ్యూరిటీ 5.0: ఏఐ హయాంలో డిజిటల్ రెడీనెస్ – అనే అంశంపై నాస్కామ్ సర్వే నిర్వహించింది. ఏడు ప్రధాన జియో గ్రాఫికల్ రీజియన్ల పరిధిలో 11 ప్రధాన రంగాల్లోకి 550 సంస్థల్లో నిర్వహించిన అధ్యయనం ఆధారంగా నాస్కామ్ ఈ నివేదిక రూపొందించింది. ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), బిగ్ డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ వంటి కీలక డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడానికి సిద్ధమని దాదాపు 90 శాతం కంపెనీలు సంకేతాలిచ్చాయని ఈ సర్వేలో తేలింది. 2023లో కీలక టెక్నాలజీగా అవతరించిన జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ)పై ఫోకస్ మరింత పెరుగుతుందని, 2025 తొలి అర్థభాగంలో ఐటీ కంపెనీలు సైబర్ సెక్యూరిటీపై కేంద్రీకరిస్తాయని నాస్కామ్ అంచనా వేసింది. డిజిటల్ టెక్నాలజీలో ప్రతిభ ఆధారంగా జెనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఐటీ కంపెనీలు ముందడుగు వేస్తాయని తెలిపింది. ఐటీ కంపెనీల్లో 83 శాతం సంస్థలు తమ సంస్థల్లో పని చేస్తున్న మొత్తం సిబ్బందిలో ఆరు శాతానికి పైగా డిజిటల్ రోల్స్‌కు అంకితమయ్యేలా ప్రోత్సహిస్తున్నాయని పేర్కొంది. అంతే కాదు, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్‌లతో కూడిన బీఎఫ్ఎస్ఐ, హైటెక్, డిస్క్రీట్ మాన్యుఫ్యాక్చరింగ్, టెలికం, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ, ఆల్టర్నేటివ్స్ తదితర విభాగాల్లోనూ డిజిటల్ సర్వీస్ కాంట్రాక్టులు పెరుగుతున్నాయని నాస్కామ్ నివేదిక స్పష్టం చేసింది. డిజిటల్ సర్వీసుల పోర్ట్‌ఫోలియో విస్తరణ కోసం ఔట్ సోర్సింగ్ కేంద్రంగా నిలవడానికే భారత్ ఐటీ రంగం ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పింది. ట్రావెల్, ట్రాన్స్ పోర్టేషన్, టెలికం, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాణం, ఇంజినీరింగ్ రంగాల కంపెనీల్లో 50 శాతం ఔట్ సోర్సింగ్ సేవలే అందుకుంటున్నాయని పేర్కొంది. టెలికం, మీడియా అండ్ ఎంటర్‌టైన్మెంట్, ఎనర్జీ, యుటిలిటీస్ వంటి రంగాల్లో 47–49 శాతం సంస్థలు భారత్‌లోని తమ సొంత శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా ఔట్‌సోర్సింగ్ సర్వీసులు పొందుతున్నాయని వెల్లడించింది.

# ఈ ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకులను శిక్షిస్తాయి



గయ: రానున్న ఎన్నికలు రాజ్యాంగ వ్యతిరేకులను శిక్షిస్తాయని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బిహార్‌లోని గయలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ పాల్గొని ప్రసంగించారు. దేశాన్ని 'వికసిత భారత్'గా మార్చేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొందరు అడ్డుకుంటున్నారని విపక్ష కూటమిపై విరుచుకుపడ్డారు. అటువంటి వారిని శిక్షించేందుకే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని మంగళవారం అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ సహా ప్రతిపక్ష నేతలు రాజ్యాంగం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని, అసత్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్డీయే రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు 'వికసిత భారత్', 'వికసిత బిహార్' కోసమని తెలిపారు. ఆర్జేడీ అవినీతికి ప్రతీక అని మోదీ ఆరోపించారు. వారి పాలనలో అవినీతి పరిశ్రమలా అభివృద్ధి చెందిందని ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు సామాజిక న్యాయం పేరుతో రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ర్యాలీలో పాల్గొనడానికి ముందు ప్రధాని ఎక్స్‌లో పోస్టు చేశారు. "ప్రజాస్వామ్యానికి మాతృభూమి అయిన బిహార్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో భాజపా– ఎన్డీఏ కూటమికి అపూర్వమైన విజయాన్ని అందించాలని సంకల్పించింది. ఈరోజు మరోసారి, నా కుటుంబసభ్యులను కలిసే అవకాశం లభించింది. గయ, పూర్ణియాలో జరిగే బహిరంగ సభలో నేను బిహార్ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలను అందుకుంటాను." అని తెలిపారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ గయా నుంచి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య సిద్ధం



శ్రీరామనవమి వేడుకల సందర్భంగా రామజన్మభూమి అయోధ్యనగరి సర్వాంగా సుందరంగా ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు ఆయోధ్య రామ మందిరాన్ని 20 గంటల పాటు భక్తుల కోసం తెరచి ఉంచాలని నిర్ణయించారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అనంతరం తొలి శ్రీరామనవమి కావడంతో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 40 లక్షల మంది వేడుకలకు హజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీరామ మందిర్ ఆలయ ట్రస్టు ఏడు వరుసల్లో భక్తులను దర్శనానికి అనుమంతించాలని నిర్ణయించింది. శ్రీరామనవమి వేడుకలకు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. నయా ఘాట్ జోన్, నాగేశ్వర నాథ్ జోన్, హనుమాన్ గర్హి టెంపుల్ జోన్, కనక్ భవన్ టెంపుల్ జోన్ సహా ఇతర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులక సౌకర్యార్థం 24 గంటల పాటు పని చేసే విధంగా కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశారు. మూడు షిఫ్టుల్లో అధికారులను నియమించనున్నారు. రామజన్మభూమి మార్గంలో అదనంగా 80 సీసీ కెమెరాలు,. 50 చోట్ల వాటర్ కూలర్లను సైతం ఏర్పాటు చేస్తున్నారు. రామ్ లల్లా దర్బారులో వీఐపీల దర్శనాలను రద్దు చేశారు. నాలుగు రోజుల పాటు వీఐపీ దర్శానికి ఎలాంటి ఏర్పాట్లు ఉండవని శ్రీరామ మందిర్ ఆలయ ట్రస్టు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈనెల 18వరకు జారీ చేసిన వీఐపీ పాసులను రద్దు చేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో వీఐపీ దర్శనాలకు బ్రేక్ వేశారు.

# డీప్‌ఫేక్‌తో పొంచి ఉన్న ప్రమాదం..




డీప్‌ఫేక్.. ఇటీవల చాలామంది నుంచి వినిపిస్తున్న పదం. ఇది టెక్నాలజీ వాస్తవానికి, కల్పనకు మధ్య తేడాను చెరిపేస్తోంది. క్రియేటివిటీ పేరుతో బోగస్ అంశాలను, వక్రీకరించిన సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి, వ్యక్తిగతంగా టార్గెట్ చేయడానికి దీన్ని వాడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ డేప్‌ఫేక్ వల్ల మరింత ప్రమాదం పొంచి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మెషీన్ లెర్నింగ్, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ సహాయంతో అచ్చం నిజమైనదిగా భ్రమింపజేసే నకిలీని మొట్టమొదటిసారిగా 2017లో రెడిట్ అనే సామాజిక వెబ్‌సైట్ వినియోగదారుడొకరు సృష్టించారు. దాన్నే డీప్‌ఫేక్‌గా వ్యవహరిస్తున్నారు. అప్పటి నుంచి నకిలీ చిత్రాలు, ఆడియో వీడియోలతో రూపొందించే డీప్‌ఫేక్‌ల వినియోగం ఒక్కసారిగి ప్రాచుర్యంలోకి వచ్చింది. దాంతో వ్యక్తిగత గోప్యతతోపాటు ప్రజాస్వామ్య ప్రక్రియ హానికరంగా మారుతోంది. డీప్‌ఫేక్‌లలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి– అసలు వ్యక్తి ముఖానికి బదులు వర్చువల్ చిత్రాన్ని వాడే డీప్‌ఫేస్. అలాగే ఒక వ్యక్తి స్వరాన్ని అనుకరించడం డీప్‌వాయిస్. డీప్‌ఫేక్ ప్రక్రియ వాణిజ్య ప్రకటనల రంగంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. పాశ్చాత్య దేశాల్లో టేలర్ స్విఫ్ట్, సెలీనా గోమెజ్ వంటి పాప్ గాయనుల ముఖం, స్వరాలను ఉపయోగించి వాణిజ్య ప్రకటనలు చేయడం దీనికి ఉదాహరణ. అలాగే కొన్ని రోజులక్రితం ప్రముఖ నటి రష్మిక మందన్నా డీప్‌ఫేక్ సైతం ప్రచారంలోకి వచ్చింది. వారు వాస్తవంగా పాలుపంచుకోకపోయినా వారి ముఖం, స్వరాలను అనుకరించి డీప్‌ఫేక్ ఆడియో వీడియోలు రూపొందించారు. మరణించిన నటులను సజీవంగా ఉన్నట్లు భ్రమింపజేసిన హాలీవుడ్ చిత్రాలూ వచ్చాయి. దీనికి కృత్రిమ మేధ (ఏఐ) తోడ్పడుతోంది.


## డీప్‌ఫేక్ ప్రకటనలకు పురస్కారాలు..

మరోవైపు వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తులు, సేవలకు ప్రాచుర్యం కల్పించడానికి డీప్‌ఫేక్ పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగిస్తున్నాయి. మాండలీజ్, ఐటీసీ, జొమాటో వంటి కంపెనీలు ఈ తరహా ప్రచారాన్ని చేస్తున్నట్లు తెలిసింది. షారుఖ్ ఖాన్, హృతిక్ రోషన్, సచిన్ తెందుల్కర్ వంటి ప్రసిద్ధ నటులు, క్రీడాకారులతో సాధారణ వినియోగదారులు సమావేశమైనట్లు, వారితో కలిసి అభినయిస్తున్నట్లూ చూపడానికి డీప్‌ఫేక్ పరిజ్ఞానాన్ని నేర్పుగా ఉపయోగిస్తున్నారు. మాండలీజ్ సంస్థ ఈ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రకటనలకు కాన్స్ సృజనాత్మక లయన్స్ ఉత్సవంలో పురస్కారాలు సైతం లభించాయి. ఈ సంస్థ భారత్‌లో కృత్రిమ మేధను ఉపయోగించి విడుదల చేసిన ప్రకటనకు టైటానియం లయన్ పురస్కారం కూడా దక్కింది.

## ఎన్నికల సమయంలో అప్రమత్తంగా..

ఎన్నికల సమయంలో రాజకీయ నాయకుల స్వరాన్ని, ముఖాన్ని అనుకరించి డీప్‌ఫేక్స్‌ను వ్యాప్తిచేసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీల మాటలను వక్రీకరించి ఓటర్లను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందంటున్నారు. ఈ విషయంలో ఓటర్లు అప్రమత్తంగా ఉండాలంటున్నారు. డీప్‌ఫేక్‌కు సంబంధించిన ప్రమాదాలను నివారించేలా నిబంధనలు రూపొందించాలని సూచిస్తున్నారు.

# నాగార్జునసాగర్, శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ డేంజర్ బెల్స్.. తాగునీటికి గండం





తెలుగు రాష్ట్రాలలో వేలాది గ్రామాలకు తాగునీటిని, సాగునీటిని అందించే నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు డేంజర్ బెల్స్ ను మోగిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రస్తుతం నీటి కటకట చోటుచేసుకుంది. ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో పాటు మరోపక్క రిజర్వాయర్లలో నీళ్లు కూడా స్టోరేజ్ కి చేరుకుంటున్న పరిస్థితులు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

## తాగునీటికి పొంచి ఉన్న గండం

ఇప్పటికే సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతుంటే రైతులు విలవిలలాడుతున్నారు. మరోవైపు తాజా పరిస్థితులతో తాగునీటికి కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల అన్నపూర్ణ నాగార్జున సాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీకి చేరుకుంది. ఈ ప్రభావం హైదరాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి సరఫరాపై పడనుంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 508.50అడుగులుగా ఉంది.

## సాగర్ లో డెడ్ స్టోరేజ్ కన్నా తక్కువగా నీరు

డెడ్ స్టోరేజి 510అడుగుల కన్నా ఒకటిన్నర అడుగు నీరు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో నీటిలభ్యతకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉంది.గత రెండేళ్ళుగా కృష్ణా పరివాహక ప్రాంతంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం సాగర్ కు ఎలాంటి ఇన్ ఫ్లో లేకపోగా ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాల నిమిత్తం కుడి కాలువ ద్వారా 5700క్యూసెక్కుల నీటిని, హైదరాబాద్ తాగునీటికోసం మరో 800క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

## సాగర్ మాత్రమే కాదు శ్రీశైలంలోనూ అదే పరిస్థితి

సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీకి చేరువైనప్పటికీ 505 అడుగుల నీటి మట్టం వరకు తాగునీటి అవసరాల కోసం వాడుకోవాలని ఇటీవల తెలుగు రాష్ట్రాల అధికారులు ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక శ్రీశైలం జలాశయంలో కూడా నీటి నిలువలు భారీగా తగ్గాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు 34 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు వారం రోజుల క్రితం అధికారులు వెల్లడించారు.

## అదే జరిగితే కృష్ణా పరీవాహక ప్రాంతంలో దారిద్ర పరిస్థితులు

అయితే శ్రీశైలం జలాశయం పూర్తి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 809.90 అడుగులుగా ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34 టీఎంసీలు మాత్రమే ఉంది. ఈ సంవత్సరం కూడా జూన్ జూలై ఆగస్టు నెలలో సరైన వర్షపాతం నమోదు కాకపోతే, ఎగువ నుంచి వరదనీరు రాకపోతే, కృష్ణా పరివాహక ప్రాంతంలో దారిద్ర పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది.

## సాగునీటికి నో చాన్స్ .. కేవలం త్రాగునీరు మాత్రమే

ఇక తాజా పరిస్థితులతో సాగునీటి విడుదలకు ఛాన్సే లేదని అర్థమవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న నీటిని తాగునీటి కోసం జాగ్రత్తగా వాడుకోవాలని రెండు రాష్ట్రాల అధికారులు నిర్ణయించారు. ఏదేమైనప్పటికీ నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు ప్రస్తుతం డేంజర్ బెల్స్ మోగిస్తున్న నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఆందోళన వ్యక్తం అవుతుంది.

# కుట్రదారుల పనిబట్టాలి!



ప్రారంభమైంది మొదలు 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రకు పోటెత్తుతున్న జనవాహినిని చూసి పుట్టగతులుండవని ఎంచిన ప్రత్యర్థులు శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై పన్నిన కుట్ర వెంట్రుకవాసిలో భగ్నమైంది. పైనున్న దేవుడి ఆశీస్సులూ, అశేష ఆంధ్ర ప్రజానీకం ఆశీర్వాదాలూ తనకు పుష్కలంగా వున్నాయని జగన్ తరచు చెబుతుంటారు. విజయవాడ సింగ్ నగర్‌లో గుర్తుతెలియని దుండగులు చీకటిచాటున పదునైన వస్తువును గురిచూసి ప్రయోగించినప్పుడు అదే రుజువైంది. నేరుగా కణతకు గురిపెట్టి హాని తలపెట్టాలన్న ఉన్మాదుల పన్నాగం ఆయన ప్రజలకు అభివాదం చేస్తూ పక్కకు తిరగటంతో త్రుటిలో తప్పింది. ఎడమకన్ను పైభాగాన గాయమైంది. పక్కనే వున్న వైఎస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ సైతం ఈ దాడిలో గాయపడ్డారు. అంతక్రితం పాలనానుభవం లేని ఒక ముఖ్యమంత్రి అయిదేళ్ల అనంతరం 'మీ ఇంట్లో మంచి జరిగుంటేనే ఓటేయండి' అని అడుగుతుంటే ఇంత పెద్దయెత్తున ప్రజలు ఎదురేగి నీరాజనాలు పట్టడం బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. అందుకే కూటమి నేతలు తట్టుకోలేకపోయారు. ఎడమవైపు కనుబొమ్మ పైభాగాన లోతుగా పడిన గాయం బాధిస్తున్నా... వాపు పూర్తిగా తగ్గకపోయినా జగన్ సోమవారం యధావిధిగా కొనసాగించిన బస్సుయాత్రకూ, గుడివాడలో నిర్వహించిన బహిరంగసభకూ మరిన్ని రెట్లు ఎక్కువగా జనవాహిని తరలిరావటం గమనించాక త్రికూటమికి, ప్రత్యేకించి టీడీపీకి తత్వం బోధపడి వుండాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారాన్నీ, పార్టీనీ కబ్జా చేసినప్పటికన్నా చాలా ముందే చంద్రబాబు రాజకీయాలను కలుషితం చేశారు. జర్నలిస్టు పింగళి దశరథరామ్ హత్య, కాపు నాయకుడు వంగవీటి రంగాను అత్యంత దారుణంగా హతమార్చటం, ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి దుర్మరణం వగైరాల్లో బాబుపై ఆరోపణలు రావటం యాదృచ్ఛికం కాదు. కేంద్రంలో తొలి ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి నాయకత్వం వహించిన వాజపేయి అంతటి నాయకుడే బాబు తీరుతెన్నులు గమనించి దిగ్భ్రాంతి చెందేవారని ఆ రోజుల్లో కథనాలొచ్చేవి. తెరవెనక పావులు కదపడం, జరిగింది ఒకటైతే బయటకు వేరేలా చూపటం, మంచిని తన ఖాతాలో వేసుకుని, పొరపాట్లు అవతలివారిపై రుద్దటం బాబుకు వెన్నతో పెట్టిన విద్య. ఫలానావారిని ప్రధానిని చేశాను... ఇంకొకరిని రాష్ట్రపతిని చేశాను అని చెప్పుకోవటం ఆయనకు అలవాటైన విద్య. రాజకీయాల్లో శత్రువులుండరని, ప్రత్యర్థులు మాత్రమే వుంటారని ఇన్నేళ్ల అనుభవం తర్వాత కూడా బాబు గ్రహించలేకపోయారని ఆయన తరచుగా మాట్లాడే మాటలు, చేసే ప్రసంగాలు రుజువు చేస్తున్నాయి. కనీసం ఈ అవసాన దశలోనైనా నలుగురికీ ఆదర్శంగా వుండాలన్న ఇంగితజ్ఞానం లేకపోగా మరింత అధమస్థాయి రాజకీయాలు చేసే సినీ నటుడు పవన్ కల్యాణ్‌ను వెంటేసుకుని ఆయన ఉన్మాదిలా రెచ్చిపోతున్న తీరు అందరికీ దిగ్భ్రాంతి కలిగిస్తోంది. సరిగ్గా ముఖ్యమంత్రిపై దాడి జరగడానికి కొన్ని గంటల ముందు తాడికొండలో బాబు చేసిన ప్రసంగమే అందుకు తార్కాణం. 'ప్రతి ఒక్కరూ రాయి తీసుకుని, ఏది దొరికితే అది తీసుకుని ఆ దున్నపోతుపై దాడి చేయండి' అంటూ ఆయన రెచ్చగొట్టారు. సొంత పార్టీ కార్యకర్తలను ఇలా గూండాలుగా, హంతకు లుగా మార్చాలనుకోవటం ఏ మార్కు రాజకీయమో ఆయనకు అవగతమవుతున్నట్టు లేదు. వయసు ముదిరిన ఈ దశలో బాబుకు పరిణతి రావటం అసంభవం. కనీసం చట్టమైనా దుండ గులను శిక్షించగలిగితే ఇతరులకు జ్ఞానోదయమవుతుంది. 'ఆవు చేలో మేస్తే... దూడ గట్టున మేయదు' అంటారు. రాజకీయాల్లోకొచ్చి దాదాపు పదేళ్లవుతున్నా, ఒకటి కాదు– రెండు మంత్రి పదవులు వెలగబెట్టినా ఏ భాషలోనూ తప్పుల్లేకుండా పలకడంరాని లోకేష్ వంచనలో, వాచాలత్వంలో మాత్రం తండ్రిని మించారు. ఇలాంటివారంతా ప్రజాస్వామ్యం మాటున వీరంగం వేస్తుంటే అవాంఛనీయ ఉదంతాలు జరగటంలో ఆశ్చర్యమేముంది ఏం నేరం చేశారు జగన్? ఏ పథకం పెట్టినా దళారుల భోజ్యంగా మారే తీరును సమూలంగా మార్చారు. వాలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి నేరుగా నిరుపేదల ముంగిటకే పథకాలు వెళ్లే సరికొత్త విధానం తీసుకొచ్చారు. గ్రామసచివాలయాలు ఏర్పాటుచేశారు. ఇళ్లులేని పేదలను గుర్తించి దరఖాస్తు చేయించి రూ. 10 నుంచి 15 లక్షల విలువైన ఆస్తుల్ని కట్టబెట్టారు. వాగ్దానం చేసిన నవరత్నాలే కాదు... మరిన్ని పథకాలు ప్రజలకందించారు. విద్య, వైద్యరంగాల ప్రక్షాళనకు నడుం బిగించారు.


రైతుభరోసా కేంద్రాలు నెలకొల్పారు. రైతులకు అండగావున్నారు. విలేజ్ క్లినిక్‌లు, ఆరోగ్యశ్రీ తదితరాలతో జనహృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. అలాంటి నేతను దుర్భాషలతో, దుశ్చర్యలతో ప్రజలకు దూరం చేయాలని చూడటం తెలివితక్కువతనమని ఆ ముఠాకు మరో నెలరోజుల్లో అర్థమవుతుంది. సత్సంకల్పంతో రాజకీయాలు నెరపేవారినీ, మంచి పాలన అందిస్తున్నవారినీ ప్రజలనుంచి వేరుచేయటం అసాధ్యం. మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా బస్సు యాత్ర పొడవునా బడి పిల్లలు మొదలుకొని వృద్ధులవరకూ అన్ని తరాలవారూ, అన్ని వర్గాలవారూ కనబడటం జగన్ మంచి పనులకు నిదర్శనం. విజయవాడ దురంతం వెనకున్న సూత్రధారులనూ, పాత్రధారులనూ సత్వరం బంధించి, కఠినశిక్ష పడేలా చేసినప్పుడే హత్యారాజకీయాలకు అడ్డుకట్టపడుతుంది. నాయకులు బాధ్యతాయుతంగా మెలగటం నేర్చుకుంటారు.

# ఇండియా కూటమి గెలిస్తే సీఏఏ, ఎన్ఆర్‌సీ రద్దు.. దీదీ సంచలన ప్రకటన



అస్సాం: కేంద్రంలోని బీజేపీ సర్కార్ దేశాన్ని నిర్బంధ శిబిరంగా మార్చిందని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. అస్సాంలో టీఎంసీ అభ్యర్థులకు మద్దతుగా బుధవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో దీదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఏప్రిల్ 17 న ప్రతిపక్ష ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే %జూూూ, చీ=జ% రద్దు చేస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం బతికి ఉండదు. ఎన్నికలు అసలే ఉండవు. వారు దేశం మొత్తాన్ని నిర్బంధ శిబిరంగా మార్చారు. నా జీవితంలో ఇంత ప్రమాదకరమైన ఎన్నికలను నేను ఎప్పుడూ చూడలేదు. మా పార్టీ అన్ని మతాలను ప్రేమిస్తుంది. ప్రజలను మత ప్రాతిపదికన విభజించాలని కోరుకోదు. ఇండియా కూటమి గెలిస్తే నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ , పౌరసత్వ సవరణ చట్టం , యూనిఫాం సివిల్ కోడ్ ఉండవు. అన్ని వివక్షపూరిత చట్టాలను రద్దు చేస్తాం. అసోం లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచిన టీఎంసీ అభ్యర్థులకు మద్దతునివ్వండి. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో టీఎంసీ 126 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఇది కేవలం ట్రైలర్ మాత్రమే ఫైనల్ ఇంకా రావాల్సి ఉంది. నేను మళ్ళీ వస్తా" అని మమతా పేర్కొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ఒక ఓటరుపై ఎంత ఖర్చవుతుందో తెలుసా...



ఢల్లి : దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. ఏడు విడతల్లో జరగనున్న ఎలక్షన్లకు అధికారులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ సారి దేశంలో18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఓట్లు రాబట్టుకునేందుకు పలు రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తుంటాయి. ఇందుకోసం అభ్యర్థితో పాటు పార్టీ కూడా భారీగానే ఖర్చు చేస్తుంది. లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, ప్రభుత్వాల వ్యయం చిన్న రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది. 1952 నుంచి 2019 లోక్‌సభ ఎన్నికల వ్యయం దాదాపు 900 రెట్లు పెరిగింది. ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రూ.17 వేల 930 కోట్లకు పైగా ఖర్చు చేశారు. 2024లో మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా. 2014లో 16వ లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. దేశంలో తొలిసారిగా 9 దశల్లో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 282 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చి నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారు. ఈ ఎన్నికల్లో ఖర్చుల సంఖ్య వేగంగా పెరిగింది. 2014 లోక్ సభ ఎన్నికల్లో రూ.3870.3 కోట్లు ఖర్చు చేశారు. ఈ ఎన్నికల్లో అత్యధిక వ్యయంతో పాటు ఓటింగ్ శాతం కూడా అత్యధికంగా 64 శాతం నమోదైంది. భారతీయ జనతా పార్టీ 2019లో నరేంద్ర మోడీ నాయకత్వంలో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి 303 సీట్లు గెలుచుకుంది. ఈసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ఎన్నికైనప్పటికీ ఎన్నికల వ్యయం భారీగా పెరిగింది. ఈ ఎన్నికల్లో రూ.9000 కోట్లు ఖర్చు చేశారు. ఇది గత ఎన్నికల కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఈ ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటర్లు ఉండగా, అందులో 67.4 శాతం మంది ఓటేశారు. ఈ ఎన్నికల్లో ఒక ఓటరుపై దాదాపు రూ.100 ఖర్చు చేశారు. 2024 లో జరగబోయే ఎన్నికల వ్యయం రూ.15000 కోట్లు దాటవచ్చనే అంచనాలు వెల్లువెత్తుతున్నాయి. 7 దశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రచారం మొదలుకుని వివిధ కార్యక్రమాలకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల వ్యయం రూ.15 వేల కోట్లకు పైగానే ఉంటుందని గత ఎన్నికల ఖర్చుల లెక్కలు చెబుతున్నాయి. బీజేపీ నుంచి కాంగ్రెస్ వరకు కోట్లాది రూపాయల ప్రకటనలు ఇస్తున్నారు. స్టార్ క్యాంపెయినర్ల కోసం కూడా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుండటం గమనార్హం.

# దేశీయ అవసరాల కోసం విదేశాలతో చర్చలు..

ఢిల్లీ : రైతులకు వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నప్పటికీ దేశీయ పప్పుల అవసరాల కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పప్పుల దిగుమతులు 2023-24లో గతంలోకంటే దాదాపు రెండింతలు పెరిగి 3.74 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని తెలిసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 45 లక్షల టన్నుల పప్పు దినుసులు ఎగుమతి చేసుకున్నట్లు అంచనా. ఇది అంతకుమందు ఏడాదిలో 24.5 లక్షల టన్నులుగా ఉంది. దేశీయంగా పప్పు ధరలను నియంత్రణలో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. దేశీయ డిమాండ్‌కు అనుగుణంగా పప్పు దినుసుల దిగుమతుల కోసం బ్రెజిల్, అర్జెంటీనాలతో ప్రభుత్వం దీర్ఘకాలిక ఒప్పందాల కోసం చర్చలు జరుపుతోందని తెలిసింది. చర్చలు సఫలమైతే బ్రెజిల్ నుంచి మినుములు, అర్జెంటీనా నుంచి కందులను దిగుమతి చేసుకోనుంది. పప్పుధాన్యాలను దిగుమతి చేసుకునేందుకు భారత్ ఇప్పటికే మొజాంబిక్, టాంజానియా, మయన్మార్‌లతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ప్రభుత్వం పసుపు బఠానీల దిగుమతిపై ఈ ఏడాది జూన్ వరకు సుంకాన్ని వసులు చేయకూడదని నిర్ణయించింది. ఇప్పటికే మినుములు, కందుల దిగుమతులకు ఈ నిబంధన వర్తిస్తోంది. మార్చి 31, 2025 వరకు వీటిని సుంకం లేకుండానే దిగుమతి చేసుకోవచ్చని ప్రభుత్వ తెలిపింది.

ఎన్నికల సమయంలో ఆందోళన

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పప్పుల ధరల ద్రవ్యోల్బణం ప్రభుత్వానికి ఆందోళన కలిగించే విధంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు. పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం మార్చిలో 17 శాతం నమోదైంది. దాంతో గత కొంతకాలంగా పప్పు ధరలు పెరుగుతున్నాయి. వాటిని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఏప్రిల్ 15న పప్పు నిల్వలపై పరిమితులను విధించింది. ప్రభుత్వం గ్యారెంటీ కొనుగోలు, ఎంఎస్‌పీ వంటి ప్రోత్సాహకాలు ఇస్తున్నప్పటికీ దేశీయంగా గత కొంతకాలంగా ఉత్పత్తి క్షీణిస్తోంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం 2023-24లో పప్పుధాన్యాల ఉత్పత్తి 234 లక్షల టన్నులుగా ఉంది. అంతకుమందు ఏడాది 261 లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది.

# ప్రధాని మోదీ వ్యాఖ్యలపై అమెరికా స్పందన



ఢిల్లీ : ప్రధాన మంత్రి నరేం?ద్ర మోదీ ఇటీవల ఉగ్రవాదులకు సంబంధించి చేసిన వ్యాఖ్యలపై అమెరికా స్పందించింది. ఉగ్రవాదులను హతమార్చేందుకు సరిహద్దులు దాటేందుకు భారత్ వెనుకాబోదని మోదీ చేసిన వ్యాఖ్యలపై అమెరికా అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ బుధవారం స్పందించారు. 'ఈ విషయంలో ఇప్పటికే ఒకసారి స్పష్టత ఇచ్చాను. అమెరికా ఈ విషయంలో అస్సలు జోక్యం చేసుకోదు. కానీ భారత్, పాకిస్తాన్ దేశాలు సమరస్యంగా చర్చల ద్వారా ఇరు దేశాల మధ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకోవాలి' అని మిల్లర్ అన్నారు. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ రోజు భారత?దేశంలో చాలా దృఢమైన ప్రభుత్వం ఉంది. ప్రధాని మోదీ ప్రభుత్వంలో సరిహద్దులు దాటి ఉగ్రవాదులను వారి ఇళ్ల వద్ద హతమార్చడానికి కూడా వెనకాడబోము' అని అన్నారు. అనంతరం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. 'భారత దేశంలోని శాంతికి భంగం కల్గిస్తే.. ఉగ్రవాదలు పాకిస్తాన్‌లో ఉన్నా అంతం చేస్తాం' అని అన్నారు. మరోవైపు రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలపై పాకిస్తాన్ స్పందించింది.'భారత్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తోంది' అని పేర్కొంది. 2023-24 ఆ%ర్థిక సంవత్సరంల%ోది. 2019 పుల్వావా దాడుల అనంతరం విదేశాల్లో ఉండే ఉగ్రవాదులను హతమార్చే విధానాలను భారత్ పాటిస్తోందని పేర్కొంది. అందులో భాగంగానే ఇప్పటి వరకు భారత విదేశి ఇంటెలిజెన్స్ సంస్థ 'రా' సుమారు 20 హత్యలు చేయించి ఉంటుందని ఆరోపణలు చేసింది. భారత్, పాక్ ఇంటెలిజెన్స్ అధికారాలు ఇచ్చిన సమాచారం మేరకే తాము ఈ నివేదిక వెల్లడించామని గార్డియన్ పత్రిక పేర్కొనటం గమనార్హం.

# కాంగ్రెస్‌కు 10.. బీజేపీకి 5

## ఓట్ల పరంగా రెండో స్థానంలో ఉన్నా బీఆర్ఎస్‌కు దక్కేది ఒక్క సీటే
## తెలంగాణ ఫలితాలపై ఏబీపీ న్యూస్-సీ ఓటర్ ఒపీనియన్ పోల్
## ఏపీలో టీడీపీ కూటమి ప్రభంజనం
## 25 లోక్‌సభ స్థానాల్లో 20 కూటమికే!
## 5 సీట్లకే పరిమితం కానున్న వైసీపీ




న్యూఢిల్లీ, : లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని మొత్తం 17 సీట్లలో అధికారపక్షం కాంగ్రెస్ 42 శాతం ఓట్లతో 10 సీట్లను కైవసం చేసుకుంటుందని ఏబీపీ న్యూస్-సీ ఓటర్ తాజా ఒపీనియన్ పోల్ వెల్లడించింది. మంగళవారం ఈ సర్వే ఫలితాలు వెల్లడయ్యాయి. వీటి ప్రకారం.. ఓట్ల పరంగా 27 శాతం వాటాతో కాంగ్రెస్ తర్వాత రెండో స్థానంలో ఉండే బీఆర్ఎస్ కేవలం ఒక్క సీటుకే పరిమితమవుతుంది. 26 శాతం ఓట్లను సాధించే బీజేపీ ఏకంగా ఐదు సీట్లను గెల్చుకుంటుందని, మజ్లిస్ తనకున్న ఒక స్థానాన్ని నిలుపుకొంటుందని ఈ సర్వే అంచనా వేసింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అఖండ విజయం సాధిస్తుందని, ఆ రాష్ట్రంలోని మొత్తం 25 సీట్లకుగాను ఈ కూటమి 20 సీట్లలో విజయ కేతనం ఎగురవేయనుందని ఏబీపీ-సీ ఓటర్ సర్వే వెల్లడించింది. అధికారపక్షం వైఎస్సార్‌సీపీ కేవలం ఐదు సీట్లకు పరిమితమవుతుందని తెలిపింది. టీడీపీ కూటమిలో పార్టీల వారీగా చూస్తే టీడీపీ, జనసేన కలిపి 15 సీట్లను కైవసం చేసుకుంటాయని, బీజేపీ ఐదు స్థానాల్లో విజయం సాధిస్తుందని పేర్కొంది. ఓట్ల పరంగా టీడీపీ కూటమి 46.7 శాతం ఓట్లను, వైసీపీ 39.9% ఓట్లను సాధిస్తాయని తెలిపింది. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం తథ్యమని ఈ సర్వే ద్వారా స్పష్టమవుతోంది.

ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ ఫలితాలు కూడా వెల్లడయ్యాయి. వీటి ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ 8, బీజేపీ 6, బీఆర్ఎస్ 2, ఎంఐఎం ఒక స్థానాన్ని గెల్చుకోనున్నాయి. ఏపీలో టీడీపీ 12, బీజేపీ 3, వైసీపీ 10 స్థానాలను కైవసం చేసుకుంటాయి. ఏపీలో కాంగ్రెస్ ఖాతా తెరవబోదని ఈ సర్వే పేర్కొంది. కాగా, దేశంలో బీజేపీ మరోసారి ప్రభంజనం సృష్టించనుందని, ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 393 సీట్లతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయనుందని, ఇండియా కూటమి 100 సీట్లను మించి సాధించలేదని సర్వే వెల్లడించింది.

# ఇరాన్‌తో మైత్రి భారత్‌కు ముఖ్యం

ఇజ్రాయెల్‌పై ఇరాన్ సైనిక దాడులతో మధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు మొదలయ్యాయి. సువిశాల అరబ్ ప్రపంచం చుట్టుప్రక్కల తన అనుబంధ లేదా ప్రాయోజిత సాయుధ దళాల ద్వారా షియా ఇరాన్ విస్తరిస్తున్న తీరు సున్నీ అరబ్బు వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. మధ్య ప్రాచ్య ముస్లిం దేశాల మధ్య జరుగుతోన్న ఈ ప్రచ్ఛన్న యుద్ధ ప్రభావం ఆ ప్రాంతం పైనే కాకుండా భారత్ సహా అనేక దేశాలపై పడడమే ఇప్పుడు ప్రపంచానికి కలవరం కలిగిస్తున్న అంశం. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడానికి భారత్ ఉవ్విళ్లూరుతున్నది. భారత్ ఆకాంక్ష నెరవేరాలంటే మధ్యప్రాచ్య అరబ్బు ప్రపంచంలో సుస్థిర శాంతి నెలకొనాల్సిన అవసరం ఉన్నది. షియా ఫార్సీ ఇరాన్, సున్నీ అరబ్బు గల్ఫ్ దేశాల మధ్య ఉద్రిక్తతలు ఒక్క భారతదేశానికే కాకుండా ఐరోపా, అమెరికాల వాణిజ్యాభివృద్ధికి విఘాతం కలిగించేవిగా ఉన్నాయి. ఐరోపా నుంచి భారత్, ఇతర ఆసియా దేశాలకు జరిగే ఎగుమతులు దిగుమతులు అన్నీ కూడ ఈ ప్రాంతంలోని సముద్రజలాల ద్వారా జరుగుతాయి. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి ఫ్రాన్స్‌కు ఎగుమతయ్యే ఔషధాలు లేదా గుజరాత్ నుంచి బ్రిటన్‌కు ఎగుమతయ్యే రసాయనాలతో అరబ్బు దేశాలకు ఎలాంటి సంబంధం లేకున్నా వాటిని రవాణా చేసే నౌకలన్నీ కూడ అరబ్బు దేశాల తీరాల గుండా వెళతాయి. అలనాటి కాలంలో స్వామి వివేకానంద, మహాత్మాగాంధీలు ఇదే మార్గాన బ్రిటన్, అమెరికా దేశాలకు వెళ్ళారనేది ఇక్కడ గమనార్హం ఐరోపా మధ్యధరా సముద్రం నుంచి ఈజిప్టు, సూడాన్, సౌదీ అరేబియా, యమన్, ఇథియోపియా దేశాల ఎర్ర సముద్రం మీదుగా అరేబియా, హిందూ మహాసముద్రాల ద్వారా భారత్‌కు, అటు నుంచి ఇతర ఆసియా దేశాలకు నౌకాయానం జరుగుతుంది. ప్రపంచ వాణిజ్య లావాదేవీలకు కీలకమైన ఈ మార్గంలో ఏ రకమైన ఉద్రిక్తత చెలరేగినా సరఫరా వ్యవస్థకు విఘాతం కలగడమే కాకుండా గల్ఫ్ దేశాల నుంచి రవాణా అయ్యే చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీనివల్ల భారత్‌తో సహా ప్రపంచ స్టాక్ మార్కెట్లు అతలాకుతలమవుతాయి. ఇజ్రాయెల్‌కు వెళ్లుతున్న నౌకలపై ఇరాన్ సమర్థక హూతీ సాయుధ దళాలు చేస్తున్న దాడుల కారణాన ఇప్పటికే ప్రపంచ నౌకాయానంలో అనిశ్చిత పరిస్థితి నెలకొని ఉన్నది. మరో వైపు నౌకాయాన వ్యయం పెరిగి ధరల హెచ్చుదలకు దారితీస్తోంది. ఇప్పటి వరకు అరేబియా సముద్ర తీరంలో చాల ఇరుకైన జలసంధిలో ఇరాన్‌కు భౌగోళిక అనుకూలత ఉండగా హూతీ దళాల ద్వారా ఎర్రసముద్రంలో సైతం నౌకలపై దాడులు చేసే సామర్థ్యం ఆ దేశానికి సమకూరింది. ఇది సహజంగా ఆందోళన కలిగించే అంశం. కౌటిల్యుడు 'అర్థశాస్త్రం'లో బోధించినట్లుగా సముద్రాలపై పట్టు ఉన్న వారికే ప్రపంచంపై అధిపత్యం ఎక్కువగా ఉంటుంది. అందుకే నౌకా యానంపై పట్టుకలిగిన పోర్చుగీసు, ఫ్రాన్స్ ఆ తర్వాత బ్రిటన్ తమ



సామ్రాజ్యవాద విస్తరణలో సఫలీకృతమయ్యాయి. కొరకరాని కొయ్యగా మారిన ఇరాన్ ఈ రకంగా నౌకాయానంపై పట్టు బిగిస్తుండడానికి తోడుగా సైనికంగా అత్యంత శక్తిమంతమైన ఇజ్రాయెల్‌తో ఢీ కొనడానికి చేస్తోన్న హెచ్చరికలు సహజంగానే మధ్య ప్రాచ్యంలో అలజడిని రేపుతున్నాయి. భారతదేశం, మధ్యప్రాచ్య అరబ్బు, ఇజ్రాయెల్ దేశాలతో సహా ఐరోపాను కలుపుతూ తలపెట్టిన నూతన రవాణా మార్గం ఒకటి భారత్ దశ, దిశను మార్చివేయగలదు. రైలు, రోడ్డు, నౌకాయానం ద్వారా ఈ దేశాల మధ్య దూరం తగ్గిస్తూ వాణిజ్యావకాశాలను పెంపొందించే ఈ బృహత్తర పథకాన్ని అమలుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలు చాల వరకు సఫలీకృతమయ్యాయి. మోదీ విదేశాంగ విధాన విజయగాథలో ఈ కారిడార్ అగ్రగణ్యమైంది. అదానీ గ్రూప్ ఆధ్వర్యంలోని గుజరాత్‌లో అరేబియా సముద్ర తీరంలోని ఓడరేవుల నుంచి నేరుగా యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌదీ అరేబియా మీదుగా విశాల ఐరోపా ఖండానికి సులభతరమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అందరు ఆర్థికంగా బలోపేతం కావాలనేది ఈ పథకం ఉద్దేశ్యం. చైనా సిల్కు రూట్‌కు ప్రత్యామ్నాయంగా ఇది ఉపయోగపడే అవకాశాలు ఉండడంతో అమెరికా కూడా ఈ అంతర్జాతీయ రవాణా మార్గానికి సానుకూలంగా ఉంది. మధ్య ప్రాచ్య ప్రాంతంలో వివాదాలకు కేంద్రబిందువు అయిన ఇరాన్ కూడ భౌగోళికంగా ఐరోపాకు సమీపంలో ఉంది. పాకిస్థాన్, చైనా సహాయంతో ఇది సిల్క్ రూట్‌లో నల్లసముద్రం మీదుగా నేరుగా రష్యాకు చేరుకోగలుగుతుంది. భారత్‌కు గల్ఫ్ మీదుగా ఐరోపాకు చేరడం ఎంత ముఖ్యమో, ఆఫ్ఘానిస్తాన్, ఇరాన్, మాజీ సోవియట్ దేశాల మీదుగా ఐరోపాకు వెళ్ళే మార్గం కూడా అంతే ముఖ్యం. ఈ అంతర్జాతీయ రవాణా మార్గంపై భారత్‌కు ప్రత్యేక ఆసక్తి ఉన్నది. అయితే ఇరాన్‌పై ఉన్న ఆంక్షలు, అమెరికా దౌత్యం, గల్ఫ్ దేశాలతో స్నేహ బంధం కారణంగా సిల్క్ రూట్‌కు ప్రత్యామ్నాయమైన ఈ అంతర్జాతీయ రవాణా మార్గం విషయంలో ముందుకు వెళ్ళలేకపోతుంది. ఈ మార్గం విషయంలో పూర్తి పురోగతి సాధించినప్పుడే పాకిస్థాన్‌ను పూర్తిగా ఏకాకిని చేయడంలో భారత్ సఫలమవుతుంది. ఈ కారణంగానే ఇరాన్‌తో పటిష్ఠ మిత్రత్వాన్ని భారత్ కోరుకొంటుంది. గల్ఫ్, అమెరికా, ఇజ్రాయెల్‌ల పట్ల తన వైఖరి ఎలా ఉన్నా ఇరాన్ విషయంలో మాత్రం భారత్ సదా ఆచితూచి అడుగులు వేస్తోంది. ఆ మాటకొస్తే అనేక దేశాలు సైతం అటువంటి వైఖరినే అవలంబించడం గమనార్హం. తాజాగా ఇరాన్ - ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య కూడ నేరుగా ఒక పక్షం వైపు మొగ్గకుండా భారత్ వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తుంది. మధ్య ప్రాచ్య పరిణామాలు భారత్‌కు దౌత్యపరంగా ఒక సంక్లిష్ట పరిస్థితిని కల్పించాయనడంలో సందేహం లేదు.

# అమేథీ నుంచి బరిలోకి.. రాహుల్ గాంధీ ఏమన్నారంటే!

ఢిల్లీ : దేశంలో ప్రస్తుతం ఎన్నికల సందడి నెలకొంది. లోక్‌సభ ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ వేడి నెలకొంది. నువ్వా-నేనా అన్నట్లు అధికార ప్రతిపక్షాలు పోటీపడుతున్నాయి. అభ్యర్థుల ప్రకటన, ప్రచారాలో పార్టీలో హెూరెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ స్థానం నుంచి పోటీపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కంచుకోట అయిన అమేథీలోక్‌సభ స్థానానికి హస్తం పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ బీజేపీ నేత, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజా ఎన్నికల్లో అమేథీ నుంచి రాహుల్ మీళ్లీ పోటీ చేస్తారా లేదా అనేది సస్పెన్స్ నెలకొంది. ఈ సందర్భంగా ఓ మీడియా సమావేశంలో అమేథీలో బీజేపీ నుంచి బరిలో దిగిన స్మృతి ఇరానీపై పోటీకి కాంగ్రెస్ నుంచి ఎవరూ నిలబడుతున్నారనే ప్రశ్న రాహుల్‌కు ఎదురైంది. దీనిపై




ఆయన మాట్లాడుతూ... తాను పార్టీలో ఓ సైనికుడు మాత్రమేనని తెలిపారు. ఎన్నికల్లో పోటీ నిర్ణయాలు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ తీసుకుంటుందని అన్నారు. 'ఇది బీజేపీ ప్రశ్న. చాలా బాగుంది. పార్టీ అధిష్టానం నుంచి వచ్చినా ఏ ఆదేశాన్ని అయినా నేను అనుసరిస్తాను. మా పార్టీలో అభ్యర్థుల ఎంపిక నిర్ణయాలు కాంగ్రెస్ ఎన్నికల కమిటీ తీసుకుంటుంది' అని తెలిపారు. కాగా ఒకప్పుడు అమేథీ గాంధీ కుటుంబానికి కంచుకోట. గతంలో రాహుల్ చిన్నాన్న సంజయ్ గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, ఆ తర్వాత తల్లి సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించారు. 2004, 2009, 2014 ఎన్నికల్లో రాహుల్ హ్యాట్రిక్ విజయం సాధించారు అయితే 2019 ఎన్నికల్లో ఫలితాలు తారుమరయ్యాయి. కాంగ్రెస్ నుంచి పోటీకి దిగిన రాహుల్‌పై బీజేపీ నుంచి స్మృతి ఇరానీ గెలుపొందారు. అయితే కేరళలోని వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ అక్కడ గెలిచి.. పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో వాయనాడ్ నుంచి నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీ.. అమేథీ నుంచి కూడా పోటీ చేస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.మరోవైపు దమ్ముంటే అమేథీ నుంచి పోటీ చేయాలంటూ రాహుల్‌కు స్మృతి ఇరానీ సవాల్ విసురుతున్నారు.ఇక కాంగ్రెస్ కంచుకోటలో ఎవరూ బరిలో దిగుతారో? మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది.

# ఆసియా కుస్తీలో దిగజారిన భారత్!



2024-ఆసియాకుస్తీ పోటీలలో భారత్ దారుణంగా విఫలమయ్యింది. కనీసం ఒక్క బంగారు పతకమూ సాధించలేకపోయింది. రాజకీయాలు భారత కుస్తీని గట్టిగానే దెబ్బతీశాయి. సీనియర్ రెజ్లర్లకు జాతీయ కుస్తీ సమాఖ్య పెద్దల నడుమ గత కొద్దిమాసాలుగా సాగిన కుస్తీ ప్రభావం ఫలితాలపైన బాగానే పడింది. పారిస్ ఒలింపిక్స్ కుస్తీలో పాల్గొనటానికి భారత వస్తాదులు ఒక్కబెర్త్ మాత్రమే సాధించగలిగారు.


## 14 నుంచి 9 పతకాలకు...

బిష్ కెక్ వేదికగ ముగిసిన 2024 ఆసియా కుస్తీ చాంపియన్షిప్ ఫ్రీ-స్టయిల్, గ్రీకో-రోమన్ విభాగాలలో భారత వస్తాదులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ప్రధానంగా ఫ్రీ-స్టయిల్ కుస్తీలో భారత్ స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. సీనియర్ వస్తాదులు వినేశ్ పోగట్, భజరంగ్ పూనియా, సాక్షీ మాలిక్ దూరం కావడంతో ఆసియా కుస్తీలో భారత్ పోటీ నామమాత్రంగా మిగిలింది.

## 4 రజతాలు, 5 కాంస్యాలతో సరి....

కిర్గిజిస్థాన్ ఆతిథ్యంలో జరిగిన ప్రస్తుత ఆసియాకుస్తీ పోటీల ఫ్రీ-స్టయిల్ విభాగంలో భారత వస్తాదులు 4 రజత, 5 కాంస్యాలతో సహా మొత్తం 9 పతకాలు మాత్రమే సాధించగలిగారు. ఫ్రీ-స్టయిల్, గ్రీకో-రోమన్ విభాగాలలో పదేసిమంది వస్తాదుల బృందంతో భారత్ బరిలోకి దిగినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. పురుషుల ఫ్రీ-స్టయిల్ కుస్తీ 57 కిలోల విభాగంలో భారత వస్తాదు ఉదిత్ రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 70 కిలోలు, 97 కిలోల విభాగాలలో భారత రెజ్లర్లు అభిమన్యు, విక్కీ కాంస్య పతకాలకే పరిమితమయ్యారు. మహిళల విభాగం 68 కిలోల తరగతిలో 23 సంవత్సరాల రాధిక రజత, 50 కిలోల తరగతిలో శివానీ పవార్ కాంస్య పతకాలు గెలుచుకొన్నారు. మహిళల 53, 72 కిలోల విభాగాలలో అంజు, హర్షిత రజత పతకాలు సాధించారు. 62 కిలోల విభాగంలో మనీషా, 65 కిలోల విభాగంలో అంతిమ్ పంగల్ కాంస్య పతకాలతో సరిపెట్టుకొన్నారు.మహిళల 57 కిలోల విభాగం క్వార్టర్ ఫైనల్లోనే సరితా మోర్ పరాజయం పొందడంతో భారత్ కు పతకం దక్కకుండా పోయింది. అమ్మాన్ వేదికగా ముగిసిన గత ఆసియా కుస్తీ పోటీలలో ఓ స్వర్ణంతో సహా మొత్తం 14 పతకాలు సాధించిన భారతజట్టు..ప్రస్తుత 2024 టోర్నీలో కనీసం ఒక్క స్వర్ణమూ నెగ్గక పోగా..9 పతకాలతో పోటీని ముగించాల్సి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్ లో పాల్గొనటానికి భారత్ తరపున అంతిమ్ పంగల్ మాత్రమే అర్హత సాధించడం విశేషం. 2023 ప్రపంచ కుస్తీ 53 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించడం ద్వారా అంతిమ్ పంగల్ ఒలింపిక్స్ కు అర్హత సంపాదించగలిగింది.

# నేను కూడా బ్యాటర్ అయ్యుంటే బాగుండేది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా ఇటీవల సన్రైజర్స్ హైదరాబాద్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ముగిసి రోజులు గడుస్తున్నాయ్. ఇంకా ఈ మ్యాచ్ గురించి చర్చ మాత్రం అస్సలు ఆగడం లేదు. ఈ మ్యాచ్ లో రెండు టీమ్స్ కూడా భారీ స్కోర్లు నమోదు చేయడం గమనార్హం. ఒక రకంగా చెప్పాలంటే ఇరు జట్ల బ్యాట్స్మెన్లు బౌలర్లతో చేడుగుడు ఆడేశారు. బౌలర్లందరికీ కూడా ఒక బ్యాడ్ డే ని మిగిల్చారు అని చెప్పాలి. ఇక ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు వీర విహారం చేసింది. వికెట్ల మధ్య పరిగెడుతూ సింగిల్స్ తీయడం కాదు ఏకంగా బౌండరీలతో చెలరేగిపోయారు ఆ జట్టు బ్యాట్స్మెన్లు. ఈ క్రమంలోనే ఏకంగా ఐపీఎల్ హిస్టరీ లోనే అత్యధిక స్కోర్ అయిన 277 పరుగులను బద్దలు కొట్టి.. ఏకంగా 287 పరుగులను చేసింది సన్రైజర్స్ హైదరాబాద్. ఇంత భారీ టార్గెట్ ను చేదించడం అటు ఆర్సిబి వల్ల అస్సలు కాదు అనుకున్నారు. కానీ ఆ జట్టు సైతం ఏకంగా 250 పరుగులు చేసింది.ఇలా ఇరుజట్లు కలిపి భారీ స్కోర్ నమోదు చేశాయి అని చెప్పాలి. ఏకంగా 40 ఓవర్లలో 549 పరుగులు ఈ మ్యాచ్లో నమోదయ్యాయి. దీన్ని బట్టి ఇక బ్యాట్స్మెన్లు బౌలర్లకు ఎంతలా చుక్కలు చూపించారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కాగా ఇదే విషయంపై అటు సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నేను కూడా బ్యాట్స్మెన్ అయి ఉంటే బాగుండేది అంటూ అభిప్రాయపడ్డాడు. ముంబై జట్టుపై భారీ స్కోరు సాధించాక మరోసారి ఇలాంటి ప్రదర్శన చేయలేమని అనుకున్నా. కానీ మళ్ళీ భారీ స్కోరు బాదేసామ్. ఇలాంటి మ్యాచ్లలో ఓవర్ కి ఏడు నుంచి 8 పరుగులు ఇస్తే ప్రభావం చూపొచ్చు. నాలుగు విజయాలు రావడం సంతోషంగా ఉంది. అయితే ఇలా భారీ పరుగులు చేయడంలో నేను కూడా బ్యాటర్ అయి ఉండి.. తన పాత్ర పోషించి ఉంటే బాగుండేది అంటూ ఫ్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

## ఆడలేకపోతున్నా.. ఇక నావల్ల కాదు.. చేతులెత్తేసిన మ్యాక్సీ



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024 ఐపీఎల్ సీజన్ కూడా దురదృష్టం వెంటాడుతుంది. ఆ జట్టు ఇక ప్రతి మ్యాచ్ లో కూడా ఓటమిపాలు అవుతూ అభిమానులు అందరినీ కూడా నిరాశ పరుస్తుంది. ఈ క్రమంలోనే ఇక బెంగుళూరు జట్టు ప్రదర్శన పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. అయితే జట్టుకు కెప్టెన్ గా ఫ్యాబ్ డూప్లెసిస్ మారినప్పటికీ ఆ టీం కి అదృష్టం అసలు కలిసి రావడం లేదు. ఇప్పటివరకు ఐపీఎల్లో ఆరు మ్యాచ్లు ఆడిన బెంగళూరు టీం కేవలం ఒకే ఒక్క మ్యాచ్లో మాత్రమే విజయం సాధించి పాయింట్ల పట్టికలో చిట్టచివరన కొనసాగుతోంది. దీంతో టైటిల్ వేటలో ఎంతగానో వెనుకబడిపోయింది. అయితే కనీసం ప్లే ఆఫ్ లో అయినా అడుగుపెడుతుందా లేదా అనే విషయంపై కూడా ప్రస్తుతం అనుమానాలు నెలకొన్నాయ్ అని చెప్పాలి. అయితే ఆ జట్టులో ఉన్న స్టార్ ఆల్ రౌండర్ మ్యాక్స్ వెల్ ప్రతి మ్యాచ్లో కూడా విఫలమవుతూ ఉండటం టీం కి ఎంత మైనస్ గా మారిపోయింది. అయితే అతను క్రీజ్ లో కుదురుకుంటే సృష్టించే విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ ఐపీఎల్ లో ఒక్క మ్యాచ్లో కూడా మంచి ప్రదర్శన చేయడం లేదు. మరీ ముఖ్యంగా పరుగుల ఖాతా తెరవకుండానే డక్ అవుట్ అవుతూ పెవీలియన్ చేరుతున్నాడు. దీంతో మ్యాక్స్ వెల్ ఆట తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తూ ఉండగా.. ఇక ఇప్పుడు కోట్లు పెట్టి తీసుకున్న ఈ ప్లేయర్ చివరికి చేతులెత్తేసాడు అన్నది తెలుస్తుంది. ఆర్సిబి అతని కోసం 11 కోట్ల రూపాయలు పెట్టగా చివరికి ఆడటం తన వల్ల కాదు అని చేతులెత్తేసాడట. తనకు కొంత బ్రేక్ కావాలని కెప్టెన్, కోచ్ లకు చెప్పాడట. ఈ క్రమంలోనే మాక్స్ వెల్ ను సన్రైజర్స్ తో జరిగిన మ్యాచ్ కి పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఆశించినంత ఆడ లేకపోతూ ఉండటంతో అతనికి బ్రేక్ ఇవ్వాలని ఇలా యాజమాన్యాన్ని కోరాడట. గతంలో కూడా ఇలాంటి పరిస్థితి తనకు ఎదురైందని.. కొంత విరామం తీసుకుని మళ్ళీ ఫామ్ లోకి వచ్చి తిరిగి జట్టులో చేరుతానని మాక్స్ వెల్ చెప్పాడట.

# అగ్ర స్థానంలోనే గుకేశ

### హంపికి మరో 'డ్రా'



క్యాండిడేట్స్ చెస్ టోర్నీ టొరంటో: ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత ఆటగాడు డి.గుకేశ్ పది రౌండ్ల తర్వాత కూడా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. గుకేశ్, నెపోమినియాచి (రష్యా) మధ్య జరిగిన పదో రౌండ్ గేమ్ 'డ్రా'గా ముగిసింది. ఈ గేమ్ అనంతరం వీరిద్దరు కూడా చెరో 6 పాయింట్లతో సంయుక్తంగా తొలి స్థానంలో కొనసాగుతున్నారు. ఇతర గేమ్‌లలో ఫిరూజా అలీరెజా (ఫ్రాన్స్)పై ఫాబియానో కరునా (అమెరికా)... నిజాత్ అబసోవ్ (అజర్‌బైజాన్)పై హికారు నకమురా (అమెరికా) విజయం సాధించారు. ఇద్దరు భారత ఆటగాళ్లు విదిత్ గుజరాతీ, ప్రజ్ఞానంద మధ్య జరిగిన గేమ్ 'డ్రా' అయింది. ప్రజ్ఞానంద, నకమురా (5.5 పాయింట్లు) సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నారు. మహిళల విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ కోనేరు హంపికి మరో 'డ్రా' ఎదురైంది. పదో గేమ్‌లో హంపి, జ్యోంగి తాన్ (చైనా) సమ ఉజ్జీలుగా నిలిచారు. అయితే మరో భారత ప్లేయర్ ఆర్.వైశాలి...సలిమోవా (బల్గేరియా)పై గెలుపొందింది. చైనాకు చెందిన లీ టింగ్‌జీ, జ్యోంగి తాన్ ప్రస్తుతం 6.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు.

# జోస్...ఐపీఎల్ లో సెంచరీల బాస్!



ఐపీఎల్ -17వ సీజన్ లో సెంచరీల మోత జోరందుకొంది. సీజన్ తొలిశతకాన్ని విరాట్ కోహ్లీ సాధిస్తే..రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ జోస్ బట్లర్ రెండు చేజింగ్ సెంచరీలతో టాపర్ గా నిలిచాడు. ఐపీఎల్ - 2024 సీజన్లో మాజీ చాంపియన్ రాజస్థాన్ రాయల్స్ విజయపరంపర కొనసాగుతోంది. పది జట్ల డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ మొదటి 7 రౌండ్ల మ్యాచ్ ల్లో 6 విజయాలతో 12 పాయింట్లు సాధించడం ద్వారా రాజస్థాన్ టేబుల్ టాపర్ గా నిలిచింది. కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా మాజీ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన హైస్కోరింగ్ పోరులో రాజస్థాన్ రాయల్స్ 2 వికెట్లతో సంచలన విజయం సాధించింది.

## భారత క్రికెట్ మక్కాలో పరుగుల విందు...

భారత క్రికెట్ మక్కా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ కీలక పోరులో ముందుగా బ్యాటింగ్ కు దిగిన కోల్ కతా నైట్ రైడర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 223 పరుగుల స్కోరుతో ప్రత్యర్థి ఎదుట 224 పరుగుల భారీలక్ష్యాన్ని ఉంచింది. సమాధానంగా..ఓపెనర్ జోస్ బట్లర్ అజేయ చేజింగ్ సెంచరీతో రాజస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 224 పరుగులతో విజేతగా నిలిచింది. రెండుజట్లూ కలసి ఈమ్యాచ్ లో 447 పరుగుల స్కోరు సాధించడం విశేషం.

## సునీల్ నరేన్ సూపర్ సెంచరీ..

కోల్ కతా నైట్ రైడర్స్ స్పిన్ ఆల్ రౌండర్ సునీల్ నరేన్ స్పెషలిస్ట్ స్పిన్నర్ గా మాత్రమే కాదు...పించ్ హిట్టింగ్ బ్యాటర్ గా కూడా సత్తా చాటుకొన్నాడు. సునీల్ నరేన్ మొత్తం 56 బంతుల్లోనే 13 ఫోర్లు, 6 సిక్సర్లతో 109 పరుగులు సాధించాడు. ఐపీఎల్ లో గత దశాబ్దకాలంగా ఆడుతున్న సునీల్ నరేన్ కు బ్యాటర్ గా ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. అంతేకాదు..ఐపీఎల్ చరిత్రలో 5 వికెట్లు పడగొట్టిన బౌలర్ గాను, శతకం బాదిన బ్యాటర్ గాను సునీల్ కు అరుదైన రికార్డు దక్కింది. 2012 ఐపీఎల్ సీజన్లో పంజాబ్ కింగ్స్ పై 4 ఓవర్లలో 19 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టిన సునీల్..2024 సీజన్లో 109 పరుగులతో శతకం బాదడం ద్వారా రికార్డుల్లో చేరాడు. ఐపీఎల్ చరిత్రలో శతకం బాదిన మూడో కోల్ కతా నైట్ రైడర్స్ ఆటగాడిగా సునీల్ రికార్డు నెలకొల్పాడు. గతంలో బ్రెండన్ మెకల్లమ్, వెంకటేశ్ అయ్యర్ మాత్రమే కోల్ కతా ఫ్రాంచైజీ తరపున సెంచరీలు బాదిన బ్యాటర్లుగా ఉన్నారు. 2008లో బ్రెండన్ మెకల్లమ్, 2023 సీజన్లో వెంకటేశ్ అయ్యర్ సెంచరీలు నమోదు చేశారు.

## చేజింగ్ లో బట్లర్ రెండో సెంచరీ...

224 పరుగుల భారీలక్ష్యంతో చేజింగ్ కు దిగిన రాజస్థాన్ కు జోస్ బట్లర్ సూపర్ చేజింగ్ సెంచరీతో విజయం అందించాడు. ఓ వైపు వికెట్లు పడుతున్న జోస్ తనదైన శైలిలో షాట్లు కొడుతూ ప్రస్తుత సీజన్లో రెండో అజేయ శతకం సాధించడం ద్వారా మ్యాచ్ విన్నర్ గా నిలిచాడు. బట్లర్ కేవలం 60 బంతులు మాత్రమే ఎదుర్కొని 9 ఫోర్లు, 6 సిక్సర్లతో 107 పరుగులతో నాటౌట్ గా మిగిలాడు. ప్రస్తుత సీజన్లో బెంగళూరు రాయల్ చాలెంజర్స్ తో జరిగిన మ్యాచ్ లో 100 పరుగులతో నాటౌట్ గా తనజట్టుకు విజయం అందించిన జోస్..కోల్ కతా నైట్ రైడర్స్ పైన సైతం అదేస్థాయి గెలుపును అందించాడు. ఐపీఎల్ లో జోస్ బట్లర్ కు ఇది 7వ సెంచరీ కాగా..ప్రస్తుత సీజన్లో రెండో శతకం.

## విరాట్ తర్వాతి స్థానంలో జోస్...

2008లో ప్రారంభమైన ఐపీఎల్ గత 17 సీజన్ల చరిత్రలో అత్యధికంగా 8 సెంచరీలు బాదిన ఘనత విరాట్ కోహ్లీకి ఉంది. విరాట్ తరువాతి స్థానంలో జోస్ బట్లర్ 7 శతకాలతో రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. బెంగళూరు మాజీ ఓపెనర్ క్రిస్ గేల్ 6 శతకాలతో మూడు, కెఎల్ రాహుల్, డేవిడ్ వార్నర్, షేన్ వాట్సన్ నాలుగేసి సెంచరీలతో సంయుక్త నాలుగు స్థానాలలో కొనసాగుతున్నారు. టీ-20 క్రికెట్ చేజింగ్ లో బట్లర్ కు ఇది మూడో చేజింగ్ సెంచరీ కాగా..ఓవరాల్ గా 8వ శతకం. గత మూడేళ్లలోనే ఈ ఎనిమిది శతకాలు జోస్ సాధించడం విశేషం.

# బాప్‌రే బట్లర్.. ఒత్తిడిలో అద్భుత బ్యాటింగ్


### ఉత్కంఠ పోరులో రాజస్థాన్‌ను గెలిపించిన ఓపెనర్ కోల్‌కతా పరాజయం

### నరైన్ శతకం వృథా



ఆరు ఓవర్లలో 96 పరుగులు... ఎలాంటి పిచ్‌పైనైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఛేదన చాలా చాలా కష్టం. పైగా ఆరు వికెట్లు పోయాయి. కోల్‌కతాతో మ్యాచ్‌లో భారీ లక్ష్య ఛేదనలో పోరాడుతున్న రాజస్థాన్ ఓపెనర్ బట్లర్‌కు సహకరించే వారూ లేరు. కానీ అతడు మాత్రం వదల్లేదు. అప్పటివరకు గెలుపు ఆశల్లో తేలుతున్న కోల్‌కతా ఆటగాళ్లకు చుక్కలు చూపిస్తూ.. రాజస్థాన్‌ను విజయం దిశగా నడిపించాడు. మరోవైపు ఒకరి తర్వాత ఒకరు పెవిలియన్ చేరుతున్నా.. ఆశలు అడుగంటుతున్నా.. వీరోచిత శతకంతో కోల్‌కతాను ఒక్కడై ఓడించాడు. నరైన్ విధ్వంసక శతకం వృథా అయింది.

కోల్‌కతా వారెవ్వా బట్లర్. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన అతడు ఉత్కంఠపోరులో దాదాపు ఒంటి చేత్తో రాజస్థాన్ రాయల్స్‌కు విజయాన్నందించాడు. బట్లర్ (107 నాటౌట్‌; 60 బంతుల్లో 9x4, 6x6) చెలరేగడంతో మంగళవారం రాజస్థాన్ 2 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఓడించింది. సునీల్ నరైన్ (109; 56 బంతుల్లో 13x4, 6x6) విధ్వంసక శతకంతో మొదట కోల్‌కతా 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. బట్లర్‌తో పాటు రియాన్ పరాగ్ (34; 14 బంతుల్లో 4x4, 2x6), పావెల్ (26; 13 బంతుల్లో 1x4, 3x6) రాణించడంతో లక్ష్యాన్ని రాజస్థాన్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తడబడి.. నిలబడి: జైస్వాల్ (19; 9 బంతుల్లో 3x4, 1x6) దూకుడుగా ఆరంభించినా త్వరగా నిష్క్రమించాడు. సంజు శాంసన్ (12) కూడా నిలవలేదు. కానీ బట్లర్, పరాగ్ చెలరేగిపోవడంతో 7.4 ఓవర్లలో స్కోరు 97/2. ఛేదనలో రాజస్థాన్ పరిస్థితిది. అప్పటికి ఆ జట్టు బలంగా పోటీలో ఉంది. కానీ 50 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యం విడిపోయాక ఇన్నింగ్స్ గతి తప్పింది. పరాగ్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ భాగస్వామ్యాన్ని హర్షిత్ రాణా విడదీశాడు. ఆ తర్వాత రాయల్స్ చాలా వేగంగా మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోతూ బాగా వెనుకబడిపోయింది. ధ్రువ్ జురెల్ (2), అశ్విన్ (8), హెట్‌మయర్ (0) ఇలా వచ్చి అలా పెవిలియన్ చేరారు. జురెల్‌ను నరైన్ ఔట్ చేస్తే.. అశ్విన్, హెట్‌మయర్‌లను వరుణ్ చక్రవర్తి వరుస బంతుల్లో వెనక్కి పంపాడు. మరోవైపు బట్లర్ క్రీజులో ఉన్నా.. అతడి దూకుడు తగ్గింది. 14 ఓవర్లలో రాజస్థాన్ స్కోరు 128/6. ఆ జట్టు సాధించాల్సిన రన్‌రేట్ 16కు చేరుకున్న స్థితిలో మ్యాచ్‌పై కోల్‌కతా గట్టిగా పట్టుబిగించింది. కానీ బట్లర్, పావెల్ విధ్వంసంతో మ్యాచ్ రవసత్తరంగా మారింది. వీళు ఫోర్లు, సిక్సులతో విరుచుకుపడడంతో 14.1 నుంచి 16.4 ఓవర్ల మధ్య 50 పరుగులు రాబట్టిన రాజస్థాన్ మళ్లీ బలంగా పోటీలోకి వచ్చింది. ఆ జట్టులో ఆశలు చిగురించాయి. కానీ జోరుమీదున్న పావెల్‌తో పాటు స్టార్క్ వెనుదిరగడంతో చివరి రెండు ఓవర్లలో 28 పరుగులు చేయాల్సిన స్థితిలో నిలిచింది రాజస్థాన్. బట్లర్ తోడుగా మిగిలింది టెయిలెండర్లే. బట్లర్ జోరు కొనసాగిస్తూ రెండు సిక్సులు, ఫోర్ బాదడంతో హర్షిత్ ఓవర్లో 19 పరుగులొచ్చాయి. ఆఖరి ఓవర్లో (వరుణ్) 9 పరుగులు చేయాల్సిన స్థితిలో బట్లర్ తొలి బంతికే సిక్స్ బాది సెంచరీ పూర్తి చేసుకోవడంతో పాటు రాజస్థాన్ విజయానికి మార్గం సుగమం చేశాడు. తర్వాతి మూడు బంతుల్లో పరుగులు రాలేదు. మరో వైపు అవేష్ ఖాన్ ఉండడంతో సింగిల్స్ తీసే అవకాశం వచ్చినా బట్లర్ తీయలేదు. దీంతో ఉత్కంఠ పెరిగింది. కానీ తర్వాతి రెండు బంతుల్లో వరుసగా 2, 1 చేసిన బట్లర్.. రాయల్స్‌ను గెలిపించాడు. నరైన్.. ధనాధన్: కోల్‌కతా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ నరైన్ ఆటే హైలైట్. ఇతర బ్యాటర్లు పెద్దగా మెరవకపోయినా నరైన్ విధ్వంసంతో నైట్‌రైడర్స్ భారీ స్కోరు చేయగలిగింది. సిక్సులు, ఫోర్లతో అతడు స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. నిజానికి కేకేఆర్‌కు గొప్ప ఆరంభమేమీ లభించలేదు. 4 ఓవర్లలో 26 పరుగులకే ఓపెనర్ సాల్ట్ (10)ను కోల్పోయింది. అయితే మొదట్లో అంత సాధికారికంగా కనపడని నరైన్ మ్యాచ్ సాగుతున్నకొద్దీ రెచ్చిపోయాడు. ధనాధన్ షాట్లతో రఘువంశీ (30; 18 బంతుల్లో 5x4)తో కలిసి ఇన్నింగ్స్‌ను జోరుగా నడిపించాడు. కుల్‌దీప్ సేన్ బౌలింగ్‌లో 6, 4 దంచేసిన నరైన్.. స్పిన్నర్లనూ శిక్షించాడు. అశ్విన్ వేసిన రెండు వేరు వేరు ఓవర్లలో రెండు ఫోర్లు, ఓ సిక్స్.. చాహల్ ఓవర్లో ఓ సిక్స్ బాదాడు. మరోవైపు బౌల్ట్ ఓవర్లో రఘువంశీ మూడు ఫోర్లు కొట్టాడు. పది ఓవర్లు పూర్తయ్యేసరికి సరిగ్గా 100 పరుగులతో నిలిచింది కోల్‌కతా. అక్కడి నుంచి నరైన్ జోరు పెరిగిందే తప్ప తగ్గలేదు. మరోవైపు రఘువంశీ, శ్రేయస్ అయ్యర్ (11), రసెల్ (13) ఔటైనా.. నరైన్ ఆగలేదు. అతను 49 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. నరైన్‌కు కెరీర్‌లో ఇదే తొలి సెంచరీ. 18వ ఓవర్లో బౌల్ట్ బౌలింగ్‌లో నరైన్ ఔటయ్యాడు. ఆఖర్లో రింకు సింగ్ (20 నాటౌట్; 9 బంతుల్లో 1x4, 2x6) బ్యాట్ ఝుళిపించాడు. బ్రెండన్ మెకలమ్ (2008లో 158), వెంకటేశ్ అయ్యర్ (2023లో 104) కాకుండా కోల్‌కతా తరపున ఐపీఎల్‌లో శతకం సాధించిన ఘనత నరైన్‌దే. అంతేకాక ఈ టోర్నీలో హ్యాట్రిక్, సెంచరీ సాధించిన రోహిత్‌శర్మ (2009), షేన్ వాట్సన్ (2014) సరసన సునీల్ చేరాడు. రికార్డు స్థాయిలో 503 టీ20 మ్యాచ్‌లు ఆడి 500పైన వికెట్లు తీసిన నరైన్‌కు సెంచరీ చేయడం ఇదే తొలిసారి.



నరైన్ 109


కోల్‌కతా ఇన్నింగ్స్: ఫిల్ సాల్ట్ (సి) అండ్ (బి) అవేష్ ఖాన్ 10; సునీల్ నరైన్ (బి) బౌల్ట్ 109; రఘువంశీ (సి) అశ్విన్ (బి) సేన్ 30; శ్రేయస్ అయ్యర్ ఎల్బీ (బి) చాహల్ 11; రసెల్ (సి) జురెల్ (బి) అవేష్ ఖాన్ 13; రింకు సింగ్ నాటౌట్ 20; వెంకటేశ్ అయ్యర్ (సి) జురెల్ (బి) సేన్ 8; రమణ్‌దీప్ సింగ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 21 మొత్తం: (20 ఓవర్లలో 6 వికెట్లకు) 223; వికెట్ల పతనం: 1-21, 2-106, 3-133, 4-184, 5-195, 6-215; బౌలింగ్: బౌల్ట్ 4-0-31-1; అవేష్ ఖాన్ 4-0-35-2; కుల్‌దీప్ సేన్ 4-0-46-2; చాహల్ 4-0-54-1; అశ్విన్ 4-0-49-0

రాజస్థాన్ ఇన్నింగ్స్: యశస్వి (సి) వెంకటేశ్ (బి) అరోరా 19; బట్లర్ నాటౌట్ 107; సంజు (సి) నరైన్ (బి) హర్షిత్ 12; పరాగ్ (సి) రసెల్ (బి) హర్షిత్ 34; జురెల్ ఎల్బీ (బి) నరైన్ 2; అశ్విన్ (సి) రఘువంశీ (బి) వరుణ్ 8; హెట్‌మయర్ (సి) శ్రేయస్ (బి) వరుణ్ 0; రోమన్ పావెల్ ఎల్బీ (బి) నరైన్ 26; బౌల్ట్ రనౌట్ 0; అవేష్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 16 మొత్తం: (20 ఓవర్లలో 8 వికెట్లకు) 224; వికెట్ల పతనం: 1-22, 2-47, 3-97, 4-100, 5-121, 6-121, 7-178, 8-186; బౌలింగ్: స్టార్క్ 4-0-50-0; వైభవ్ అరోరా 3-0-45-1; హర్షిత్ రాణా 4-0-45-2; నరైన్ 4-0-30-2; వరుణ్ చక్రవర్తి 4-0-36-2; రసెల్ 1-0-17-0

## మళ్లీ విలువ లేకుండా చేశాడు..

పది రోజుల కిందట బెంగళూరుతో రాజస్థాన్ మ్యాచ్. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అద్భుత శతకం (72 బంతుల్లో 113 నాటౌట్) సాధించాడు. రాజస్థాన్‌కు 184 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది ఆర్సీబీ. కానీ ఓపెనర్ బట్లర్.. విరాట్ శతకానికి విలువ లేకుండా చేశాడు. ఇన్నింగ్స్ చివరి బంతికి సెంచరీ అందుకోవడంతో పాటు జట్టును గెలిపించాడు. మంగళవారం కోల్‌కతా జట్టులోనూ నరైన్ మెరుపు శతకం సాధించాడు. కానీ ఈసారి ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన బట్లర్ మరో అజేయ సెంచరీతో జట్టును గెలిపించాడు. నరైన్ వందకు విలువ లేకుండా చేశాడు.

# కోహ్లీ, ధోనీలా ఆడి మ్యాచ్ గెలిపించాను: జోస్ బట్లర్



విరాట్ కోహ్లీ, మహేంద్ర సింగ్ ధోనీలా క్రీజులో చివరకు నిలబడి రాజస్థాన్ రాయల్స్‌ను గెలిపించానని ఆ జట్టు స్టార్ ఓపెనర్ జోస్ బట్లర్ తెలిపాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో మంగళవారం ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 2 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన జోస్ బట్లర్ (60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 107 నాటౌట్) అజేయ శతకంతో రాజస్థాన్ రాయల్స్‌కు చిరస్మరణీ విజయాన్ని అందించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కోహ్లీ, ధోనీలను చూసే క్రీజులో చివరి వరకు ఉండటం నేర్చుకున్నానని తెలిపాడు. 'ఈ మ్యాచ్‌ను నేను గెలిపించడానికి ప్రధాన కారణం నాపై నాకున్న నమ్మకం. కొన్నిసార్లు రిథమ్ అందుకునేందుకు నేను ఇబ్బంది పడుతుంటాను. అలాంటి సమయంలో నన్ను ప్రతికూల ఆలోచనలు వెంటాడుతాయి. అప్పుడు వాటికి భిన్నంగా ఆలోచించడం మొదలుపెడుతాను. నేను ఎక్కువగా గోల్ఫ్ చూస్తాను. ఆ ఆటలో మాక్స్ హెూమ్స్ అనే వ్యక్తిని నేను బాగా ఫాలో అవుతాను. నిరాశకు గురైనప్పుడు.. నా అంతరాత్మను ప్రశ్నించుకుంటాను. నేను బాగానే ఉన్నానని చెప్పడానికి, ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తాను. ఐపీఎల్‌లో ఇలాంటి పరిస్థితులు చాలా ఎదుర్కొన్నాను. పరిస్థితులు ఎలా ఉన్నా క్రీజులో చివరి వరకు నిలబడాలనే విషయాన్ని కోహ్లీ, ధోనీలను చూసి నేర్చుకున్నాను. ఐపీఎల్‌లో కోహ్లీ, ధోనీ చాలా సార్లు ఆఖరి వరకు ఉండి మ్యాచ్‌లు గెలిపించారు. ఈ మ్యాచ్‌లో నేను వారిలానే ఆడి మ్యాచ్‌ను గెలిపించాను. మా హెడ్ కోచ్ కుమారా సంగక్కర సైతం కొన్ని విషయాలు చెప్పాడు. 'ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు పోరాడకుండా నిర్లక్ష్యపు షాట్‌తో వికెట్ పారేసుకుంటారు. నువ్వు మాత్రం వాటి గురించి ఆలోచించకుండా క్రీజులో ఉండేందుకు ప్రయత్నించు. ఒక్క షాట్‌తో మూమెంటమ్ మారడంతో పాటు రిథమ్ కూడా దొరకుతుంది.'అని తెలిపాడు. ఈ మాటలు నా ఆటపై తీవ్ర ప్రభావం చూపాయి. ఇది నా గ్రేటెస్ట్ ఐపీఎల్ ఇన్నింగ్స్. ఏది ఏమైనా ఔటవ్వకుండా ఆఖరి వరకు ఉంటే ఫలితం మనకు అనుకూలంగా ఉంటుంది. ఈ మ్యాచ్‌లో నేను ఆడిన చివరి బాల్ దీనికి నిదర్శనం. నా ప్రదర్శన చాలా సంతృప్తినిచ్చింది.'అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. సునీల్ నరైన్(56 బంతుల్లో 13 ఫోర్లు, 6 సిక్స్‌తో 109) విధ్వంసకర శతకంతో సత్తా చాటాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 224 పరుగులు చేసి చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. జోస్ బట్లర్(60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 107 నాటౌట్) అజేయ శతకంతో రాజస్థాన్ రాయల్స్‌ను గెలిపించాడు.